RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 23.02.2025 | సంపుటి : 11 సంచిక : 223 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఘోర ప్రమాదం

ఏడుగురు కార్మికులకు తీవ్రగాయాలు

సొరంగం లోపలే చిక్కుకున్న ఎనిమిది మంది

శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పైకప్పు

క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన చికిత్స అందజేత • ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

టన్నెల్‌లోపల ప్రమాద ఘటనా స్థలంలో దృశ్యాలు

నాగర్‌కర్నూలు(జనంసాక్షి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలి పోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయప డ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది.

వివరాలు 2,12లో..

సీఎం రేవంత్‌రెడ్డికి మోదీ ఫోన్

టన్నెల్ ప్రమాదంపై ఆరా

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా తీశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను రేవంత్‌రెడ్డి.. ప్రధానికి వివరించారు. సొరంగం లో ఎనిమిది మంది చిక్కుకున్నా రని, వారిని కాపాడేందుకు సహా యక చర్యలు

మిగతా 2లో..

8 మందిని కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం

మంత్రి ఉత్తమ్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్ర మాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలో మీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రమాద స్థలిని మం త్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు పరిశీలిం చారు. అనంతరం అధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు."ఉదయం 8గంటలకు కార్మికులు టన్నెల్ లోపలికి వెళ్లారు. 8.30గంటలకు బోరింగ్ మిషన్ ఆన్ చేశారు. టన్నెల్‌లో ఒకవైపు నుంచి

మిగతా 2లో..

కులగణనతో చరిత్రలో నిలిచిపోయాం

ఇది రాహుల్ ఇచ్చిన అవకాశం • సర్వే వందశాతం ఖచ్చితమైనది

- కాంగ్రెస్ శ్రేణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి
- కాంగ్రెస్ బీసీ నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్(జనంసాక్షి): బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులా ల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరిం చాల న్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణ లో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదు ర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు.

మిగతా 2లో..

బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడి యాతో మాట్లాడిన ఆయన, బీసీలకు 42? రిజర్వే షన్ కల్పించే పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయ డానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి

మిగతా 2లో..

ఆంధ్రాకు తెలంగాణ ఐపీఎస్‌లు

అంజనీ కుమార్, అభిలాష్ బిస్తులు రిలీవ్

ఏపీలో చేరేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

త్వరలో కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి రిలీవ్‌పై ఎన్నికల సంఘానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేఖ

అంజనీ కుమార్

అభిలాష్ బిస్తులు

హైదరాబాద్(జనంసాక్షి): ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్తును తెలంగాణ ప్రభుత్వం రిలీవ్ చేసింది. ఏపీలో చేరేందుకు వీలుగా వెంటనే రిలీవ్ చేస్తున్న ట్లు సీఎస్ శాంతికుమారి జీవో లో పేర్కొన్నారు. కరీంనగర్ పో లీస్ కమిషనర్ అభిషేక్ మహం తి రిలీవ్‌పై ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం లేఖ రాసింది. కరీంనగర్‌లో ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నందున అభిషేక్ మహంతి విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఈసీని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాశారు. రహదారి భద్రత అథారిటీ ఛైర్మన్ అంజనీకుమార్(1990), తెలంగాణ పోలీ సు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త(1994), కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి (2011)లు ఏపీకి వెళ్లాలని కేంద్ర హోంశాఖ శు క్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. 2014లో ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్(డీవోపీటీ)... రెండు రాష్ట్రా లకు అఖిల భారత సర్వీసు

సీపీ అభిషేక్ మహంతి

మిగతా 2లో..

ప్రతిపక్షాలకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత లేదు

ఏడాదిలోనే 56 వేల కొలువులు ఇచ్చిన ఘనత మాది : మంత్రి శ్రీధర్ బాబు

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో డీఎస్సీ, గ్రూప్ వన్ పోస్టుల భర్తీ ఊసేలేదని మండిపాటు

హైదరాబాద్(జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 56 వేల కొలువులు ఇచ్చామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు బీఆర్ఎస్, బీజేపీకి లేదన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రంలోని శ్రీపాద భవన్లో ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల పాలు చేసిందని అప్పులకు వడ్డీలకు అరవై వేల కోట్ల రూపాయలు చెల్లించామని ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు అలాగే కరీంనగర్, ఆదిలా బాద్, మెదక్, నిజాంబాద్, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఈనెల 27న జరిగే ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అలాగే నరేందర్ రెడ్డి విద్యాసంస్థలను నెలకొల్పి నాణ్యమైన విద్యను అందించి ఎందరో విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా, తీర్చిదిద్దారని ప్రభుత్వంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే శాసన మండలిలో ప్రతి నిరుద్యోగి సమస్యలు నెరవేర్చడానికి

మిగతా 2లో..

కాంగ్రెస్ ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా?

ముఖ్యమంత్రి రేవంత్‌కు కేటీఆర్ సవాల్

ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదానికి సీఎందే బాధ్యత అని విమర్శ

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలన్నారు. సొం తీ రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీ శ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విదుదల

మిగతా 2లో..

కులగణనతో బీసీల భవిష్యత్ అంధకారం

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

నిజామాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతి లో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని

మిగతా 2లో..

గాజాలో శాశ్వత కాల్పుల విరమణకు సై

ప్రకటించిన హమాస్

మరో ఆరుగురు బందీల విడుదలకు సిద్ధమైన మిలిటెంట్ సంస్థ

గాజాస్ట్రిప్(జనంసాక్షి) : శాశ్వత కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ అంగీకరిస్తే మిగిలిన బందీలందరినీ ఒకేసారి విడుదల చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని హమా స్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గాజాలో శాశ్వత కాల్పుల విరమ ణకు తాము సిద్ధమే అని హమాస్ ప్రకటిం చింది. తమకు శాశ్వత కాల్పుల విరమణ కావాలని, పూర్తిస్థాయిలో గాజా నుంచి ఇజ్రాయెల్ దళాలు వైదొలగాలని.. ఇవే తమ లక్ష్యాలని పేర్కొంది. ప్రస్తుతం మొదటి విడత కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్, ఇజ్రాయెల్‌ల మధ్య బందీలు, ఖైదీల మార్పిడి జరుగుతోంది. ఒప్పందంలో భాగంగా నేడు ఐదుగురు బందీలను హమాస్ అంతర్జా తీయ రెడ్‌క్రాస్ ప్రతినిధులకు అప్పగించింది. 20ఏళ్ల వయసున్న ముగ్గురు వ్యక్తులు ఒమెర్ వెంకర్ట్, ఒమర్ షెమ్ టోవ్, ఎలియా కోహెన్ విడుదల చేసింది. మరో ఇద్దర్ని రఫా ప్రాంతంలో అప్పగించినట్టు సమాచారం. 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసిన సమయంలో వీరిని కిడ్నాప్ చేశారు. మరోవైపు గాజాలోని రఫాలో తాల్ షోహమ్,

మిగతా 2లో..

ఉనికిలో లేని శాఖకు మంత్రి

20 నెలల తరవాత గుర్తించిన పంజాబ్ ఆప్ ప్రభుత్వం

చండీఘడ్(జనంసాక్షి)

ఉనికిలో లేని ఒక శాఖకు పంజాబ్‌లో ఓ మంత్రి బాధ్యతలు నిర్వహించటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉన్న ఆప్‌ను ఇరుకున పెట్టేలా ఉంది. . ఈవిషయాన్ని 20 నెలల తర్వాత పంజాబ్ ప్రభుత్వం గుర్తించింది. దానిని సవరించేందుకు ఇచ్చిన ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ విషయం వెల్లడైంది. దీనిపై భాజపా తీవ్ర

మిగతా 2లో..

యుద్ధం ముగియాలంటే పుతిన్, జెలెన్‌స్కీలు

కలవాల్సిందే..!

ప్రస్తుత పరిస్థితుల్లో సత్వర పరిష్కారానికి అదొక్కటే మార్గం: ట్రంప్

వాషింగ్టన్(జనంసాక్షి) : రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే దిశగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సౌదీ అరేబియా వేదికగా రష్యాతో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కీవ్, మాస్కో మధ్య యుద్ధం ఆగిపోవాలంటే ఉక్రెయి న్ అధ్యక్షుడు జెలెన్ స్కీ రష్యా అధ్యక్షుడు వ్లాది మిర్ పుతిన్ కలవాల్సిన అవసరం ఉందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. లక్షలాది మంది ప్రజల చావులు ఆగాలని కోరుకుం టున్నాం కాబట్టి వారు తప్పక కలిసి తీరాలని అన్నారు. తాము చేసుకున్న ఒప్పందం ప్రకారం ఖనిజ నిక్షేపాల్లో వాషింగ్టన్‌కు వాటా ఇచ్చేందుకు ఉక్రెయిన్ త్వరలోనే అంగీకారం తెలిపే అవకాశం ఉందని వెల్లడించారు. యుద్ధం మొదలైనప్పటినుంచి ఇప్పటివరకు అమెరికా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధ, ఆర్థికసాయం అందించిందని అన్నారు. బైడెన్ ప్రభుత్వం

మిగతా 2లో..

ఆర్బీఐ మాజీ గవర్నర్ కీలక పోస్టు

ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులైన శక్తికాంతదాస్

న్యూఢిల్లీ(జనంసాక్షి) : రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాని నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితుల య్యా రు. ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని కేంద్ర నియామకాల క్యాబినెట్ కమిటీ తెలిపింది. ఇదిలా ఉండగా.. గుజరాత్ కేడర్‌కు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారి పీకే మిశ్రా ప్రస్తుతం ప్రధాని మోదీకి ప్రిన్సిపల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారు. 1980 బ్యాచ్ విశ్రాంత ఐఏఎస్ అధికారి శక్తికాంతదాస్

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
23.02.2025

ఆపదలో అండగా సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి):కాలిన గాయాలతో లేవలేని స్థితిలో మంచానికే పరిమితమైన సలీమా ను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తక్షణమే ఆమెకు తగిన వైద్య సహాయం అందించడంతో పాటు దివ్యాంగుల పింఛను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు కూడా ఇవ్వాలని సీఎం అధికారులకు సూచించారు. వంట చేసుకుని తినే పరిస్థితి లేకపోవడంతో ఆమెకు భోజనం సదుపాయం కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం గుండ్లసింగారం గ్రామానికి చెందిన సలీమా దీన స్థితి పైన ఓ పత్రికలో వచ్చిన కథనంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. కాలిన గాయాల కారణంగా సలీమా నరాలు దెబ్బతినడం తో ఆమె మంచానికే పరిమితమయ్యారు. దీంతో సలీమా పదేళ్ల కుమార్తె రిజ్వాన తల్లి కి సపర్యలు చేస్తోంది. ఒక వైపు తల్లి బాధ్యతలు చూసుకుంటూనే బడికి వెళ్లి చదువుకోవడం విశేషం.

హన్మాజీపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సీఎం రేవంత్ 75వ వజ్రోత్సవ శుభాకాంక్షలు

మహాకవి సినారె స్వగ్రామంలో వేడుకలు జరుపుకోవడం అభినందనీయం మన్న ముఖ్యమంత్రి

వేములవాడ గ్రామీణం 22 (జనంసాక్షి)

తెలుగు సాహితీ లోకంలో సుప్రసిద్ధ కవి, రచయిత జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సి. నారాయణరెడ్డి స్వగ్రామం హన్మాజిపేట. సినారె చిన్నప్పుడు చదువుకున్న ఈ బడిని.. తాను రాజ్యసభ సభ్యునిగా ఉన్నప్పుడు పునర్నిర్మించటం స్ఫూర్తి దాయకం. ఆయన ఆశయాలు, ఆలోచనలు.. అడుగుజాడలు హన్మాజిపేటను రాష్ట్రంలోనే ఉన్నతమైన ఆదర్శాలకు నిలయంగా తీర్చిదిద్దాయి. వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ శుభ సందర్భంగా పాఠశాల వజోత్సవ వేడుకలను నిర్వహించటం ఆనందంగా ఉంది. ఈ వేడుకల నిర్వహణలో పాలుపంచుకున్న గ్రామస్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ పాఠశాలలో చదివి మన రాష్ట్రంతో పాటు దేశ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు సాధించిన వారందరికీ, వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగిన వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. 75 ఏండ్లుగా అంకిత భావం, శ్రద్ధ, పట్టుదలతో అనేక మంది విద్యార్థులకు ఈ పాఠశాల విద్యా బుద్ధులు నేర్పింది. ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకత్వాన్ని అందించింది. ఇక్కడి ఉపాధ్యాయుల కృషి, గ్రామస్థుల సహకారానికి ఈ వజ్రోత్సవ వేడుకలు అసలైన నిదర్శనం. ఈ వజ్రోత్సవ వేడుకలు మీ అందరికీ మరింత ఉత్తేజాన్ని, ప్రేరణను అందించాలని, సమాజ నిర్మాణంలో ఈ పాఠశాల అభివృద్ధిలో మీరందరూ భాగస్వామ్యం అవ్వాలని కోరుకుంటున్నాను. ఈ పాఠశాల వజ్రోత్సవ వేడుకలు విజయవంతంగా జరుపుకుంటున్న మీ అందరికీ నా శుభాకాంక్షలు.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు..

ప్రతిపక్షాలకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే అర్హత లేదు

ఆయన కృషి చేస్తారని అన్నారు. అదేవిధంగా పదివేల ఉపాధ్యాయ ఉద్యోగాలు డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టి నియామక పత్రాలు అందజేశామని అదేవిధంగా 26 వేల పీఈటి పోస్టులకు ప్రమోషన్ ఇప్పించామని గ్రూప్-1,2 పబ్లిక్ సర్వీస్ ట్రాన్స్ఫర్ మెంట్ లో ఎక్కడ తప్పులు జరగకుండా పూర్తిస్థాయిలో రిక్రూట్మెంట్ న్యాయపరమైన ప్రజలకు ఇచ్చినటువంటి మాట నెరవేరుస్తున్నామని అన్నారు అదేవిధంగా సింగరేణి ఈ ప్రాంతం సింగరేణి అండర్ టేకింగ్ లో ఉంది కాబట్టి పెండింగ్ క్లారికల్ ఉద్యోగ నియామక పత్రాలు కూడా అందజేశామని అలాగే నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేస్తున్నామని అన్నారు అలాగే డైట్ చార్జీలు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రైవేటు వాటికి దీటుగా నడుస్తున్నాయన్నారు. అలాగే కాంట్రాక్టు లెక్చరర్లు ఫ్యాకల్టీ వారికి కూడా 2008 డీఎస్సీ న్యాయపరంగా 2014 కోర్టు పరిధిలోగల అవకాశం కల్పించామని అన్నారు. అలాగే సింగరేణి ప్రాంతమైన గోదావరిఖనిలో స్కిల్ సెంటర్ తీసుకువచ్చామని డిప్లమా చేసిన వారిని కూడా గ్రాడ్యుయేట్లుగా గుర్తిస్తున్నామని కాబట్టి అభివృద్ధి చేసే కాంగ్రెస్ అభ్యర్థి బలపరిచిన నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఆర్బీఐ మాజీ గవర్నర్ కీలక పోస్టు

ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులైన శక్తికాంతదాస్

2018 డిసెంబరు నుంచి ఆరేళ్లపాటు ఆర్బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. అంతక్రితం రెవెన్యూ, ఆర్థిక వ్యవహారాల విభాగాల్లో కార్యదర్శిగా చేశారు. పదవీ విరమణ అనంతరం 15వ ఆర్థిక కమిషన్ సభ్యుడిగా, జీ20 షెర్పాగా వ్యవహరించారు. నాలుగు దశాబ్దాలకుపైగా పాలనపరంగా పలు విభాగాల్లో పనిచేసిన అనుభవం ఆయన సొంతం. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ అమలులోనూ శక్తికాంతదాస్ కీలక పాత్ర పోషించారు.

యుద్ధం ముగియాలంటే పుతిన్,జెలెన్‌స్కీలు కలవాల్సిందే

అధికారంలో ఉన్న సమయంలో ఆ దేశానికి అగ్రరాజ్యం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. దానికి ప్రతిగా ఉక్రెయిన్ తన వద్ద ఉన్న విస్తారమైన సహజ వనరులను యూఎస్ కంపెనీలకు అందించాలని ట్రంప్ కోరారు. ఈ ఒప్పందానికి జెలెన్‌స్కీ సానుకూలంగా స్పందించారని అన్నారు. ఉక్రెయిన్‌లో ఉన్న అరుదైన భూగర్భ ఖనిజాలు వెలికితీసేందుకు గాను ఆ దేశంతో ట్రంప్ 500 బిలియన్ డాలర్ల మేరకు డీల్‌ను ప్రతిపాదించినట్లు బ్రిటన్‌కు చెందిన ఓ వార్తాపత్రిక ఇటీవల పేర్కొంది.

కులగణనతో చరిత్రలో నిలిచిపోయాం

రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు దప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాధ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని అన్నారు

బిసి రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

ఉందని తెలిపారు. వచ్చే మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, చట్టాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9? మంది పాల్గొన్నారని, కేవలం 3.1? మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

కులగణనతో బీసీల భవిష్యత్ అంధకారం

కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ప్లలె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రాకు తెలంగాణ ఐపీఎస్‌లు

అధికారులను కేటాయించింది. దీనిపై కొందరు అధికారులు క్యాట్‌ను ఆశ్రయించడం.. తర్వాత డీవోపీటీ హైకోర్టులో పిటిషన్ వేయడం వంటి పరిణామాలు జరిగాయి. చివరకు 2024లో నియమించిన ఖండేకర్ కమిటీ సిఫార్సుల మేరకు ఇప్పుడు ముగ్గురు ఐపీఎస్‌లను ఏపీలో రిపోర్ట్ చేయాలని హోంశాఖ ఆదేశించింది.

ఉనికిలో లేని శాఖకు మంత్రి

విమర్శలు గుప్పించింది.2022 మార్చిలో పంజాబ్‌లో భగవంత్ మాన్ నేతృత్వంలో ఆప్ ప్రభుత్వం ఏర్పడింది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2023 మేలో కుల్దీప్‌సింగ్ ధలివాల్ కు రెండు శాఖలు కేటాయించింది. ఎన్ఆర్ఐ వ్యవహారాలు, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ డిపార్ట్‌మెంట్ బాధ్యతలు అప్పగించింది. 2024లో చివర్లో మరోసారి పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఆమేరకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజాగా దానిని సవరించింది. కుల్దీప్‌సింగ్‌కు కేటాయించిన అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ ఉనికి లేకపోవడం వల్ల సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో మార్పులు చేస్తున్నట్లు అందులో పేర్కొంది. దీనిపై భాజపా విమర్శలు గుప్పించింది. పంజాబ్‌లో పాలనను ఆప్ ఒక జోక్‌గా మార్చింది. ఉనికిలో లేని శాఖకు 20 నెలలుగా ఆ మంత్రి బాధ్యతలు నిర్వర్తించారు. అలాంటి ఒక శాఖను తన మంత్రి నిర్వహిస్తున్నారనే విషయం సీఎంకు కూడా తెలియదంటే పరిస్థితి ఎలా ఉందో ఆలోచించుకోండని మండిపడింది.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఘోర ప్రమాదం

ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్ట్‌లలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పుదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది. బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు కూడా భద్రతా చర్యల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి మరిన్ని వివరాలు రావాల్సి ఉంది. ఈ ప్రమాదానికి కారణం ఏంటనే దానిపై త్వరలో స్పష్టత రానుంది.

ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధమా?

చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర్ఖపు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్‌ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పాపం భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని.. ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ.. రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలిపారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేదకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే.. కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా.. అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రాతో రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌కు వెన్నుపోటు పోడిచారన్నారు. నీళ్ళు ఇచ్చుడు చేతకాకుంటే క్రాప్ హాలిడే ప్రకటించాలని మాజీమంత్రి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై కూడా కేటీఆర్ ÷ర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలబడుతున్నారన్నారు. రేవంత్, సంజయ్‌లు.. ఆర్ఎస్ బ్రదర్స్ అని మార్కెట్‌లో చెప్పుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బిల్డర్స్ దగ్గర స్క్వేర్ ఫీట్‌కు రేవంత్ రెడ్డి.. 150 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాహుల్, మోదీ కులంతో ప్రజలకు ఏంటి లాభం అని ప్రశ్నించారు. అమృత్ టెండర్లు, పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్స్ ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కుంగితే.. మేఘా కృష్ణారెడ్డిని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు. కృష్ణజాలల దోపిడీ విషయంలో అసెంబ్లీలో ఎండగడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

ఎందిని కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుదున్నాం

నీరు లీకై మట్టి కుంగి పెద్ద శబ్దం వచ్చింది. టీబీఎం ఆపరేటర్ ప్రమాదాన్ని ముందే పసిగట్టారు.వెంటనే అప్రమత్తమై 42 మంది కార్మికులు బయటకు తీసుకొచ్చారు. బోరింగ్ మిషన్ ముందున్న 8మంది చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. 8మంది ప్రాణాలు కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నాం. ఉత్తరాఖండ్‌లో ఇలాంటి ఘటన జరిగితే టన్నెల్‌లో వారిని రెస్క్యూ చేసిన ఎక్స్‌పర్ట్స్‌తో మాట్లాడాం. టన్నెల్‌లో చిక్కుపోయిన వారు ఉత్తర్‌ప్రదేశ్, ఝార్ఖండ్ వాసులు. వారిలో ఒక ప్రాజెక్టు ఇంజినీరు, ఫీల్డ్ ఇంజినీరు, నలుగురు కార్మికులు, జమ్మూకశ్మీర్, పంజా

మహాలక్ష్మి పింఛన్లకు మోక్షమెప్పుడో?

ఊరిస్తున్న ఆసరా పింఛన్ల పెంపు

- చనిపోయిన పెన్షనర్ల కుటుంబాల ఎదురుచూపులు
- స్కూటీలెక్కడంటున్న విద్యార్థినులు

వనపర్తి, ఫిబ్రవరి22 (జనంసాక్షి) : సుమారు 10 ఏళ్ళపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేతను సొమ్ము చేసుకోవడానికి టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి వేసిన ఎత్తుగడలు, ఇచ్చిన గ్యారెంటీలకు ఓటర్లు ప్రభావితమై ఆ పార్టీని అందలమెక్కించారు.కాని అధికారాన్ని చేపట్టి 15 నెలలు కావస్తున్నా 6 గ్యారెంటీలు, అదనపు వాగ్దానాలన్నీ అమలుకానందున ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. మార్పు తెస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడ్డ హామీలు పూర్తి స్థాయిలో నెరవేరడం లేదన్న అసంతృప్తి తెలంగాణ ప్రజల్లో బాగా నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో తాయిలాలకు అన్ని వర్గాల ప్రజలు ఆశపడ్డారనడంలో ఎలాంటి సందేహం లేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలందరికి కాంగ్రెస్ పార్టీ ఇస్తామన్న రూ.2,500 మహాలక్ష్మి పింఛన్లకు ఇంకా ముహూర్తం కుదరలేదేమో అన్న విమర్శనాస్త్రాలను బీఆర్ఎస్ బీజేపీ నాయకులు ఎక్కుపెడుతూనే ఉన్నారు. మహాలక్ష్మి పింఛన్లను ఎప్పుడిస్తారో ప్రభుత్వం చెప్పకపోవడం ప్రత్యర్థుల వ్యాఖ్యలకు మరింత సపోర్టు లభిస్తోంది.నెలనెలా రూ.2,500 పింఛన్ల గురించిన తీపి కబురు ఇంతవరకు చెప్పనందున మహాలక్ష్మి పింఛన్లు వస్తాయని ఆశల్లో ఉన్న మహిళలు ప్రభుత్వ నిర్ణయం కొరకు ఎదురుచూడడం తప్పడం లేదు.ఆర్థిక భారం తగ్గించుకోడానికి ప్రభుత్వం ఎలాంటి విధివిధానాలను ఖరారు చేస్తుందో అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే వివిధ క్యాటగిరీల కింద ఆసరా పింఛన్లు అందుతున్న ఆయా కుటుంబాల్లో ఉన్న మహిళలకు కొత్తగా మహాలక్ష్మి పింఛన్ ఇవ్వరనే ప్రచారం జరుగుతుండడం కొంత కలవరానికి గురి చేస్తున్నది.

ఫ్రీబస్సు మినహా మిగతా వాటి మాటేమిటి ?

రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. దీంతో మిగతా హామీలు కూడా వెంటనే అమలవుతాయన్న విశ్వాసం ప్రజల్లో పెరిగింది .కాని రూ.2 లక్షల పంట రుణాల మాఫీ,గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ, 200 యూనిట్ల లోపు కరెంటు బిల్లుల మాఫీలు పూర్తి స్థాయిలో కాకపోవడడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రతి పంట కాలానికి ఎకరాకు రూ.7,500 ల చొప్పున ఇస్తామన్న రైతు భరోసాను రూ.12 వేలకు కుదించడం పై రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉంది. విధి విధానాల పేరిట ఆర్నెల్లకు పైగా జాప్యం చేసి చివరికి వానాకాలం రైతు భరోసా సాయాన్ని పక్కన పెవిధి విధానాల పేరిట ఆర్నెల్లకు పైగా జాప్యం చేసి చివరికి వానాకాలం రైతు భరోసా సాయాన్ని పక్కన పెట్టారని అన్నదాతలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కేవలం యాసంగి పంటపెట్టుబడి కింద విడుదల చేస్తున్న నిధులు కూడా సాగు చేస్తున్న భూములు అన్నింటికి వస్తాయూ రావో అన్న దిగులుతో రైతులున్నారు కేవలం యాసంగి పంటపెట్టుబడి కింద విడుదల చేస్తున్న నిధులు కూడా సాగు చేస్తున్న భూములు అన్నింటికి వస్తాయో రావో అన్న దిగులుతో రైతులున్నారు.

పింఛన్ల పెంపు ఇప్పట్లో జరిగేనా..?

బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఆసరా పింఛన్ల సొమ్మును రెండు వేల రూపాయల చొప్పున పెంచి వికలాంగులకు రూ.6,016, మిగతా క్యాటగిరీలకు రూ.4016 ఇస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. దీంతో రూ.200లున్న పింఛన్లను రూ. 2016, రూ.4016 చేసిన కేసీఆర్ ను కాదని ఆసరా లబ్దిదారులు గంపగుత్తగా కాంగ్రెస్ కు మద్దతిచ్చి అధికారంలోకి తెచ్చారు.కాని వారికి ఎదురు చూపులే మిగిలాయే తప్పా పింఛన్లు పెరగలేదు. వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, బోధకాలు బాధితులు పింఛన్లు ఎప్పుడు పెరుగుతాయో లేదో అన్న దిగులుతో ఉన్నారు. కాగా గతంలో ఏదైనా కుటుంబంలో ఉన్న పింఛనుదారు మరణిస్తే వారి భార్యలకో, భర్తలకో మంజూరీ చేసే ప్రక్రియ ఉండేది కాని కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ విధానానికి బ్రేకు పడ్డది.అలాంటి పింఛన్ల కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారుల చుట్టు చక్కర్లు కొడుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూపులు

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్దికోసమైనా ప్రభుత్వం మిగిలిన గ్యారెంటీలను అమలు చేస్తుందన్న ఆశాభావంలో ప్రజలు ఉన్నారు. గడువు ముగిసిన గ్రామ పంచాయతీలు, మండల జిల్లా పరిషత్ లకు విధిగా ఎన్నికలు జరపాల్సి ఉంది. అంతేకాకుండా వచ్చే ఫిబ్రవరి మాసంలో మున్సిపాలిటీలు, సింగిల్ విండోల పాలకవర్గాల కాలపరిమితి ముగిసింది. అయితే సింగిల్ విండోల పాలక వర్గాల పదవీ కాలాన్ని ప్రభుత్వం ఆరు నెలలు పెంచింది వీటికి కూడా ఎన్నికలు జరగాల్సిందే. ఈ ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకోవాలంటే రూ.2 లక్షల పూర్తిస్థాయి రుణమాఫీ, రైతు భరోసా, వ్యవసాయ కూలీలు, ఆటో యజమానులకు చేస్తామన్న ఆర్థికసాయం చేయాల్సిందే. విద్యార్థినులకు స్కూటీలు, రూ.5లక్షల విద్యా భరోసా కార్డుల జారీ,షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు తొలం బంగారం ఇవ్వాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్నందున ఎంత తొందరగా స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే అంతమంచిదని అన్ని వర్గాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

అన్నపూర్ణ కేంద్రాల పునరుద్ధరణకు చర్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : కనీస వసతుల పరిశీలన, భోజన పరిస్థితి పరిశీలించేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసారు. ఇట్టి కమిటీలో జిహెచ్ఎంసి చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి హెడ్ గా, అడిషనల్ కమీషనర్లు పంకజ (హెల్త్), వేణుగోపాల్ రెడ్డి (అడ్వర్టైజ్మెంట్) సభ్యులు గా నియమించారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కమిటీ సెక్రటేరియట్ వెనుక భాగంలో మింట్ కాంపౌండ్ లక్డికాపూల్ వద్ద శనివారం అన్నపూర్ణ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న కనీస వసతులు భోజన పరిమాణం నాణ్యతను పరిశీలించారు. అన్నపూర్ణ కేంద్రాలు నిరుపేదలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్న నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం మేరకు జిహెచ్ఎంసి వ్యాప్తంగా ఉన్న రూ.5/-లకే అన్నపూర్ణ భోజనం నిరుపేదలకు వర ప్రసాదంగా మారిందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం అన్నపూర్ణ కేంద్రాల ఆధునీకరణకు చర్యలు చేపట్టింది. కనీస వసతులతో పాటు పౌష్టికాహారం అందించేందుకు జిహెచ్ఎంసి ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు తాను కమిటీ సభ్యులు శనివారం మింట్ కాంపౌండ్, లక్డికాపూల్ సమీపంలోని అన్నపూర్ణ క్యాంటీన్ల స్థితి, ఆహార నాణ్యత ను తెలుసుకోవడానికి అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. లక్డికాపూల్ వద్ద గల అన్నపూర్ణ క్యాంటీన్ లో భోజనం చేసి నాణ్యత బాగుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. క్యాంటీన్ల పరిస్థితిని పరిశీలించి, రెండు ప్రదేశాలలో మరమ్మతులు చేపట్టాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రాంతంలోని వివిధ ప్రదేశాలలో క్యాంటీన్ల స్థితిని నివేదించడానికి కమిటీ ఇంజనీర్ల బృందాన్ని నియమిస్తున్నట్లు వివరించారు..

లిఫ్ట్‌లో ఇరుక్కుని.. విలవిలలాడి

- చికిత్స పొంతూ బాలుడు మృతి
- కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు..

ఫైల్

హైదరాబాద్, ఫిబ్రవరి22 (జనంసాక్షి) : ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్ లిఫ్టులో ఇరుక్కుపోయిన బాలుడు మృతి చెందాడు. శుక్రవారం అపార్ట్‌మెంట్ లిఫ్టుకి, గోడకి మధ్య ఇరుక్కుపోయి.. రెండున్నర గంటలపాటు నరకయాతన అనుభవించిన ఆరేళ్ల బాలుడిని బయటకు తీసి నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ప్రాణాలు కోల్పోయాడు. ఆగాపుర గోడేకిఖబర్ ప్రాంతానికి చెందిన అజయ్‌కుమార్ కుమారుడు అర్జున్(6).. శుక్రవారం మధ్యాహ్నం తాతతో కలిసి రెడ్‌హిల్స్ శాంతినగర్ పార్కు ఎదురుగా ఉన్న మఫర్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్ 3వ అంతస్తులో నివసిస్తున్న మేనత్త వద్దకు వెళ్లాడు. తాత చేతిలో లగేజీ ఉండటంతో బాలుడు చొరవ తీసుకుని లిఫ్టు గ్రిల్స్ తెరిచి ముందుగా లోపలికి వెళ్లాడు. తాత లగేజీ పెట్టేలోపే లిఫ్టు ఒక్కసారిగా పైకి వెళుతుండటంతో భయంతో బయటికి వచ్చేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఈ క్రమంలో లిఫ్టుకు, గోడకు మధ్యలో బాలుడు ఇరుక్కుపోగా..కదిలే వీల్లేని పరిస్థితుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌కు, మొదటి అంతస్తుకు మధ్య లిఫ్టు ఆగిపోయింది. అర్జున్ హాహాకారాలు, మనవడిని రక్షించండంటూ తాత వేసిన కేకలతో అపార్ట్‌మెంట్‌వాసులు అప్రమత్తమయ్యారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. నాంపల్లి ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ హుటాహుటిన అక్కడికి చేరుకోవడంతోపాటు డీఆర్ఎఫ్, అగ్నిమాపక బృందాలను, 108 అంబులెన్స్‌ను రప్పించి సహాయక చర్యలు చేపట్టారు. తొలుత గ్యాస్‌కటర్‌తో లిఫ్టు గ్రిల్స్‌ను తొలగించే ప్రయత్నం చేసినా.. బాలుడి క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చివరికి లిఫ్టు గోడలను బద్దలుకొట్టారు. దాదాపు 90 నిమిషాలు శ్రమించి అతికష్టమ్మీద బాలుడిని బయటికి తీశారు. నడుము, కడుపు భాగానికి తీవ్ర గాయాలై.. అపస్మారకస్థితికి చేరిన బాలుడికి 108 వైద్య బృందం ఆక్సిజన్ అందించి..అనంతరం నిలోఫర్ ఆసుపత్రికి తరలించింది. ఐసీయూలో చికిత్స పొందుతూ బాలుడు శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. బాలుడిని బతికించేందుకు తీవ్రంగా శ్రమించినట్లు వైద్య బృందం తెలిపింది. మధ్యాహ్నం 12.30 గంటలకు బాలుడు మృతి చెందినట్లు వెల్లడించింది. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. రోదనలు మిన్నంటాయి. అపార్ట్‌మెంట్ వాసులు కూడా తీవ్రం కలత చెందారు.

మహాశివరాత్రికి 3 వేల ప్రత్యేక బస్సులు

- శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444 స్పెషల్ సర్వీసులు
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు రవాణా పరమైన అసౌకర్యం కలగకుండా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 3 వేల ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ నెల 26న మహా శివరాత్రి కాగా, 24 నుంచి 28వ తేది వరకు ఈ ప్రత్యేక బస్సులను సంస్థ నడపనుంది.

ప్రధానంగా శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలాలకు 171, కాళేశ్వరానికి 80, కొమురవెల్లికి 51 బస్సులతో పాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, చైర్‌లు, తాగునీరుతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను సంస్థ ఏర్పాటు చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం శివరాత్రికి నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో 50 శాతం వరకు టికెట్ ధరలను సవరించింది. రెగ్యులర్ సర్వీస్‌ల టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. ఈ నెల 24 నుంచి 27 తేది వరకు (నాలుగు రోజులు) నడిచే ప్రత్యేక బస్సులకు మాత్రమే సవరణ టికెట్ ఛార్జీలు అమల్లో ఉంటాయి. ఏడుపాయలకు తిరిగే స్పెషల్ బస్సుల్లో 26 నుంచి 28 తేది వరకు(మూడు రోజులు) సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేస్తుంది.

"శివరాత్రి ఆపరేషన్స్‌పై ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో టీజీఎస్ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లను చేస్తోంది. క్షేత్రస్థాయి అధికారులతో యాజమాన్యం ఇటీవల సమీక్ష నిర్వహించింది. 43 శైవక్షేత్రాలకు 3 వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. గత శివరాత్రి కన్నా ఈ సారి 809 బస్సులను అదనంగా సంస్థ నడపనుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. ఈ ప్రత్యేక సర్వీస్‌లను ఉపయోగించుకుని క్షేమంగా శైవాలయాలకు చేరుకొని భక్తులు మొక్కులు చెల్లించుకోవాలి." అని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు.

మహాశివరాత్రి స్పెషల్ బస్సుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. తమ ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం, వేములవాడకు వెళ్లే ప్రత్యేక బస్సులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామని, టికెట్ల బుకింగ్ ను **www.tgsrtcbus.in**వెబ్‌సైట్ లో చేసుకోవచ్చని అన్నారు. మహా శివరాత్రి స్పెషల్ బస్సులకు సంబంధించిన సమాచారం కోసం టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకుంటాం

- పదివేల నగదు ఆర్థిక సహాయం
- అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోవడం బాదేసింది
- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

ఖానాపూర్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకుంటామని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. శనివారం పెంబి మండలంలోని రాయదారి గ్రామంలో బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు .షార్ట్ సర్క్యూట్ వల్ల భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం బాధేసిందని అగ్ని ప్రమాదంలో సర్వం పోయిన కుటుంబాలకు ఆయన సానుభూతి తెలిపారు. అలాగే బాధిత కుటుంబాలకు ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటానని వారికి భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆయన మూడు కుటుంబాలకు పదివేల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారిని ఓదార్చారు. అనంతరం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అలాగే ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో సంతు సేవాలాల్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక పార్టీ శ్రేణులు ఉన్నారు.

పీఎం శ్రీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి

వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22(జనం సాక్షి) : జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మిలతో కలిసి పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 16 ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద మొదటి విడుత లో 10 ప్రభుత్వ పాఠశాలల్లో 2 కోట్ల 74 లక్షల 15వేల రూపాయల నిధులతో పాఠశాలల్లో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు,పాఠశాలలో పచ్చదనం, వర్మి కంపోస్ట్, కిచెన్ గార్డెన్లు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్ల , స్వచ్ఛత పక్వాడ స్వచ్ఛతనం కార్యక్రమం, నిపుణుతో చర్చలు, వైజ్ఞానిక క్షేత్రస్థాయి సందర్శనలు తదితర అంశాలను ప్రణాళికబద్ధంగా వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. రెండవ విడతలో పీఎం శ్రీ పథకం కింద 6 ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన 20 లక్షల 25 వేల 500 రూపాయల నిధులతో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు పాఠశాలల్లో స్వచ్ఛ పచ్చదనం పెంపొందించుట హెర్బల్ గార్డెన్ల ఏర్పాటు, డిప్ ఇరిగేషన్ సిస్టం, వర్మీ కంపోస్ట్ ఇంకుడు గుంటలు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లు, స్వచ్ఛత పక్వాడ స్వచ్ఛదనం కార్యక్రమం, నిపుణుతో చర్చలు, విద్యార్థులకు క్షేత్రస్థాయి వైజ్ఞానిక సందర్శన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వర్మి కంపోస్టులు, ఇంకుడు గుంటలు ఏర్పాటు, జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు, రెడ్కో సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుకు నిత్యం పర్యవేక్షిస్తూ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో మార్చి మొదటి వారంలోగా ఆయా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సెక్టోరల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిద్దాం

- చైతన్య మహిళా సంఘం
- 498 ఏ వరకట్నం సెక్షన్ మాత్రమే కాదు అన్న సుప్రీం

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి): భర్త అత్తింటి వారి నుంచి వివాహితులకు రక్షణ చట్టంగా తీసుకువచ్చిన ఐపిసి సెక్షన్ 498 ఏ లో అన్ని రకాల వేధింపులను ఇమిడి ఉన్నాయని సుప్రీంకోర్టు పేర్కొందని, ఇది స్వాగతించాల్సిన తీర్పు అని చైతన్య మహిళా సంఘం కన్వీనర్ బి.జ్యోతి, కో-కన్వీనర్లు శ్రీదేవి, రాధ తెలిపారు. భర్తలపై క్రూరత్వ అభియోగాలు మోపటానికి వరకట్నం డిమాండ్ అవసరం లేదని పేర్కొందని, ఐపిసి సెక్షన్ 498 కింద వరకట్నం డిమాండ్ చేయడాన్ని ప్రత్యేక నేరంగా పరిగణించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసిందని తెలిపారు. ఐపిసి సెక్షన్ 498లోని క్రూరత్వ చర్యలు ఇమిడి ఉన్నాయని , అదనంగా భర్త అత్తమామలపై ఈ సెక్షన్‌ను అమలు చేయడానికి, అదనంగా వరకట్నం డిమాండ్‌ను జోడించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పిందని, వారిపై జరిగే క్రూరత్వం ఏ రూపంలో ఉన్న అది 498 సెక్షన్ కింది అర్హమైనదేనని పేర్కొందని తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్‌లో చేసిన ప్రకటన కూడా సుప్రీంకోర్టు ప్రస్తావించిందని, ఈ నిబంధన.. కేవలం వరకట్నం వేధింపులు, వరకట్న మరణానికే కాదని, వివాహితులపై వారి భర్తలు, అత్తింటి వారు క్రూరంగా ప్రవర్తించే కేసులను కూడా సమర్థవంతంగా పరిష్కరిస్తుందని, పార్లమెంట్లో చేసిన ప్రకటన కూడా ధర్మాసనం చదివి వినిపించిందని, ఈ సందర్భంగా సుప్రీం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. చాలా సందర్భాల్లో మహిళలపై కేవలం క్రూరత్వం ఉన్న కేసులను కూడా అదనపు కట్నం అడుగుతున్నారని జోడించి ఫిర్యాదు రాయాలని న్యాయవాదులు పోలీసులు బాధితులకు చెబుతున్నారని, అదనపు కట్నం అడుగుతున్నారని రాస్తేనే, కేసు గెలుస్తామని బాధితులకు చెప్పడం వల్ల వాళ్లు ఇలా రాసి ఇస్తారని, కేసు విచారణ కు వచ్చినప్పుడు వరకట్నం వేధింపు లకు సాక్ష్యం లేదు కాబట్టి చాలా కేసులను కొట్టేస్తున్నారని, ఈ సందర్భంగా బాధితులు ఏం చెస్తే అదే పోలీసులు ఎఫ్ఐఆర్ లో పేర్కొనాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ చట్టంలో క్లాజ్ ఏ ప్రకారం భార్యను శారీరకంగా మానసికంగా హింసించడం వస్తే , క్లాస్ బి ప్రకారము భార్య లేదా ఆమె పుట్టింటి వారిని చట్టవిరుద్ధమైన కట్న కాలుకలు బలవంతంగా అడగడం లేదా వేధింపులు వర్తిస్తాయని, ఈ విషయాన్ని బాధితులు దృష్టిలో పెట్టుకొని ఫిర్యాదు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

భారత్‌లో విద్యార్థి ఉద్యమాలు.. ప్రతిఘటనకు పునాది

భారతదేశంలోని విద్యార్థి ఉద్యమాలు చారిత్రకంగా సామాజిక, రాజకీయ విప్లవాలకు కేంద్రబిందువుగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరంలోనుండి ఆధునిక కాలం వరకు, ఈ ఉద్యమాలు అణచివేతకు వ్యతిరేకంగా, న్యాయం కోసం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడటానికి కీలక పాత్ర పోషించాయి. ప్రత్యేకించి వామపక్ష భావజాలానికి అనుగుణంగా విద్యార్థి సంఘాలు అసమానతలను సవాల్ చేసి, విద్యా స్వేచ్ఛ కోసం పోరాడుతూ, అధికార వర్గాల నిరంకుశ విధానాలను ప్రశ్నిస్తూ, దేశ రాజకీయాల్లో ప్రభావశీలంగా పనిచేశాయి. స్వాతంత్ర్యం తర్వాత ప్రభుత్వాలు కొత్త ఉద్దేశ్యాలతో పాలన సాగిస్తున్నా, నూతన ఆర్థిక విధానాలు, పెరుగుతున్న నిరుద్యోగం, విద్యా ప్రైవేటీకరణ వంటి సమస్యలతో విద్యార్థి ఉద్యమాలు మరింత ప్రభావవంతంగా మారాయి.

భారతదేశంలోని విద్యార్థి ఉద్యమాల చరిత్రను 20వ శతాబ్దం ప్రారంభం నుంచే చూడవచ్చు. 1920లో లాహోర్‌లోని కింగ్ ఎడ్వర్డ్ మెడికల్ కాలేజీలో విద్యార్థులు విద్యా విపక్షను వ్యతిరేకిస్తూ సమ్మె చేయడం ఇందుకు తొలి ఉదాహరణ. దీని తర్వాత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థుల భాగస్వామ్యం పెరిగింది. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో విద్యార్థులు ముందుండి పోరాడారు. అంతేకాకుండా, అండర్‌గ్రౌండ్ ఉద్యమాలను నడిపి బ్రిటిష్ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి నేతలకు మద్దతుగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాల్లో పాల్గొనడం ద్వారా భారతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు.

స్వాతంత్ర్యం అనంతరం, విద్యార్థి ఉద్యమాలు భిన్న దిశల్లో ముందుకు సాగాయి. 1965లో తమిళనాడులో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం విద్యార్థుల రాజకీయ చైతన్యానికి గొప్ప ఉదాహరణ. కేంద్ర ప్రభుత్వం హిందీని అధికార భాషగా తప్పనిసరి చేయాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమిళనాడు విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. ఈ ఉద్యమం హింసాత్మక రూపం తీసుకుని అనేకమంది మరణించడంతో ప్రభుత్వం తన విధానాన్ని మార్పు చేసుకుంది. 1974లో గుజరాత్‌లో ప్రారంభమైన నవ నిర్మాణ్ ఆందోళన 20 శాతం హాస్టల్ ఫీజు పెంపుపై విద్యార్థుల నిరసనగా మొదలై, ఆపై అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి, చివరకు ముఖ్యమంత్రి చిమన్ భాయ్ పటేల్ రాజీనామాకు దారి తీసింది. ఇదే సమయంలో బీహార్‌లో విద్యార్థులు ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం జయప్రకాశ్ నారాయణ నేతృత్వంలో విస్తృతమైన ఉద్యమాలు నిర్వహించారు.

1975-77 కాలంలో విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విద్యార్థి ఉద్యమాల్లో కీలక మలుపు తీసుకువచ్చింది. అప్పట్లో ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను నిలుపుదల చేయడంతో విద్యార్థులు అతిభీకరమైన పోరాటానికి సిద్ధమయ్యారు. విశ్వవిద్యాలయాలు అండర్‌గ్రౌండ్ రాజకీయ కార్యకలాపాల కేంద్రంగా మారాయి. విద్యార్థి నాయకులు వీరోచితంగా ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం నిర్వహించి, ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈ నిరసనలను ప్రభుత్వం కఠినంగా అణచివేసినా, విద్యార్థుల ధైర్య సాహసాలతో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కలిగించారు. నేటి తరానికి విద్యార్థి ఉద్యమాలు మరింత కీలకమైనవి అయ్యాయి. 2006లో విద్యార్థులు ఓబీసీల రిజర్వేషన్ల పెంపును వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. విద్యా వ్యవస్థలో సామాజిక న్యాయం, సమాన అవకాశాల అంశంపై దీని ద్వారా పెద్ద చర్చ ప్రారంభమైంది. 2016లో జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో (జే.ఎన్.యూ.) విద్యార్థులపై దేశద్రోహ కేసులు పెట్టినప్పుడు, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలు జరిగాయి. విద్యా స్వేచ్ఛ, దేశభక్తి అనే అంశాలపై పెద్ద చర్చ జరుగుతుండగా,జెఎన్‌యూ విద్యార్థులను ఉగ్రవాదులతో సరిపోలుస్తూ రైటిస్ట్ మీడియా, (మితవాద,కల,మత వాద సంస్థలకు చెందిన మీడియా) ప్రచారం చేయడం గమనార్హం.



2019-20వ దశకంలో జరిగిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) వ్యతిరేక ఉద్యమం విద్యార్థి పోరాటాలకు మరొక మైలురాయి. జామియా మిలియా, అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, జే.ఎన్.యూ. విద్యార్థులు ఈ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ పెద్దఎత్తున ఆందోళనలు చేశారు. పోలీసుల జోక్యంతో విద్యార్థులపై జరిగిన దాడులు దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలకు దారితీశాయి. అయితే విద్యార్థులు వెనుకంజ వేయకుండా తమ పోరాటాన్ని కొనసాగించా రు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్.సీ.ఆర్.బీ.) సమాచారం ప్రకారం, 2014 నుండి 2018 మధ్య విద్యార్థి నిరసనలు రెట్టింపు అయ్యాయి. 2014లో 6,005 నిరసనలు నమోదుకాగా, 2018 నాటికి ఇవి 11,748కి పెరిగాయి. దీనివల్ల విద్యార్థుల్లో పెరుగుతున్న అసంతృప్తి స్పష్టమవుతోంది.

విద్యార్థి ఉద్యమాలను ముందుండి నడిపించిన కొన్ని ప్రధాన విద్యార్థి సంఘాలు:

ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఫ్) - 1936లో ప్రారంభమైన ఈ సంఘం స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఆపై సామాజిక న్యాయ ఉద్యమాల లోనూ కీలకంగా వ్యవహరించింది.

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ): - 1949లో స్థాపించబడిన ఈ సంస్థ హిందుత్వ భావజాలానికి అనుగుణంగా విద్యార్థులను చైతన్యవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది.

నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్): - 1969లో ప్రారంభమై, విద్యార్థులను సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది.

స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.ఎఫ్.ఐ.) - 1970లో ఏర్పడి, విద్యా ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమాలలో ముఖ్యపాత్ర పోషించింది.

రెవల్యూషనరీ(రాడికల్) స్టూడెంట్స్ యూనియన్ (RSU): - 1980లలో ఏర్పడి, గిరిజన, పేద విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడింది.ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ స్టూడెంట్స్ యూనియన్ (PDSU) - 1983లో ఏర్పడి, విద్యార్థుల హక్కులు, సామాజిక న్యాయం కోసం పోరాడింది.

ప్రస్తుత పరిస్థితి:

ప్రస్తుత సమకాలీన పరిస్థితుల్లో భారత దేశంలో విద్యార్థుల ఉద్యమాలను, నిరసనలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడీ తీవ్రంగా అణిచి వేసేందుకు ప్రయత్నిస్తున్నాయి.

ఉద్యమాల్లో పాల్గొన్న వారిని "దేశద్రోహులు", "అర్బన్ నక్సల్స్" అని ముద్ర వేయడం,విద్యార్థి సంఘాలను నిషేధించటం, విద్యార్థి నాయ కులపై అక్రమ కేసులు బనాయించి తప్పుడు కేసులను పెట్టి అరస్టుచేసి ఉద్యమాలను అణచివేయాలని చూస్తున్నాయి. అయితే, విద్యార్థి ఉద్యమాలు దేశ ప్రజాస్వామ్యానికి కీలకమైనవి. ఇవి కేవలం నిరసనలే కాదుబీ అసమానతలకు వ్యతిరేకంగా, సమాజంలోని అణగారిన వర్గాల సంక్షేమం కోసం నడిచే ఉద్యమాలుగా నిలుస్తాయి. ప్రైవేటీకరణ, నిరుద్యోగం, విద్యాస్వేచ్ఛ వంటి సమస్యలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థి ఉద్యమాల ప్రాముఖ్యత మరింత పెరుగుతోంది.

విద్యార్థి సంఘాల నుంచి రాజకీయ నేతల వరకూ ఎదిగిన ప్రముఖులలో కొందరు:

విద్యార్థి సంఘాల ఎన్నికలు కేవలం విద్యాసంస్థల వరకే పరిమితిని గిరిగీసుకొని ఆగిపోని అంశం. ఇవి యువతకు నాయకత్వ లక్షణాలను అలవరచే అత్యుత్తమ వేదికలుగా ఉంటాయి. సమూహాన్ని నడిపించే నైపుణ్యం, సమస్యలపై అవగాహన, ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిర్ణయాలను తీసుకునే శైలిఇవి అన్నీ విద్యార్థి సంఘాల ద్వారా అభివృద్ధి చెందే లక్షణాలు. ప్రపంచవ్యాప్తంగా ఎందరో ప్రముఖ రాజకీయ నాయకులు తమ రాజకీయ జీవితానికి విద్యార్థి సంఘాల నుంచే పునాది వేసుకున్నారు. భారత్‌లో ఇందిరా గాంధీ, అటల్ బిహారీ వాజపేయి, అరుణ్ జైట్లీ, ప్రణబ్ ముఖర్జీ, ఎం. కరుణానిధి వంటి ప్రముఖులు ఉన్నారు.

వామపక్ష విద్యార్థి నేతలుగా ఆరంభించి రాజకీయంగా ప్రముఖ స్థాయికి ఎదిగిన కొంత మంది ప్రముఖులు:

సుర్జిత్ సింగ్ బర్నాలా - వామపక్ష విద్యార్థి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, ఆ తరువాత భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు.

ప్రకాశ్ కరత్ - స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.ఎఫ్.ఐ.) అధ్యక్షుడిగా పనిచేసి, తర్వాత సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు.

సీతారాం యెచూరి - జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జే.ఎన్.యూ.) విద్యార్థి సంఘంలో ప్రముఖ నేతగా ఉండి, తర్వాత సీపీఎం ప్రధాన కార్యదర్శిగా మారారు. బుద్ధదేవ్ భట్టాచార్య - విద్యార్థి జీవితంలో వామపక్ష ఉద్యమాల్లో చురుకుగా ఉండి, తర్వాత పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. పినరయి విజయన్ - విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, తరువాత కేరళ ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఆర్. నల్లకన్ను - కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి విభాగం ద్వారా రాజకీయంగా ఎదిగి, తమిళనాడులో కీలక వామపక్ష నేతగా నిలిచారు.

ఇలా వామపక్ష విద్యార్థి సంఘాల నుంచి రాజకీయ నాయకత్వం దిశగా ఎంతో మంది నాయకులు ఎదిగి దేశ రాజకీయాలపై ప్రభావం చూపారు.విద్యార్థి నాయకత్వం ద్వారా ఆరంభించి దేశ రాజకీయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించారు.

అంతేకాదు, పశ్చిమ దేశాల్లోనూ బిల్ క్లింటన్, బరాక్ ఒబామా వంటి నేతలు తమ కాలేజీ రోజుల్లో విద్యార్థి సంఘాల్లో చురుకైన పాత్ర పోషించారు.

విద్యార్థి సంఘాలు ఒక వ్యక్తిలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, నైతిక విలువలతో కూడిన నాయకత్వాన్ని ఇచ్చే అవకాశాన్ని కల్పిస్తాయి. ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలుగా ఉండే ఈ సంఘాల ద్వారా సమాజాన్ని మార్చే నాయకులు రూపొందే అవకాశముంది. అయితే, ఇవి అసలు ఉద్దేశాన్ని వదులుకొని కేవలం ప్రతిపక్ష రాజకీయాలను అనుకరించే వేదికలుగా మారిపోతే, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.

అందుకే, విద్యార్థి సంఘాలు కేవలం రణరంగాలుగా కాకుండా, చర్చల వేదికలుగా, ప్రజాస్వామ్య విలువలను నేర్పించే శిక్షణా కేంద్రాలుగా ఉండాలి. మంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవటానికి, సమాజ సేవను ఓ ధ్యేయంగా మార్చుకునే విధంగా విద్యార్థి సంఘాలను అభివృద్ధి చేయడం సమాజ హితానికి దోహదం చేస్తుంది.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

పట్టభద్రుల్లో మైనారిటీ ఓట్లు కీలకం కాబోతున్నాయా!

"ఓట్లు రాబట్టడానికి సరైన ప్రణాళిక చేయలేకపోతున్న ప్రధాన పోటీదారులు,"

ప్రస్తుతం జరుగబోతున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల నమోదు కోసం చివరి వరకు ఇచ్చిన అవకాశంలో మొత్తం 3లక్షల 80 వేల పైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు, ఇందులో దాదాపు 50 నుండి 60 వేల వరకు మైనారిటీ ఓట్లు ఉన్నాయని ఓటరు లిస్టులు చెబుతున్నాయి, త్వరలో జరగబోయే ఎన్నికలలో వీరు కీలకం కాబోతున్నారని కొన్ని సర్వే లెక్కల ద్వారా తెలుస్తుంది, ఈ మధ్య మైనారిటీ వర్గ విద్యావంతుల టీం కరీంనగర్ ఎం.ఎల్.సి నియోజకవర్గంలోకి వచ్చే అన్ని జిల్లాల లోని యువత మరియు అధ్యాపకుల సాంపిల్ సర్వే, మరియు మైనారిటీ వర్గ పెద్దలు, విద్యార్థులు అభిప్రాయాల ద్వారా జరిపిన కొన్ని విశ్లేషనల్లో తేలిన విషయం వలన చివరకి మైనారిటీ ఓట్లు గెలుపు ఓటములను తారు మారు చేయబోతున్నారు, ఈ నియోజక వర్గ పరిధిలో మొత్తం నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 13 నూతన జిల్లాలున్నాయి, ఇందులో ముస్లిం ప్రాభల్యం ఉన్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, బైంసా, బోధన్, జగిత్యాల, కోరుట్ల లాంటి పట్టణాల్లోని యువత ప్రభావం చూపనుంది, ప్రస్తుతం పట్టభద్రుల ఎం.ఎల్.సి కొరకు పోటిపడుతున్నది మొత్తం 56 మంది అయితే ఇందులో నలుగురే చివరి వరకు పోటీలో ఉండవచ్చు, అయితే ముస్లిం వర్గం సెక్యులర్ పార్టీలకు, సెక్యులర్ వ్యక్తులకే మద్దతిస్తాయి కాబట్టి ప్రతి సారి దాదాపు కాంగ్రెస్ పార్టీకు మరియు బీ.ఆర్.ఎస్ పార్టీ కే మద్దతుగా నిలిచాయి, ఈసారి వీరు ఏవరికి మద్దతిస్తారనేది సాధారణ జనాలకు అంతు పట్టడం లేదు, పోటీలో ఉన్న ముఖ్య నాయకులు సైతం వీరి నాడీ పట్టలేక పోతున్నారు, కొందరు తమకే అనుకూలంగా ఉంటారని భావిస్తున్నప్పటికీ చివరికి వారి అంచనాలు తారు మారయ్యే సంధర్భాలున్నాయి, వాటిని ఒకసారి పరిశీలించినట్లైతే ఈసారి బి.ఆర్.ఎస్ పార్టీ తరపున అభ్యర్తిని ప్రకటించక పోవడంతో కాంగ్రెస్ కు మద్దతుగా ఉంటారని అనుకుంటే అది ఈసారికి మాత్రం అనుమానంగానే ఉంది, దీనికి కారణం కొన్ని అంశాలు ప్రభావితం చేస్తున్నాయి, ముఖ్యంగా ముస్లిం వర్గం నుండే స్వతంత్ర అభ్యర్థి పోటీలో ఉండి సాధ్యమైనంత వరకు ఓట్లకోసం ప్రయత్నం నడుస్తుంది, గెలవకున్నా సరే ఓట్లు మాత్రం తప్పకుండా చీలిపోతాయి, దీనితో పాటు బీ.ఆర్.ఎస్ పార్టీ మాజీ మేయర్ రవీందర్ సింగ్ గారికి కూడా మైనారిటీ ఓట్లు పడనున్నాయి, తను చేసిన కొన్ని సేవా కార్యక్రమాల వలన కొందరు ప్రజలు మరియు బీ.ఆర్.ఎస్ పార్టీలోని మైనారిటీ వర్గం ఈయనకు అనుకూలంగా ఉంది, ఇలా మైనారిటీ ఓట్లు చీలుతుండడంతో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారికి కొంతమేరకు నష్టమే జరుగుతుంది, మరొక విషయమేమంటే కాంగ్రెస్ పార్టీ పెద్దలు, మంత్రులు చొరవ తీసుకొని మైనారిటీ నాయకులతో ఎన్నో సభలు నిర్వహిస్తున్నప్పటికీ అసలు గ్రాడ్యూయేట్ ఓటర్లు, విద్యావంతులు కాకుండా పార్థీ కార్యకర్తలతో సభలు నిర్వహిస్తున్నామనే విషయాన్ని గ్రహించలేక పోతున్నారు, దీనికి తోడు కాంగ్రెస్ అభ్యర్థికి ముందు నుండి మైనారిటి వర్గ నాయకులతో పెద్దగా పరిచయాలు లేకపోవడంతో అనుకున్నంత శాతం ఓట్లు రాకపోవచ్చని అంచనా.! ఈ కారణాలతో 30 నుండి 40 వేల ఓట్ల ప్రభావంతో గెలుపు ఓటమిగా తారుమారు కావచ్చు.!ఆదే సంధర్భంలో ఆల్ ఇండియా పార్టీ తరపున పోటిలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకుడు రవీందర్ సింగ్ కు మైనారిటీ ఓట్లు అధిక శాతం వచ్చినట్లైతే సింగ్ గెలిచే అవకాశాలు కూడా

పెరిగిపోతాయి, దీనికి తోడు రవీందర్ సింగ్ మరో వర్గం ఓట్ల కోసం మరికొంత కష్టపడాల్సి ఉంటది, ఇలా వీరిద్దరికి కాకుండా మైనారిటీ ఓట్లు స్వతంత్రంగా నిలబడ్డ ముస్లిం అభ్యర్థికి పడుతాయని చాలా మంది నమ్ముతున్నప్పటికీ వాస్తవంగా తేలిన విషయమేమంటే ఈయనకి కూడ మొత్తం ఓట్లు పడవు, గెలిచే అవకాశం లేదని, ఓటు వృధా చేయవద్దని కొందరు ముఖ్య మైనారిటి నాయకుల హితబోదనతో ముస్లిం అభ్యర్థికి మొత్తం ఓట్లు రాలేని పరిస్థితి నెలకొంది, మరియు ఓట్లు వేసేది విద్యావంతులు పట్టభద్రులు కావున చాలా తెలివిగా ఆలోచించి గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థి వైపే చివరకు మొగ్గు చూపుతారని తెలుస్తుంది, బిసి అభ్యర్థుల తరపున ముగ్గురు నలుగురు బలమైన అభ్యర్థులు పోటీలో ఉండడం వలన బీ.సీ వర్గ ఓట్లు ఖచ్చితంగా ఒకే అభ్యర్థికి రావడం కష్టమే! ఇందులో ఒక అభ్యర్థి బహుజన సమాజ్ పార్టీ తరపున గట్టి ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఈ వర్గ అభ్యర్థులు మైనారిటీ ఓట్ల మీద ధ్యాస పెట్టలేకపోతున్నారు, ఇలా ప్రధాన పోటీదారులు ప్రణాళిక లేకుండ ఓట్లను పొందలేక గెలిచే అవకాశం ఉన్నవారు కుడా ఓటమి చవిచూడవచ్చు.! దాదాపు 50 వేల పైన అధిక సంఖ్యలో ఉన్న మైనారిటీ ఓట్లు ఒకే అభ్యర్థికి వచ్చినట్లైతే వందశాతం విజయాన్ని ముద్దాడవచ్చు. ఈ లెక్కను పసిగట్టలేని సదరు అభ్యర్థులు మైనారిటీ ఓట్లను రాబట్టడంలో ఇప్పటి వరకైతే సఫలం కాలేదనే చెప్పాలి, అందరూ పైపైనే ప్రయత్నాలు చేస్తున్నారు, కాంగ్రెస్ అభ్యర్థి లేదా మాజీ మేయర్ సింగ్ గట్టి ప్రయత్నం చేస్తే అధిక శాతం మైనారిటీలు ఒకే వైపు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ వీరెవరూ ఆ ప్రయత్నాలు చేయడం లేదు,ప్రభుత్వాన్ని పాలిస్తుంది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వీరి ఓట్లు కాంగ్రెస్ కు అనుకూలంగా మలుచుకునే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి నూతనంగా రాజకీయాల్లో అడుగుపెడుతున్నారు కావున ఈ విషయం పై దృష్టి పెట్టలేకపోతున్నారు, మైనారిటీ శాఖ మంత్రి లేకపోవడం కూడా కొంతమేరకు కారణం కావచ్చు, మరొక విచిత్రమేమంటే చాలా చోట్ల సభలలో పార్టీలకు సంబందించిన మైనారిటీ కార్యకర్తలు తరలివస్తుంటే ఎవరికి వారు పక్కా గెలుస్తామని ధీమలో ఉన్నారు, కాని నిజమైన పట్టభద్రులు ఆ సభలలో లేరనేది గుర్తించలేకపోతున్నారు, మైనారిటీ వర్గంలోని విద్యావంతులతో మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ముఖ్య నాయకులను ఒప్పించే ప్రయత్నం చేయగలిగితే ప్రధాన పోటీ దారులకు ఫలితం ఉంటుంది,

వ్యాసకర్త : సయ్యద్ జబీ
(సామాజిక విశ్లేషకులు),
(మైనారిటీ అధ్యాపక సంఘ రాష్ట్ర అధ్యక్షులు)
9949303079

"ఇంస్టాగ్రామ్"పై కట్టడికి కుట్ర!

కేంద్ర ప్రభుత్వం మీడియాపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎప్పుడో ,ఒకప్పుడు ఏదో ఒక రకంగా కట్టడి చేస్తూనే ఉంది.ప్రజలకు వాస్తవాలు తెలియకుండా చేయడం కోసం ఛానల్ ను మీడియాలను మీడియాను మాయం చేసే కుట్ర కొనసాగుతున్నది. ఇప్పటికిప్పుడు ఎక్కడనైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు మీడియా పర్సన్ అందు బాటులో లేని సందర్భంలో, ఉన్నా ప్రజలే వీడియోలు తీసి" ఇంస్టాగ్రామ్" లో పెట్టడం వల్ల నిజాలు చాలా వరకు వెలుగు చూస్తున్నాయి. ఇందులో ముఖ్యంగా ప్రభుత్వం దాచాలనుకున్న సంఘటనలకు సంబంధించిన సమాచారం ఎక్కువగా కనిపిస్తుంది . ఢిల్లీ రైల్వే స్టేషన్ లో ఇటీవల జరిగిన తొక్కిసలాట లో మరణించిన 18 మంది ,గాయపడ్డ 30 మందికి పైగా ప్రయాణికుల విషయానికి సంబంధించి అసలు ప్రభుత్వం నుంచి గాని రైల్వే అధికారుల నుంచి గాని దాదాపు 24 గంటల వరకు నిజం బయటికి రాలేదు. అక్కడ ఏం జరగలేదు అన్నట్టే చెబుతూ వచ్చారు. చివరికి ఢిల్లీ ఎల్జీ కూడా ఆయన స్టేట్మెంట్లను మారుస్తూ వచ్చారు.ఈ సందర్భంగా అక్కడ ప్రజలు తీసిన వీడియోలను "ఇంస్టాగ్రామ్"లో చూసి తెలుసుకునే పరిస్థితి ఏర్పడింది.కుంభమేళా తొక్కిసలాట, చావుల, సంఘటనకు సంబంధించి పరిస్థితి కూడా అంతే! హాత్రస్ లో గత ఏడాది ధూళి బాబా కార్యక్రమంలో జరిగిన తొక్కేసలాటలో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఎంతోమంది గాయపడ్డారు.

నిజం మాయం చేసే కుట్ర!

ఈ సంఘటనకు సంబంధించి కూడా ఇంస్టాగ్రామ్‌లలో వాస్తవాలు కనిపించాయి. సోషల్ మీడియాలో చాలావరకు ప్రజలు తామే జర్నలిస్టులు గా మారి వీడియో తీసి పెట్టేస్తున్నారు. ఆ స్వేచ్ఛ ను సైతం హరించే ప్రయత్నం జరుగుతున్నట్టు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. ఇటీవల ఢిల్లీ రైల్వేస్టేషన్లో జరిగినటువంటి తొక్కిసలాట సంఘటనకు సంబంధించి రైల్వే అధికారులు పలు ఛానళ్లకు సోషల్ మీడియాలకు సంబంధించి వచ్చిన వీడియోలను తొలగించాలని నోటీసులు జారీ చేయడం జరిగింది. ట్విట్టర్ కు ఈ నోటీసులు జారీ చేశారు.ఆ లింకును తొలగించాలని పేర్కొన్నారు. ఇందులో మొత్తం 285 వీడియోలను తొలగించాలని పేర్కొనడం జరిగింది.

సర్కార్ వాదన కోసం!

సర్కార్ వాదన మాత్రమే ఏదైనా సంఘటన జరిగినప్పుడు వినిపించే విధంగా మిగతా ప్రజల వాదనను, గ్రౌండ్ రియాల్టీని కూడా మాయం చేసే కుట్రకాకుంటే మరొకటి ఎలా అవుతుంది? ఆరోజు ఢిల్లీ రైల్వేస్టేషన్లో జరిగిన సంఘటనకు సంబంధించి చాలా మంది ప్రజల నుంచి వీడియోలను తీసి ఇంస్టాగ్రామ్‌లో పెట్టడం జరిగింది. వాటిని తొలగించాలని నోటీసులు ఇచ్చారు. ఒకరకంగా ప్రజల నుంచి వారి హక్కును లాక్కున్నట్లే అవుతుంది. దుర్ఘటనలకు సంబంధించి సమాచారం వెళ్లడం లో కాస్త అటు ఇటు అయినా అది లా అండ్ ఆర్డర్ సమస్య అవుతుందనేది రైల్వే వారి వాదన, వ్యవస్థకు భంగం కలిగించే విధంగా వీడియోలో ఉండరాదని వారు పేర్కొంటున్నారు. ఇందులోనిజం కొంత ఉన్నప్పటికీ ఆపేరు మీద నిజాన్ని ధ్వంసం చేసే పని ఏమిటి?

రాహుల్ గాంధీ పాత్రికేయం!

నిజానికి చాలా కాలంగా విపక్ష నాయకుడు కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ప్రజల్లో తిరుగుతూ వారి సమస్యలను వీడియోలుగా తీసి ఇంస్టాగ్రామ్ లో పెడుతున్న విషయం విధితమే! అయన పాత్రికేయుడు పాత్ర కూడా పోషిస్తున్నారు.చాలావరకు ప్రజాప్రతినిధులు ప్రజల పక్షంలో నిలబడ్డ వారు సైతం వారిని పూర్తిగా ప్రధాన మీడియా బ్యాన్ చేసినట్టు, చూపని కారణంగా వారే స్వయంగా వారు ఎక్కడెక్కడ ఏం మాట్లాడుతున్నారు, ఏం చేస్తున్నారు, వీడియో తీసి మరి పెట్టడం జరుగుతుంది. ఇందులో ప్రజల సమస్యలు ఉంటున్నాయి.ప్రజలు ప్రభు త్వం మీద విమర్శలు కూడా చేస్తున్నారు.దీనివల్ల నిజానికి చాలా కాలంగా ప్రధాన మీడియా అంతా ప్రభుత్వ ఒడిలో మీడియా గా మారిపోయిన నేపథ్యంలో, అసలు ప్రజలకు కావలసిన వార్తలే లేకుండా ఉంటున్నటు వంటి సందర్భాలలో సోషల్ మీడియా 'ఇంస్టాగ్రామ్' ఇప్పుడు కాస్త గ్రౌండ్ రియాల్టీని తెలుసుకోవడానికి, తెలపడానికి, ఉపయోగపడుతుంది అంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు ఇలాంటి వీడియోలను "ఫేక్" గా ప్రచారం చేస్తూ వాటిపై నోటీసులు ఎఫ్ఐఆర్లు జారీ చేసి కట్టడి చేయడానికి కేంద్రం మరో కుట్ర కు తెర లేపింది. అనడానికి ఢిల్లీ రైల్వే స్టేషన్ లో జరిగిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని అందుకు సంబంధించిన వీడియోలను తొలగించాలని నోటీసులు జారీ చేయడం, ఎఫ్ఐఆర్లు బుక్ చేయడం, వేధించడం, జరుగుతుంది, అనడానికి ఏమాత్రం వెనకాడాల్సిన పనిలేదు.

కొందరు మాయం కావచ్చు!

కొందరు నిజాయితీ గా పని చేసే పాత్రికేయులు మాయం కావచ్చు, కొందరు జైల్లో ఉండవచ్చు, కొన్ని చానల్స్ బంద్ కావచ్చు, ఇదంతా చూస్తూ,ఇప్పటికైనా మనం నిత్యం ఎలాంటి సమాచారం లేక చీకట్లోనే ఉండి పోదాం, అనుకుంటే ఉండిపోవచ్చు! కానీ వెలుగు కావాలన్నప్పుడు, తప్పనిసరిగా నిజం తెలుసుకోవాలన్నప్పుడు, ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా గొంతుఎత్తాల్సిన అవసరం ఉంది.

గొంతు ఎత్తాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ రోజు కాకుంటే రేపు సాధ్యం కాదు !

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

సాహిత్యపు "జ్ఞాపకాల పొరల్లో స్మృతి కవిత్వం"



తెలుగు సాహిత్యంలో ప్రముఖ కవులు రచయితలు కళాకారులు నటులు శాస్త్రవేత్తలు రాజకీయలు ప్రజా పోరాట యోధులను సాహిత్యాన్ని గుర్తు చేస్తూ,రచయిత ఆకుల రఘురామయ్య రచించిన "జ్ఞాపకాల పొరల్లో స్మృతి కవిత్వం" అనే కవిత, స్మృతుల సాంస్కృతిక-ఐతిహాసిక పొరలను తెలుగు సాహిత్యని సందర్భోచితంగా అన్వేషించారు. ఈ కవితలో, తాతయ్య-నాయనమ్మల స్మృతులు, శాస్త్ర-సాంకేతిక వారసత్వం, మరియు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కవిత్వంతో సాహితీ ప్రవాహాన్ని కొనసాగింప చేశారు కవి రఘురామయ్య. తెలుగు భాషా సాహిత్యాన్ని కాపాడిన పూర్వీకుల ప్రయత్నాలు. శాస్త్రీయ ప్రగతితో పాటు, సంస్కృతి యొక్క మూలాలు (జానపద కథలు, స

తండ్రి ప్రాణం తీసిన మద్యం చిచ్చు

- విసుగు చెంది తండ్రిని కత్తితో పొడిచంపిన కొడుకు

కాప్రా ఫిబ్రవరి 24 (జనం సాక్షి) : నిత్యం మద్యం సేవించి కుటంబ సభ్యులను మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురుచేస్తున్న కన్న తండ్రిని కొడుకు నడి రోడ్డుపై పోడిచి చంపింన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేసన్ వరిదిలో చోటు చేసుకుంది. పోలీసులు ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి జిల్లా వెన్నంపల్లి గ్రామానికి చెందిన అరెల్లి మొగిలి(45) భార్య లావణ్యతో కలసి గత నాలుగు సంవత్సరాల క్రితం ఉపాది కోసం హైదరాబాద్ లాలాపేట్ ఇందిరనగర్ కాలనీలో తన కొడుకు సాయికుమార్(25), కుతురు శ్రావనితో కలసి నివాసముంటున్నాడు. మోగిలి, సాయికుమార్ తండ్రి కొడుకులు లాలా పేట్లోని శివశక్తి ప్యాకర్స్ మువర్స్ పని చేస్తున్నారు. కాగ ఇటీవల మోగిలి నిత్యం మద్యం సేవించి ప్యాకాట అడేందుకు డబ్బులు ఇవ్వాలని కుటుంబ సభ్యులను రోజు వేదిస్తున్నాడు. శనివారం ఉదయమే మద్యం సేవించి తనకు డబ్బులు ఇవ్వాలని కొడుకు భార్య బిడ్డలతో గొడవ పెట్టుకున్నాడు. అరెల్లి మొగిలి మద్యాహ్నం రెండు గంటల సమాయంలో లాలాపేట్లో బస్సు ఎక్కి ఇసిఐఎల్లో దిగాడు. మానసికంగా విసుగు చెందిన మొగిలి కొడుకు సాయికుమార్ ఎలాగైన తన తండ్రి ఇబ్బందుల నుంచి కుటుంబాని కాపాడుకోవాలని తనతో పాటు ఇంట్లో నుంచి తీసుకువచ్చిన కత్తితో దీచక్రవాహనంలో తండ్రిని వెంబడించాడు. ఈసిఐఎల్ బస్టాండ్ లో బస్సు దిగి రోడ్డుపైకి వచ్చిన మొగిలిని పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో కొడుకు సాయికుమార్ వెంట తెచ్చుకున్న కత్తితో కడుపులో చాతీపై 15 పోట్లు పొడిచాడు. సమచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని కత్తిపోట్లతో వడిఉన్న మొగిలిని పక్కనే ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కోడుకు సాయికుమార్ ను అదుపులోకి తీసుకుని కుషాయిగూడ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఆసుపత్రిలో పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయడని తెలిపారు. విషయం తెలుసుకున్న మల్కాజిగిరి డిసీపి పద్మాజ, కుషాయిగూడ ఏసిపి మహేష్ కుమార్ గౌడ్, సిఐ భాస్కర్ రెడ్డి సంఘటన స్థలంకు వెల్లి పరిశీలించారు. మొగిలి తమ్ముడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

మార్చి 20న భూటాన్‌లో
అంతర్జాతీయ సంతోష సంబరం!

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

బౌద్ధం శాంతి సందేశాన్నిచ్చే సంప్రదాయం మాత్రమే కాదు. మూఢనమ్మకాలను, యజ్ఞయాగాదుల విధ్వంస సంస్కృతినీ మాత్రమే ప్రతిఘటించలేదు. సమాజంలో, కుటుంబంలో, మనిషిలో అన్ని రకాల ప్రగతి సూచికలతో పాటు మనిషి సంతోషంగా ఉండే ఒక సమగ్రమైన జీవన విధానాన్ని సమత, మమత, కరుణ భావజాలాన్ని మనిషి, మనిషికి అందించింది. చదువు, ఉపాధి, ఇల్లు ఇతర మౌలిక సదుపాయాలను మాత్రమే మానవ అభివృద్ధి సూచికలుగా చూస్తున్నాం. 2012 నాటికి ఇదే ప్రపంచ ప్రామాణిక సూత్రం. కానీ బౌద్ధాన్ని తన జీవన విధానంగా, మహత్తర, మార్గదర్శన శక్తిగా భావిస్తున్న భూటాన్ దేశం ప్రపంచానికి ఒక కొత్త ఆలోచనను అది బౌద్ధం అందించిన స్ఫూర్తిని పరిచయం చేసింది. 1970 ప్రాంతం నుంచి భూటాన్ దేశం ఐక్యరాజ్యసమితిలో మానవాభివృద్ధి సూచికలో కొన్ని తీర్పులు చేయాలని వాదించింది. కానీ అది 2012 నాటి వరకు సఫలం కాలేదు. 2012 లో ఐక్యరాజ్యసమితి భూటాన్ దేశం అభిప్రాయాన్ని ప్రపంచం ఆలోచనగా స్వీకరించింది. దానితో మానవ అభివృద్ధి సూచికలలో హ్యాపీనెస్ (సంతోషం) అనే అంశాన్ని చేర్చింది. ప్రస్తుతం ప్రపంచం ప్రగతిని కొలవడానికి అనుసరిస్తున్న అన్ని ప్రామాణికాలతో పాటు మనిషి సంతోషంగా ఉన్నాడా లేదా అనేది ఒక ప్రామాణికం. అది మానవ అభివృద్ధి నూతన సూచిక. అందువల్ల బౌద్ధం గతం, వర్తమానం మాత్రమే కాదు అది భవిష్యత్ కూడా. ఏడు లక్షల జనాభా కలిగిన ఒక చిన్న బౌద్ధ దేశం 700 కోట్ల ప్రపంచానికి ఒక గొప్ప దర్శనికతను చూపింది. అందువల్ల ఆదేశం ఎంతైనా అభినందనీయం, ఆ దేశ ప్రజలు, ప్రభుత్వం, ఆ దేశరాజును స్వయంగా కలిసి మన సంతోషాన్ని వ్యక్తం చేయడం ప్రతి బౌద్ధుని కర్తవ్యం. అందుకే మొదటిసారిగా భూటాన్ లోనే 20 మార్చి 2025న ఒక సమావేశం నిర్వహించి ఆ వేదిక సాక్షిగా మన అభినందనలు, సంతోషాన్ని తెలియజేద్దాం. ప్రకృతి ప్రేమికులకు, పర్యాటకులకు భూటాన్ ఒక అద్భుతమైన లోకం అది మరో లోకం. భూటాన్ అంటేనే అర్థం భూ ఉతన్. భూ ఉపరితలం పైనా ఉన్న భూమి. దానినే మనం సర్వసాధారణంగా భావించే స్వర్గంగా భావించాలి. మనం భూటాన్ సందర్శించడం అంటే భూటాన్ దేశానికి మనం మద్దతు పలకడం, రెండవది జీవితంలో ఒకసారైనా చూడాల్సిన భూటాన్, సందర్శించడం, అక్కడి కొండలు, అడవులు, నదులు, బౌద్ధ ఆరామాలు, పక్షుల కిలకిలలు అన్ని మనతో మాట్లాడుతున్నట్టు అనిపిస్తుంది. అంతేకాకుండా అక్కడ ప్రజలు చాలా ప్రేమా స్వభావులు వారిని చూసిన తర్వాత మనలో మనమే తర్పించుకునేంత మార్పు వస్తుంది. అందువల్ల ప్రతి బౌద్ధుడు, ప్రకృతి ప్రేమికుడు, సామాజిక పరిశోధకులు అందరం అక్కడ కలుద్దాం. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ ఆఫ్ బుద్ధిష్ట్ టూర్ ఆపరేటర్ (ఏబిటిఓ), బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బి ఎస్ ఐ), భూటాన్ లోని నొర్బులింగ్ రిగ్టర్ కాలేజీలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : ఎస్-ఎల్‌బిసి టన్నెల్‌లో ఇద్దరి ఇంజనీర్‌లతో సహా 8మంది కార్మికులు చిక్కుకున్నారని, టన్నెల్ ముందుభాగంలో 3 కిలోమీటర్లు పై కప్పు కూలిపోవడంతో వారు లోపల చిక్కుకుపోయారని, వారిని కాపాడాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. 1983 నుండి సొరంగ మార్గాన్ని నిర్మాణం చేస్తున్నారని, ప్రభుత్వాలు మారినా సొరంగం పనిమాత్రం పూర్తి కాలేదని తెలిపారు. మొత్తం 42 కిలోమీటర్ల టన్నెల్‌లో 33 కిలోమీటర్లు పూర్తయ్యాయని, ఇంకా 9 కిలోమీటర్లు పూర్తి కావాలని, ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండానే టన్నెల్ పనులు ప్రారంభించారని, ఇప్పుడు ప్రమాదం జరిగిన తర్వాత రిస్క్ సిబ్బందిని ఉత్తరాఖండ్ నుంచి పిలవాలని ఆదేశించడం మనలోపాన్ని ఎత్తిచూపుతున్నదని తెలిపారు. నూతన టెక్నాలజీ వచ్చినప్పటికీ దానికి అందుబాటులో పెట్టుకో కపోవడం, ప్రకృతిపై భారం వేసి పనిచేయడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాద నివారణకు ముందుగానే పైకప్పులు కూలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పైకప్పులు స్టీలు, సిమెంట్‌తో కూలకుండా చేయాలని, అలాగే టన్నెల్‌లో ముందుకు వెళుతున్న కొలది పైకప్పును కూలకుండా జాగ్రత్త పడుతూ వెళ్లాలని సూచించారు. కాంట్రాక్టుర్లు లాభాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండా నిర్మాణాలు గావిస్తున్నారన్నారని, ఇలాంటి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని, కూలిన ప్రాంతంనుండి పైపుల ద్వారాగాలిని పంపించి వారిని బ్రతికించడానికి ప్రయత్నించాలని కోరారు. వెంటనే కూలిన మట్టిపెళ్లలను తొలగించి వారి ప్రాణాలను కాపాడాలని, అందుకు సత్వర చర్యలు సాంకేతికంగా చేపట్టాలని, టన్నెల్ పూర్తి అయ్యేవరకు రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నరేందర్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించాలి

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించాలని ఇక్కడ మెజారిటీ ఎక్కువ తేవాలని అందరం కలిసి మా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధానత్య ఓటు వేసి గెలిపించండి అని, 24 వ తేది సాయంత్రం 4 గంటలకు ఎస్ ఆర్ ఆర్ కాలేజి గ్రౌండ్ లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రులుగా నేను, శ్రీధర్ బాబు ఈ సభలో పాల్గొంటామన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఎలాంటి కార్యక్రమాలు చేపట్టమో ముఖ్యమంత్రి చెప్తారని పట్టభద్రులు ఆలోచన చేయాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. మేము 8 మంది ఎమ్మెల్యేలం జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు మా బాధ్యత గా తీసుకుపోతున్నామని, సిరిసిల్ల లో వాళ్ళు పెండింగ్ పెట్టిన బకాయిలు తీర్చడంతో పాటు అక్కడ వారికి ఉపాధి కల్పించామని, మహిళా సంఘాలకు ఇచ్చే చీరల ఆర్డర్ ఇచ్చామని వారికి అండగా నిలబడ్డమన్నారు. వేములవాడ లో ఆలయ అభివృద్ధి, నిత్యన్నదాన సత్రం ముఖ్యమంత్రి నిధులు కేటాయించి శంకు స్థాపన చేశారు. గత ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి ఇవ్వలేదని మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్య రావణ కాస్టగా మారితే ఆ గ్రామ అల్లుడిని అని చెప్పుకునే ముఖ్యమంత్రి మీరు ఏం చేశారు. మా ప్రభుత్వం బాధితులకు 4600 ఇండ్లు సంక్షన్ చేసిందన్నారు. శాతవాహన యూనివర్సిటీ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏర్పడిందని కాలేజి అభివృద్ధి అనేక రకాలుగా కృషి చేశామని యూనివర్సిటీ కి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ రాబోతుందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో కొండగట్టు ఆలయం, నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తి కాబోతుందని, హుస్నాబాద్ లో గౌరవెల్లి గండి పల్లె ప్రాజెక్ట్ పూర్తి కాబోతుందని, మానకొండూరు లో ఐటీ పార్క్ కవ్వంపల్లి ఆధ్వర్యంలో అభివృద్ధి, హుజురాబాద్ నియోజకవర్గంలో, కరీంనగర్ అభివృద్ధి పై ఐక్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఉత్తర తెలంగాణ లోనీ ప్రతి జిల్లాలో మేము 50 శాతం ఉన్నామని, మొదటి ఓటు తో గెలవాలనే ప్రయత్నం కొనసాగిస్తున్నామని ఆదివారం , సోమవారం లలో క్షేత్ర స్థాయిలో ఓటరును కలవాలని, రైతులు, విద్యార్థుల పక్షాన అనేక రకాలుగా అందరం కలిసి శ్రమ పడుతున్నామన్నారు. శాసన సభ్యులం, పోటీ చేసిన నాయకులం అందరం కలిసి విజ్ఞప్తి చేస్తున్నామని పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, 24 వ తేది ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజి లో జరిగే పట్టభద్రుల సమావేశానికి పట్టభద్రులు రావాలని ప్రతి ఒక్కరు పాల్గొనాలని, బీసీల్లో కూడా ముస్లింలు ఉన్నారని, బీసీ ల జనాభా 56 శాతం అని ఈరోజు తీసుకున్న నిర్ణయం బలహీన వర్గాల్లో మార్పు తీసుకురాబోతుందని, బీసీ మంత్రిగా తెలంగాణ కులసర్వే లో సిఎస్ ఆధ్వర్యంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో లక్ష మంది ఉద్యోగులతో సర్వే జరిగిందని, కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు నిలువుటద్దం

- జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ
- 56 వేల ఉద్యోగాలు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే : జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22 (జనం సాక్షి): ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు నిలువుటద్దం... యువజన కాంగ్రెస్ నాయకులు బాధ్యత తీసుకొని విద్యావంతుడైన నరేంద్ర రెడ్డిని గెలిపించుకొని జిల్లాలో ఆయన సేవలు వినియోగించుకోవాలని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి, అటవీ పర్యావరణ దేవదాయ శాఖా మాత్యులు కొండా సురేఖ అన్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహక సమావేశం మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్లో మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి, అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ 42 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఆరు పార్లమెంటు స్థానాల్లో మూడున్నర లక్షల పైచిలుకోట్లు ఎమ్మెల్సీ అభ్యర్థికి ఉన్నాయన్నారు. బిజెపి ఎంపీ ఉన్నాడు... కానీ కాంగ్రెస్ పార్టీ కి ఎమ్మెల్యే రోహిత్ రావు, దామోదర్ రాజనర్సింహ ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలిపించాలన్నారు. మెదక్ జిల్లాలో ఎక్కువ ప్రాధాన్య తేవాల్సిన అవసరం ఉందన్నారు. అభ్యర్థికి ఓటు వేసే ముందు ఆలోచించాలన్నారు. వేసిన ఓటుకు సార్థకత ఉందా? లేదా..? అని ఆలోచించి ఓటు వేయాలని, పట్టభద్రులకు చెప్పాల్సిన అవసరం లేదు వాళ్లకు ఆలోచించి ఓటు వేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ 14 నెలల కాంగ్రెస్ పాలనలో హామీలను నెరవేరుస్తు పట్టభద్రుల ఎన్నికలకు వచ్చామన్నారు. 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడైన నరేందర్ రెడ్డిని ఓటు వేసి గెలిపించాలన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ గత పాలకులు దోచుకుని దాచుకున్నారన్నారు. గెలిచి 14 నెలల్లో బ్రహ్మాండంగా మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చేశామన్నారు. మాటలలో కాదు చేతులలో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, నర్సాపూర్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీలు ఆవుల రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ చౌదరి, చౌదరి సుప్రభాత్రావు, బొజ్జ పవన్, జీవన్ రావు, గోవింద నాయక్, సత్యనారాయణ, అరుణాతి వెంకటరమణ, ఉప్పల రాజేష్, దీపక్ జాన్సన్, రాజిరెడ్డి, రమణ, పల్లె రామచంద్ర గౌడ్, సరాఫ్ యాదగిరి, ఆంజనేయులు గౌడ్, రమేష్ రెడ్డి, మల్లేశం గౌడ్, ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పరశురాం గౌడ్, ప్రభాకర్ రెడ్డి, భవాని, ఆంక్ష రెడ్డి, బట్టి సులోచన తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతాధికారి ఇంట్లో ముగ్గురు మృతి

తిరువనంతపురం, ఫిబ్రవరి22 (జనంసాక్షి) : కేంద్ర ప్రభుత్వంలో ఉన్నతహోదాలో ఉన్న ఓ అధికారి ఇంట్లో మరణాలు మిస్టరీగా మారాయి. ఆయనతో పాటు తల్లి, సోదరి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కేరళలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. మనీశ్ విజయ్ కొచ్చిలో సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆఫీసుకు నాలుగు రోజులు సెలవులు పెట్టారు. అవి పూర్తయిన తర్వాత కూడా ఆయన తిరిగి విధుల్లోకి రాలేదు. దాంతో మనీశ్‌ను కలిసేందుకు స్నేహితులు ఎర్నాకుళం జిల్లాలోని అతని క్వార్టర్స్‌కు వెళ్లి చూశారు. కానీ అక్కడికి వెళ్లగానే దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి తలుపులు తీయగా మనీశ్ ఒక గదిలో, ఆయన సోదరి షాలిని మరో గదిలో ఉరికి వేలాడుతూ కనిపించారు. వారి తల్లి వేరే గదిలో మంచంపై నిర్జీవంగా కనిపించింది. ఆ మృతదేహాన్ని తెల్లని వస్త్రంలో చుట్టి పూలు చల్లినట్లుగా ఉంది. పక్కనే వీరు ముగ్గురూ దిగిన ఫొటో ఉంది. దీంతో ఈ ఘటన అనుమానాలకు దారితీసింది. ఆమె ముందే చనిపోయి ఉండొచ్చని, లేకపోతే ముందే చంపేసి, వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే వారు మృతి చెందినట్లు కొచ్చి పోలీస్ కమిషనర్ మీడియాకు వెల్లడించారు. ఫొరెన్సిక్ పరీక్ష తర్వాత ఈ మరణాలకు గల కారణాలు తెలుస్తాయన్నారు. అలాగే ఒక గదిలో డైరీని గుర్తించారు. విదేశాల్లో ఉన్న సోదరికి తమ మరణం గురించి సమాచారం ఇవ్వాలని, ఇంట్లో ఉన్న అన్ని పత్రాలను ఆమెకు అందించాలని కేరళ పోలీసులను ఉద్దేశించి అందులో పేర్కొన్నట్లు సమాచారం. దీంతో వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారన్న అనుమానాలు బలపడుతున్నాయి.

పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఢీకొని వృద్ధునికి గాయాలు

తొర్రూరు టౌన్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో దుబ్బతండ సమీపాన చీకటాయపాలెం పోయే సెంటర్లో రాయపర్తి మండల కేంద్రానికి చెందిన పోలీసు పెట్రోలింగ్ వాహనం ఢీకొని వృద్ధునికి గాయాలు. గాయాలైన వ్యక్తి చీకటాయపాలెం చెందిన బద్ది నాగయ్య 60 సంవత్సరాల వయసు గా తెలుస్తుంది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి..

వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : దివ్యాంగులకు ప్రతినెల నాల్గవ శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో అందించే దరఖాస్తులను అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కోరారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి వినతులు స్వీకరించి సంభందిత అధికారులకు మానవతా దృక్పథంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో దివ్యాంగులు, వయోవృద్ధుల నుండి వినతులు స్వీకరించిన (13) దరకాస్తుల్లో. డిఎస్పిడిఓ కు సంబందించి 7, జిల్లా సంక్షేమ శాఖ 5, జిల్లా పరిషత్తు కు సంబంధించిన 01 ఉన్నాయి. ఈ గ్రీవెన్స్ లో డిఆర్డీఓ కౌసల్యాదేవి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు, వయోవృద్ధుల తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి రంజాన్ పండుగ ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

- వరంగల్ బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : మహా శివరాత్రి పవిత్ర రంజాన్ పండుగల ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మహా శివరాత్రి రంజాన్ పండుగల నేపథ్యం లో చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులతో నిర్వహించిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భం గా బల్దియా పరిధి వరంగల్ నగర పరిధి లో 30 ఆలయాలు హన్మకొండ పరిధి లో 45 ఆలయాల్లో ఎలక్ట్రికల్ విభాగ అధికారులు లైటింగ్ ఏర్పాట్లు శానిటేషన్ అధికారులు ఆలయ ఆవరణలు పరిశుభ్రం గా ఉంచడం తో పాటు డస్ట్ బిన్ ల ఏర్పాటు ఉండాలని భక్తుల సౌకర్యార్థం మంచి నీటి ఏర్పాట్లు చేయాలని అంతే కాకుండా ఆలయ పరిసరాలలో ఫాగింగ్ చేయించాలని రంజాన్ పవిత్ర ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగే అవకాశం ఉన్నందున వరంగల్ పరిధి లో 55 మసీదుల్లో హన్మకొండ పరిధి లో 55 మసీదుల్లో ఎలక్ట్రికల్ విభాగం వారు సీరియల్ బల్బు లతో అందం గా అలంకరించాలని జిల్లా కలెక్టర్ సూచించినట్లు వక్ఫ్ బోర్డు నుండి తగు ఏర్పాట్లు చేసేలా చూడాని మసీదుల్లో శానిటేషన్ తో పాటు ఫాగింగ్ చేపట్టేలా చూడాలని షబ్ -ఏ-బరాత్ పండుగ సందర్భం గా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భం గా కమిషనర్ అధికారులకు సూచించారు.

వేసవి కాలం నేపథ్యం లో నీటిసరఫరా తీరు పై సమీక్ష

వేసవి కాలం నేపథ్యం లో బల్దియా వ్యాప్తం గా నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్నారు. నగర వ్యాప్తం గా ఉన్న ఫిల్టర్ బెడ్ లలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి కే యు సి ఫిల్టర్ బెడ్ ల యందు పంపు సెట్లు ఏర్పాటు చేయాలని నీటి సరఫరా తీరు పై వర్క్ ఇన్స్పెక్టర్ లు ఏ ఈ లు క్షేత్ర స్థాయి లో రెగ్యులర్ గా పర్యవేక్షణ జరపాలని తక్షణ అవసరాలకోసం రోజు వారీ లేబర్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేసవి కాలం నేపథ్యం లో నగర అవసరాలకు సరిపడే నీటి నిల్వలు ధర్మసాగర్ లో అందుబాటు లో ఉన్నాయని నీటి సరఫరా లో ఏమైనా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెం: 9701999645, 7207908583 వాట్స్ ఆప్ నం:9701999676 లలో సంప్రదించాలని కమిషనర్ నగర వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర బయాలజిస్ట్ మాధవరెడ్డి ఎంహెచ్ఓ డా. రాజేష్ ఈ ఈ లు మహేందర్ శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈ లు రంగారావు రాజ్ కుమార్ రవి కిరణ్ సానిటరీ సూపర్వైజర్లు భాస్కర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
23 ఫిబ్రవరి 2025

నకిలీ సర్టిఫికేట్స్‌తో చలామణి అవుతున్న ప్రభుత్వ ఉద్యోగి అరెస్ట్

- నకిలీ సర్టిఫికెట్స్ స్వాధీనం చేసుకున్న పట్టణ సిఐ, ఎస్ఐ

గద్వాల్ రూరల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోనీ గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశంలో వ్యవసాయ శాఖలో చలామణి అవుతున్న వ్యక్తిని అరెస్టు చేసి విచారణ చేపట్టి సర్టిఫికెట్‌లను స్వాధీనం చేసుకున్న గద్వాల సీఐ.శ్రీను, ఎస్ఐ కళ్యాణరావు గద్వాల్ నకిలీ సర్టిఫికెట్స్‌ను ఉపయోగించి వ్యవసాయశాఖలో ఐదు సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించిన కట్రావత్ నరేష్,నకిలీ సర్టిఫికెట్స్ను పొందడానికి సహకరించిన పెరుమల నాగరాజు ను అరెస్ట్ చేశారు. వ్యవసాయశాఖలో కాట్రవత్ నరేష్ తండ్రి కె.లాల్య డిప్లొమా చదువకుండా నకిలీ డిగ్రి సర్టిఫికేట్స్ పొంది వాటి ద్వారా ఏఈఓ గ్రేడ్ 2గా సెలక్షన్ అయి,పెంచికలపాడు గ్రామమునా ఒక సంవత్సరం,మల్దకల్ మండలములో ఒక సంవత్సరం డ్యూటీ చేసి డిప్యుటేషన్ పై 2019 మార్చి నెలలో లింగాల మండలము కోమటి కుంట గ్రామానికి బదిలీపై వెళ్లాడు,ఇంటలిజెన్స్ డిపార్టుమెంటు వారు తమ విచారణలో సదరు కాట్రవత్ నరేష్ ఏఈఓ గ్రేడ్ తాను డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ ను గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజి గాజీపూర్,ఉత్తర ప్రదేశ్ నందు చదివి పాస్ అయినట్లు సమర్పించిన డిప్లొమా సర్టిఫికేట్ నకిలీది అని తేలింది,ఆ కాలేజీలో డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లేదని కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, తెలంగాణా తెలిపినట్లు సదరు కాట్రవత్ నరేష్ నకిలీ సర్టిఫికేట్ సమర్పించి ఉద్యోగములో చేరి ప్రభుత్వమును మోసము చేసి జీతము తీసుకున్నాడు.విషయం బయటపడడంతో నరేష్ జాబుకు రాజీనామా చేసినాడు.ఈ విషయం పై సిహెచ్. సంగీత లక్ష్మీ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ నందు తేదీ 15.03.2024 ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టి, నరేష్ డబ్బులు చెల్లించి డిప్లొమా చదివినట్లు నకిలీ సర్టిఫికేట్స్ పొంది వాటి ద్వారా ఉద్యోగాలు పొందినారాని కొంత మంది వాటి ద్వారా ఎగ్జామ్స్ వ్రాసినారని నేరస్తులు అయిన నరేష్ ను పిజెపి క్యాంప్ గద్వాల దగ్గర నాగరాజును అతని గ్రామంలో అదుపులోకి తీసుకొని వారి నుండి నకిలీ అగ్రికల్చర్ డిప్లమా సర్టిఫికెట్స్ లను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు వెల్లడించిన గద్వాల్ డి.ఎస్పీ వై. మోగిలయ్య తెలిపారు.

కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మౌలిక వసతులు కల్పించండి

సిర్గాపూర్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : సిర్గాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు మౌలిక అవస్థలు కల్పించాలని బి ఆర్ ఎస్ నాయకురాలు శ్రేయా రెడ్డి అన్నారు. శనివారం కేజీబీవీ పాఠశాలను మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. అలాగే నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

విద్యుత్ ఏఈని నిలదీసిన రైతులు

ఝరాసంగం, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : ట్రాన్స్‌ఫార్మర్ కాలి వారం రోజుల గడుస్తున్నా పట్టించుకోరా..? అంటూ మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామ రైతులు శనివారం ఝరాసంగం విద్యుత్ ఏఈని రైతులు నిలదీశారు.మొదట సబ్ స్టేషన్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు. తాము సాగు చేసిన మొక్కజొన్న, ఆలుగడ్డ పంటలు ఎండిపోతుండగా ప్రైవేటు వెంచర్ యాజమాన్యం కోసం విద్యుత్ సరఫరాను నిలిపివేశారని రైతులు మల్లికార్జున్ పాటిల్, మాణిక్ రావు, శివన్న, పాండు, లాలన్న, సంతోరెడ్డిలు వాపోయారు. విద్యుత్ సమస్య వల్ల తము సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని పలుమార్లు తెలిపిన సంబంధిత ఏఈ పెడచెవిన పెడుతున్నారు. ఎప్పుడూ చూసిన విధులకు హాజరు కాదన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారి పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కరించకపోతే జిల్లా స్థాయిలో ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

ఇందారపు సాత్విక్‌కు అంతర్జాతీయ బహుమతి

మల్హార్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు రవి కుమార్ - లావణ్య దంపతుల కుమారుడు ఇందారపు సాత్విక్‌కు అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సొసైటీ వారు నిర్వహించిన ఉపన్యాస పోటీలో ప్రోత్సాహక బహుమతి రూ 10000/- వేలు నగదును సాధించారు. మంథని మండలంలోని సూరయపల్లి గ్రామంలో ఉన్న మేరీ ఇంగ్లిష్ మీడియా ట్రిక్స్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సాత్విక్ గత సంవత్సరం రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలో పాల్గొని తృతీయ బహుమతిని సాధించారు. ప్రోత్సాహక బహుమతి సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులలో ప్రతిభను గుర్తించి వారికి ఇటువంటి పోటీలలో పాల్గొనేందుకు కృషి చేసినందుకు పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆటోమేటిక్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్ తయారీలో ఇంజనీర్ల పాత్ర కీలకం

- ఈ ఎలక్ట్రికల్ అన్వెహికల్స్ రంగాలలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు
- మారుతి సుజుకి సిటిఓ సివి రామన్

నర్సాపూర్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : ప్రస్తుత ఆటోమేటిక్ ఈ ఎలక్ట్రికల్స్ వెహికల్స్ తయారీ రంగాలలో ఇంజనీర్స్ పాత్ర కీలకమని మారుతి సుజుకి చీఫ్ టెక్నికల్ ఆఫీసర్, బాహుసే ఇండియా అధ్యక్షులు సివి రామన్ అన్నారు. నర్సాపూర్ బి.వి.ఆర్.ఐ.టి కళాశాలలో కొనసాగుతున్న ఈ బహ సే ఇండియా పోటీలు మూడవ రోజున స్టాటిక్ అండ్ డైనమిక్ ఈవెంట్స్ సదస్సుకు ముఖ్య అతిథిగా మారుతి సుజుకి సిటిఓ సివి రామన్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జట్ల విద్యార్థులను పూర్వ విద్యార్థుల కమిటీలను సాంకేతిక బృందాలను న్యాయమూర్తులను కలసి ఈవెంట్ గురించి వాటి ప్రాముఖ్యతను ఎలక్ట్రికల్ ఆటోమెటిక్ రంగాలలో ఉద్యోగ అవకాశాలను ప్రస్తుతం ఆటోమేటిక్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ గురించి తన అనుభవాలను విద్యార్థులతో కలిసి వారి అనుభవాలను పంచుకోని విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా ఆటోమెటిక్ ఈ ఎలక్ట్రికల్ వెహికల్స్ రంగాలలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు మెకానికల్ ఎలక్ట్రికల్ ఎన్నాల్యూమినేషన్ పద్ధతులను పరిశీలించి పలు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ బాహ సే ఇండియా 2025 మూడవరోజు విద్యార్థులు ముందుకు సాగడం వల్ల ఉత్తేజ పరమైన పరిణామాలు జరిగాయి ఇంజనీరింగ్ యొక్క పనితీరు మరియు పరిమితులు ఈవెంట్ యొక్క సాంకేతిక సవాల నుండి అధిక అంచనాలతో పోటీ జట్లలో అత్యుత్తమ ప్రదర్శనను అందించడం విద్యార్థులు ఖచ్చితమైన పనితీరును ప్రదర్శించడం యాక్సిడెంట్ యుక్తి స్టైడ్ ఫుల్ సస్పెన్షన్ అండ్ ట్రాక్షన్ వంటి కీలకమైన పరీక్షలు నిర్వహించబడ్డాయి అన్నారు ఈ కార్యక్రమంలో విష్ణు విద్యా సంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ ప్రిన్సిపాల్ సంజయ్ దుబే డీజీఎం కాంతారావు మేనేజర్ బాపిరాజ్ ఏవో సురేష్ ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థినిలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలం ఐదేళ్లు పొడిగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలాన్ని ఐదేళ్లు పొడిగించింది. దీంతో 2030 జనవరి వరకు ఈ పదవిలో ఉండనున్నారు. తెలంగాణ, ఈ పొడిగింపు భారత్ - కజకిస్తాన్ సంబంధాల బలోపేతంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా వచ్చింది. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడి తదితర రంగాల్లో ఆయన రెండు దేశాల మధ్య పరస్పర సహకారం, ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారు. తనపై ఉంచిన నమ్మకానికి కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖకు, భారత్‌లోని కజకిస్తాన్ రాయబారి నుర్లాన్ జల్గస్బాయేవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, అక్కడి ఆర్పీలతో,ఉపాధ్యాయులతో మమేకమై తరగతి మాదిరిబోధన నిషితంగా తెలుసుకున్నారు. కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ తీరు తెన్నులను గమనించి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అకాడమిక్ లీడర్షిప్ తీసుకోవాలని విద్యార్థుల స్థాయిని బట్టి వారికి అర్థమయ్యే విధంగా బోధన జరపాలని అందుకు ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయుటకు కాంప్లెక్ సమావేశాలు వినియోగించాలి అన్నారు. పాఠశాల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను డ్యాష్ బోర్డ్ ఆధారంగా సమీక్షించి, మెరుగైన బోధనా పద్ధతులు అమలుచేయాలని, విద్యార్థులతో మమేకమై బోధన చేయాలన్నారు.వెనకబడ్డ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఆంగ్లము, తెలుగు అనర్గళంగా మాట్లాడేలా విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఆత్మవిశ్వాసంతో రాయాలన్నారు. మధ్యాహ్న భోజనం ఏజెన్సీ మెనూ పాటించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసి, క్రమశిక్షణా చర్యలు తీలుకోవాలని డీఈఓను ఆదేశించారు. ఈ సమీక్షలో డీఈఓ గోవిందరాజు, ఏఎమ్ఓ విద్యాసాగర్ ఎమ్ ఈఓ బాలాజీ కాంప్లెక్స్ ప్రాధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఎస్ఎన్ఎల్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు చేరాలి

- బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి
- ఎంపీ రఘునందన్ రావు

సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : బిఎస్ఎన్ఎల్ సేవలు గ్రామ గ్రామాలకు చేరాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరై మాట్లాడారు. బిఎస్ఎన్ఎల్ సేవలు మండలాలలోని ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేయాలన్నారు. దేశంలో బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిపివేసే స్థాయికి చేరుకున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ కృషితో కొనసాగుతుందన్నారు. ప్రైవేటు నెట్ వర్క్ వ్యవస్థలు 5జి నుంచి 6జి గా అప్ గ్రేడ్ అవుతుందని బిఎస్ఎన్ఎల్ సేవలు కూడా ప్రైవేటు నెట్వర్క్ కు పోటీపడి 5జి, నుంచి 6జీ సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో బిఎస్ఎన్ఎల్ జీఎం రాజేశ్వరి, ఏజీఎం శివప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, కుమార్, అడ్వయిజరీ బోర్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే "స్ఫూర్తి" కార్యక్రమం

- విద్యార్థులతో కలిసి పక్షి షార్ట్ ఫిలిం వీక్షించిన కలెక్టర్

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే "స్ఫూర్తి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు.శనివారం వరంగల్ నగర పరిధి ఎన్ ఎన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారు భవిష్యత్తులో ఏం కావాలనుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలన్నారు. పదవ తరగతిలో 9.7 జీపీఏ సాధించే విద్యార్థులను మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించి వారితో కలిసి భోజనం చేస్తానని కలెక్టర్ చెప్పారు.

విద్యార్థులు భయం వీడితే ఏదైనా సాధించగలరని జిల్లా స్థాయిలో పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పే విధం గా ప్రేరణ కలిగిస్తున్నామని తెలిపారు. వచ్చే 15 ఏళ్లలో ప్రపంచాన్ని శాసించే స్థాయిలో భారత యువత నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆ స్థాయిలో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ వినియోగించి నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు.మొబైల్ ఫోన్లను, సాంకేతికతను (టెక్నాలజీ) అవసరం మేరకే వినియోగించుకోవాలని, అధికంగా వినియోగిస్తే బానిసగా మారి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. విద్యార్థులకు సాయంత్రం వేళలో అందించే స్నాక్స్ ను రుచిచూసిన కలెక్టర్ బాగుందని అభినందించారు.విద్యార్థులు ఈవ్ టీజింగ్ కు గురి అవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా స్పందించిన కలెక్టర్ ఏసిపితో చర వాణిలో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారుఈ సందర్భం గా విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ రైటింగ్ ప్యాడ్స్ ను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ కౌసల్య ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి ఏం ఆర్ ఓ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఆదుకుంటాం

- చారకొండ డిప్యూటీ తాసిల్దార్ విద్యాధరి రెడ్డి

చారకొండ, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారి (167)లో బాగంగా చారకొండ నుంచి మర్రిపల్లి వరకు నిర్మాణం చేపడుతున్న బైపాస్ రోడ్డులో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకొంటామని చారకొండ డిప్యూటీ తాసిల్దార్ విద్యాధరి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని చెర్కుపల్లి చౌరస్తాలో బైపాస్ రోడ్డులో ఇళ్లు కోల్పోయిన బాధితులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు శనివారం 12వ రోజుకు చేరుకొన్నాయి. రిలే నిరహార దీక్షలు చేపట్టిన బాధితులకు సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు. దీక్షలు చేపట్టిన శిభిరం వద్దకు డీటీ విద్యాధరిరెడ్డి వచ్చి బాధితులతో మాట్లాడారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇల్లు నిర్మించుకోవడం కోసం అనువైన ప్రభుత్వ భూమిని పరిశీలించామని తెలిపారు. త్వరలోనే బాధితుల ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. దీక్షను విరమింప చేయాలని బాధితలను డిటి విద్యాధరిరెడ్డి కోరారు. కార్యక్రమంలో ఆర్ ఐ భరత్, బాధితులు సండూరు చిట్టెమ్మ, అనసూయమ్మ, విజయ, సుమతమ్మ, అలివేల, కవిత, అనిల్, రాజు, బాల్ నారీ, లావణ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా జిల్లా వ్యాప్తంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో మండలాల వారీగా తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీలో,మున్సిపల్ పరిధిలో నీటి సరఫరాను మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎక్కడైనా నీటి కొరత ఏర్పడినట్లయితే, తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిరంతరం త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా ప్రభావితంగా కొనసాగేలా బల్క్ వాటర్ సప్లై, ఓహెచ్ఎస్ఆర్, సింగిల్ ఫేజ్ చేతిపంపులు, ప్రైవేట్ బోర్ వెల్స్, ట్యాంకర్లు వంటి అన్ని మార్గాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు. అదనంగా వ్యవసాయ బోర్ వెల్స్‌ను కూడా బ్యాకప్ ప్రణాళికగా సిద్ధం చేయాలాని పేర్కొన్నారు. పీడబ్ల్యూఎస్ మోటార్లు, పైప్‌లైన్లు పూర్తిగా పరిశీలించి, 15 రోజుల్లోగా అన్ని మరమ్మత్తులను పూర్తి చేయాలని ఆదేశించారు. త్రాగునీటి మొత్తం డిమాండ్, సరఫరా సమతుల్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బల్క్ వాటర్ సప్లై పద్ధతిగా సాగేలా గ్రిడ్ ఇంజినీర్లు సమర్థంగా పనిచేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈలు పరస్పర సమన్వయంతో నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని సూచించారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు పర్యటనలు నిర్వహించి, నీటి వసతులు, మౌలిక సదుపాయాలు,నీటి నాణ్యత,శుద్ధి ,రిజిస్టర్లు పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో స్వయంగా గ్రామాల్లో పర్యటించి నీటి సరఫరా పరిస్థితిని పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,మిషన్ భగీరథ ఎస్.ఈ వెంకటరమణ,ఈ.ఈ గ్రిడ్ పరమేశ్వరి, ఈ.ఈ ఇంట్రా శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథ డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

విజయ డైరీలో పూర్తిస్థాయి సమగ్ర విచారణ చేపట్టాలి

- జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేసిన దళిత నాయకులు

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 22 (జనం సాక్షి): మెదక్ విజయ్ డైరీ పాలకేంద్రంలో గత నెలలో జరిగినటువంటి 24 లక్షల స్కామ్ డ్యూటీ పై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని బాధితుల తరపున ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా దళిత హక్కుల పోరాట సమితి సంఘాల నాయకులు శనివారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. హవేలి ఘనపూర్ మండలం తొగుట గ్రామానికి చెందిన బుజ్జమ్మ కొడుకు మైనర్ దుర్గ ప్రసాద్ పై గత నెల 11 వ తేదీన విజయ డైరీ పాల కేంద్రంలో కుటుంబ సభ్యులపై జరిగిన హత్యా ప్రయత్నం సంఘటనపై కారకులపై కేసు నమోదు చేయాలని, 24 లక్షల డబ్బుల విషయంలో మెదక్ టౌన్ పోలీసులు చిత్రహింసలు పెట్టడం వలన బలవంతంగా ఒప్పించారని అన్నారు. తమ కొడుకు ఆత్మహత్యపై ప్రయత్నంపై నలుగురు కారణంగా జరిగింది అన్నారు. అసలైన సూత్రధారుల వ దిలేసి, కేవలం ఎస్సీ కుటుంబానికి చెందిన దుర్గాప్రసాద్ ను హత్య చేసే ప్రయత్నం జరుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు చిత్ర హింసల కారణంగా మైనర్ బాలుడు గత నెల 31న ఆత్మహత్య పాల్పడగా అతన్ని వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి చేర్పించడం వలన ప్రాణాలు కాపాడుకోగలిగాను అన్నారు. బాధితులకు ప్రాణ ఉన్నందున రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ విజయ్ డైరీ మేనేజర్ రజిత పై, పోలీస్ కానిస్టేబుల్ ఔరంగాబాద్ తిరుపతి., నర్సింలు పై విజయ్ డైరీ గత పాలకేంద్ర నిర్వాహక సుధాకర్ పై కేసు నమోదు చేయాలని తెలిపారు. మేనేజర్ రజని రూమ్‌లో జరిగిన దొంగలిచ్చిన డబ్బు గురించి ఏలాంటి సంబంధం లేదని అన్నారు. విజయ డైరీ పాలకేంద్రంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని అన్నారు. విచారణ జరిపి తన కొడుకును ఇబ్బందుల గురిచేసిన విజయ డైరీ మేనేజర్ రజిత, అందులో పని చేస్తున్న శేఖర్ ఔరంగాబాద్‌కు సంబంధించిన పోలీస్ కానిస్టేబుల్ నర్సింలు వీరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఉదయ్ కుమార్ విన్నవించారు. వీరితోపాటు కుటుంబ సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హస్తరుగళ్ల బాలరాజ్, టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్, మొండి పద్మారావు, మెదక్ మండల నాయకులు గట్టయ్య,ప్రశాంత్ బాబా ఎస్పీ కు విజ్ఞప్తి చేశారు.

అరటి తోటతో మేలు

అధిక లాభాలు అర్ధిస్తున్న కేసారం గ్రామానికి చెందిన రైతు మహమ్మద్ అబ్బాస్

మోమిన్ పేట ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : అరటి సాగుతూ అధిక లాభాలు అర్జిస్తూ ఇతరులకు ఉపాధి కల్పిస్తూ లాభాల బాటలో జీవిస్తున్న రైతు మోమిన్ పేట మండలంలోని కేశవరం గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్బాస్ తన వద్ద ఉన్న 3/5 ఎకరాల్లో అరటితోటను సాగు చేస్తున్నాడు అరటితోట పెంపకానికి దాదాపు ఇప్పటివరకు ఐదు లక్షల కు పైగా పెట్టుబడి పెట్టి అరటి చోటను కంటికి రెప్పలా కాపాడు కుంటూ సాగు చేస్తున్నాడు కుక్కలంగా నీళ్ళు ఉన్నప్పటికీ కరెంటు సమస్యతో కొంచెం ఇబ్బందులు ఎదుర్కొం టూ రాత్రి అనక పగలనకా నీటి సరఫరా డ్రిప్ పరికరాల ద్వారా నీరు అందిస్తున్నాడు పంట చేతికొచ్చే సమయానికి 24 రూపాయలు కిలో చొప్పున అమ్ముడుపోతాయని దాదాపు పది లక్షల వరకు ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు గ్రామంలో కూలీల కొడతా ఎక్కువగా ఉండడంతో తన కుటుంబ సభ్యులే ఆలన పాలన చూస్తూ వ్యవసాయం చేసుకుంటున్నారు పూత ఖాతా దశలో ఉన్నాయని మరో నెల రోజుల్లో పంట చేతికి వస్తుందని అప్పుడు లాభాలు అర్ధించవచ్చు అన్నారు మోమిన్ పేట మండలంలోని ఎన్కతవ కేసారం చీమల దరి టేకులపల్లి

సయ్యద్ అలీపూర్ మేత వనంపల్లి గ్రామాల్లో రైతులు అరటి సాగులు ఎక్కువగా చేస్తుంటారు ఈ అరటి సాగు పంటకు హార్టికల్చర్ అధికారులు ప్రోత్సాహకం అందించాలని పలువురు గ్రామాల రైతులు కోరుతున్నారు.

మహమ్మద్ అబ్బాస్ అరటి తోట సాగు రైతు అరటి సాగు పంట ఎంతో లాభదాయకమని నష్టం వచ్చే ఆస్కారం లేదని కంటికి రెప్పలా కాపాడుకుంటూ కుటుంబ సభ్యులందరూ ఎల్లప్పుడూ పర్యవేక్షణలో అరటి చేస్తున్నానని మూడున్నర ఎకరాల్లో మొదటి దశ అరటిసాగు చేశానని పెట్టుబడి పోను మంచి లాభదాయకం ఉంటుందని ఆయన సూచించారు.

ఆర్కిటెక్ట్‌లు, ఇంజనీర్‌లకు బిల్డ్‌నౌ డిసిఆర్‌పై శిక్షణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 22(జనంసాక్షి): తెలంగాణ ప్రభుత్వం ఫాస్ట్ డ్రాయింగ్ స్ట్రూటినీ సిస్టమ్ కోసం అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో కూడిన యూనిఫైడ్ సింగిల్ విండో సిస్టమ్‌ను అమలుకు బిల్డ్‌నౌ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో రూపొందించిన ఫాస్ట్ డ్రాయింగ్ స్ట్రూటిని సిస్టం ద్వారా భవన నిర్మాణ అనుమతుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయడం లక్ష్యంగా కలదు. ఇది అన్ని భవనాల అనుమతుల కోసం ఒక రాష్ట్రం ఒకే ఇంటర్ ఫేస్ సిస్టాన్ని కలిగి ఉంటుంది.ఏఐ ఆధారిత కొత్త విధానం వేగంగా, పారదర్శకంగా భవన అనుమతుల ప్రక్రియకు తోడ్పడుతుంది. బిల్డ్ నౌ అప్లికేషన్ ప్రాసెసింగ్ సమయాన్ని తగ్గించే అధునాతన సాంకేతికత గల అత్యంత వేగవంతమైన డ్రాయింగ్ స్ట్రూటిని సిస్టం లో ఒకటిగా రూపొందించబడింది.

శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో బిల్డ్ నౌ డిసిఆర్ పై లైసెన్స్ గల ఆర్కిటెక్ట్‌లు, ఇంజనీర్‌లకు హ్యాండ్స్ ఆన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో బిల్డ్ నౌ డిసిఆర్ వ్యవస్థ పై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడంతో పాటు భవన అనుమతుల ప్రక్రియలో క్రియేషన్ ఆఫ్ టెంపులేట్స్, లేయర్లు, వివిధ ఎంటిటి లను రూపొందించడం గురించి అవగాహన కల్పించారు. ఇది ఆర్కిటెక్ లు, ఇంజనీర్లకు తమ ప్రాజెక్టులను నిబంధనల మేరకు రూపొందించేందుకు ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. బిల్డ్ నౌ అప్లికేషన్ బృందం ఈ శిక్షణ కార్యక్రమంలో డిసిఆర్ వ్యవస్థ పై వివరణాత్మక ప్రదర్శన అందించడంతో పాటు డిసిఆర్ పోర్టల్ లో డ్రాయింగ్ తయారీ ప్రక్రియను వివరణాత్మకంగా వివరించారు.శిక్షణలో భాగంగా తలెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్, స్టేట్ నోడల్ ఆఫీసర్ ఎస్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ శిక్షణ కార్యక్రమం భవనాల రూపకల్పన, అనుమతుల ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రామాణిక నిర్మాణ నిబంధనల మేరకు ప్రాజెక్ట్ లు, డ్రాయింగ్ లను ప్రణాళిక బద్ధంగా రూపొందించేందుకు ఆర్కిటెక్ట్ లు, ఇంజనీర్లకు ఇట్టి శిక్షణా ఉపయుక్తమవుతుందన్నారు. చీఫ్ సిటీ ప్లానర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ... ఫాస్ట్ డ్రాయింగ్, స్ట్రూటిని సిస్టం కోసం అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక విధానం ద్వారా భవన నిర్మాణ అనుమతులు వేగవంతంగా పూర్తవుతాయని తెలిపారు.ఈ శిక్షణను పూర్తిగా అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అడిషనల్ సిసిపి లు, సిపి లు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్ లు, బిల్డ్ నౌ అప్లికేషన్ బృందం తదితరులు పాల్గొన్నారు.

సంస్థ అభ్యున్నతికి ఉద్యోగులు

నిరంతరం కృషి చేయాలి

ఆర్టీసీ గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం రాజశేఖర్

బోడుప్పల్-జనంసాక్షి : ఆర్టీసీ సంస్థను మరింత బలోపేతం చేసి ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించేందుకు ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని ఆర్టీసీ గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం రాజశేఖర్ తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో కండక్టర్, డ్రైవర్ లకు జరుగుతున్న పవర్ శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు సిబ్బందికి వారం రోజులపాటు పవర్ శిక్షణ తరగ తులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చెంగిచెర్ల డిపోలో పీక్ పెర్ఫార్మెన్స్ త్రో ఓనర్ షిప్ విత్ ఎంపతి అండ్ రిసాల్వు అనే అంశాలపై జరుగుతున్న శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. శిక్షణ తీసుకుంటున్న సిబ్బందికి పలు విషయాల్లో అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల ఆవశ్యకత, టీం వర్క్ ప్రాధాన్యతను సిబ్బందికి వివరిస్తూ టీంతో పని చేయాలని సూచించారు. ప్రయాణికులతో ఎలా నడుచుకోవాలి, ప్రమాదాలు జరగ కుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ లు భీమ్ రెడ్డి, చౌహాన్ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చంద్రమౌళి, అసిస్టెంట్ మేనేజర్ (మెకానిక్) సాయి సుబ్రహ్మణ్యం, సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను తీర్చాలంటూ ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతి

అందించిన కేఎస్ఆర్ టౌన్షిప్ వాసులు

కీసర , ఫిబ్రవరి 22(జనం సాక్షి): మున్సిపాలిటీ పరిధిలోని కుందన్ పల్లి 6వ వార్డులో గల కేఎస్ఆర్ టౌన్షిప్ లో నివసిస్తున్న ప్రజలు స్థానిక నాయకులు బింగి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజక వర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నీ కలిసి మాకు రోడ్డు వెయ్యాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రంలో పేర్కొన్న విషయం ప్రధానంగా వారు ఎదుర్కొంటున్న సమస్య అయిన రోడ్డు సమస్య అని అహ్మద్ గూడ, ప్రజాసాయి గార్డెన్ కమాన్ ముందు నుండి కేఎస్ఆర్ టౌన్షిప్ వరకు, అక్కడ నుండి ఇతర కాలనీలకు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గం గుంతలు గుంతలుగా ఏర్పడి, వచ్చి పోయే వాహనదారులు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే త్రాగునీరు మరియు ఇతర సమస్యలను ఎమ్మెల్యే మల్లారెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందనీ తెలిపారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ ప్రధానంగా ఉన్న రోడ్డు సమస్య ను గురించి మున్సిపల్ అధికారులతో మరియు సంబంధిత

అధికారులతో మాట్లాడి తక్షణమే ఈ రోడ్డు సమస్యకు పరిష్కారం చూపెడతానని తెలియజేయడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహమ్మద్ యాకూబ్ పాషా, మారోజు క్రాంతి కుమార్, ఎన్.శ్రీకాంత్, మహమ్మద్ రఫీ, యాకన్న, ఫణిందర్, వేణు, పవన్ కుమార్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వం ఉన్నప్పుడే మనం నిర్దేశించుకున్న

లక్ష్యాలకు, ఉత్తమ ఫలితాలను అందుకోగలుగుతాం

రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయ స్థాయి 3వ ఇంటర్ కాలేజిట్ క్రీడా సాహితి సంస్కృతిక పోటీలను శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ క్రీడా పోటీలు కూడా వ్యాయామంతో సమానమని తెలిపారు. పోటీతత్వం ఉన్నప్పుడే మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను, ఉత్తమ ఫలితాలని అందుకోగలుగుతామని, అనుకున్న లక్ష్యం చేర లేకపోయినా నీరుగార్చకుండా మరింత దృఢ సంకల్పతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరికి గెలుపు ఉండదని అసలు క్రీడల్లో పాల్గొనడమే మొదటి విజయం అని తెలియజేశారు. విశ్వవిద్యాలయ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు, బోధన, బోధనేతర సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ క్రీడలతో వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని, క్రమశిక్షణ, టీం వర్క్ మానసిక ఆరోగ్యం పెంపొందించడంలో క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు.

డీనో ఫ్యాకల్టీస్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు, సిబ్బందికి చదువుతోపాటు శారీరక దృఢత్వం కూడా ఎంతో ముఖ్యమని అందుకోసం తమకు నచ్చిన క్రీడల్లో పాల్గొని విజయం కోసం కాకుండా క్రీడా స్ఫూర్తిని ఆస్వాదించాలని కోరారు. డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఫిట్నెస్ కు క్రీడలు ఎంతో దోహదపడతాయని క్రీడల వలన డోపమైన్ హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తి అయి శారీరక, మానసిక ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని కలగజేస్తుందని తెలిపారు.ఈ క్రీడల్లో పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్, మామునూరు, కోరుట్ల, కామారెడ్డి పెబ్బేరు కళాశాలల నుండి 250 విద్యార్థినీ విద్యార్థులు 100 బోధన సిబ్బంది 75 బోధినేతర సిబ్బంది పాల్గొంటున్నట్టు, క్రికెట్, వాలీబాల్, బ్యాట్మింటన్ టేబుల్ టెన్నిస్, చెస్ అథ్లెటిక్ ఈవెంట్స్ తోపాటు సాహితీ సాంస్కృతిక పోటీలు 22 నుంచి 25 వ తేదీ వరకు జరగనున్నాయని పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధురి తెలిపారు.

సామాజిక సేవా రంగంలో మహిళలదే కీలకపాత్ర

- స్వయం సహకార సంఘాలు బలోపితం కావాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) : సామాజిక సేవా రంగాల్లో మహిళా సంఘాల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వయం సహాయక సంఘాల బలోపేతానికై సి ఆర్ పిల వ్యూహంపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. వికారాబాద్ జిల్లాలోని దోమ, వికారాబాద్, దారుర్, మర్పల్లి, మోమినిపేట్ మండలాల్లో పలు జిల్లాలకు సంబంధించిన సిఆర్‌పిలు రెండు వారాలపాటు వివిధ గ్రామాల్లో సందర్శించి స్వయం సహాయక సంఘాల బలోపేతానికై శిక్షణలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... నిరుపేదల నిర్మూలనే సెర్ప్ యొక్క ప్రధాన ఉద్దేశమని, స్వయం సహాయక సంఘాలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకుంటూనే సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. సమాజంలో బాల్యవివాహాలు, విద్య, ఆరోగ్యం తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలు పొదుపు చేయడమే కాకుండా, బ్యాంకుల నుండి పొందిన రుణాలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మహిళా సంఘాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ గ్రామాల్లో సంఘాలను నెలకొల్పడమే కాకుండా సమావేశాలు నిర్వహించి మూత పడిన సంఘాలు పునరుద్ధరించే విధంగా అధికారులు, సంఘాల నాయకులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకొని స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు సమావేశాలు నిర్వహించుకుని కార్యచరణతో ముందుకు వెళ్లేలా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. సమీక్షా సమావేశం సందర్భంగా వివిధ జిల్లాల నుండి ప్రాతినిధ్యం వహించి గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతానికి సంబంధించి సూచించిన విషయాలను కలెక్టర్ కు తమ నివేదికల ద్వారా సిఆర్ పి లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, అదనపు డిఆర్డిఓ సరోజ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు అలవేలు, డిపిఎం వీరయ్య, గ్రామ మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిమ్స్ హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్స

వైద్య బృందాన్ని అభినందించిన డైరెక్టర్ నగరి బీరప్ప

ఖైరతాబాద్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లోని న్యూరో సర్జరీ విభాగంలో రోగికి వెన్నుపూస ఉద్దీపన వ్యవ స్థను ప్రవేశపెట్టారు. నిమ్స్‌లో సిబ్బందిగా ఉన్న ఒక రోగికి రెండున్నరేళ్ల కిందట ప్రమాదానికి గురై వెన్ను పూసకు గాయమైంది. ఆ తర్వాత డిపార్ట్‌మెంట్ లో ఆపరేషన్ చేశారు. న్యూరోసర్జరీ, విరిగిన వెన్నెము కను రాడ్‌లు, స్క్రూలతో కలపడం జరిగింది. అయితే రోగి పక్షవాతంతో వీల్‌చైర్‌కె పరిమితం అయ్యాడు. ఫిజియోథెరపీతో చికిత్స పొందుతున్న ఎలాంటి ఉపయోగం కలగలేదు. వెన్నుపూస స్టిమ్యులేటర్ నొప్పిని మెరుగుపరుస్తుందని, కండరాల కార్యకలాపాలను మెరుగు పరుస్తుందని, చలనశీలత పునరావాసంలో సహాయ పడుతుందని భావించి ఈ శస్త్ర చికిత్సకు ప్రొఫెసర్ సుచంద భట్టా చార్జీ, డాక్టర్ రాంనాథ రెడ్డి, బృందం, ప్రొఫెసర్ శ్రీలత, డాక్టర్ స్వప్న, డాక్టర్ అవినాష్‌లతో కూడిన అనస్థీషియా బృందం నాయకత్వం వహించి ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసారు. ఈ శస్త్ర చికిత్సలో వాడిన పరికరం చాలా ఖరీదైనది అయినప్పటికీ, న్యూరోసర్జరీ విభాగంలో జరుగుతున్న విధానాల జాబితాకు ఇది కొత్త మైలురాయి ని తెస్తుంది. వెన్నుపూస ఉద్దీపన ప్రక్రియ క్యాన్సర్ యొక్క దీర్ఘకాలిక తట్టుకోలేని నొప్పి, విఫలమైన శస్త్ర చికిత్సలు, మరెన్నో సూచనలకు గొప్ప నొప్పి నివారణ సామర్థ్యాన్ని కల్గిస్తుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటి సారి ఇలాంటి అరు దైన, క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తిచేసిన వైద్యులను నిమ్స్ సంచాలకులు ప్రొఫె సర్ నగరి భీరప్ప, సీనియర్ వైదులు అభినందించారు.

రైల్వే బ్రిడ్జి పనులు మొదలుపెట్టాలి

జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ అధికారులతో సమీక్ష సమావేశం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : గౌతమ్ నగర్, వాజ్పేయి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి, ఆర్కే పురం ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు మొదలు పెట్టాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిహెచ్ ఎంసి ప్రాజెక్టు అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మౌలాలి గుట్ట ర్యాంపు పనులకు నిధులు ఉన్న పనులు నత్తనడక నడుస్తున్నాయని అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సూచించారు. జిహెచ్ఎంసి నుండి టెక్నికల్ ఇష్యూ లెటర్ ను సంబంధిత రైల్వే అధికారులకు జారీ చేయాలని సూచించారు, గౌతమ్ నగర్ చౌరస్తా నుండి సాయి నగర్ చౌరస్తా వరకు ప్రజల కు సంబంధించిన ఎలాంటి ప్రాపర్టీ డామేజ్ కాకుండా నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు. త్వరలో పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ప్రాజెక్టు ఈఈ రోహిణి, రేణుక,డిఈ సుదర్శన్,ఏఈ ప్రశాంత్, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, మేకల రాము యాదవ్, అమిరుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, వంశీ ముదిరాజ్, సుమన్ గౌడ్, భాగ్యానందరావు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జామాయిల్ తోట దగ్ధం

ఖమ్మం (జనంసాక్షి) : సింగరేణి మండలం చీమలపాడు లో సాయంత్రం ఈదురు గాలులకు హైటెన్షన్ తెగి పడటం తోమూడు ఎకరాల జామయిల్ పంట బుగ్గి పాలయింది. విద్యుత్ లైన్ జామయిల్ చెట్టు పై పడటం తో మూడు ఎకరాల జామయిల్ చెట్టులు బూడిద గా మారిపోయి. వేల రూపాయి లు వెచ్చించి సాగు చేస్తే గాలి దుమా రం తో ఆదాయం వస్తుంది అని ఆశ పడ్డ రైతులు బూడిద గా మారిన జామయిల్ తోటను చూసి బావురు మంటున్నారు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పంట నష్టపోయిన రైతులు షేరు వెంకన్న. తాత కోటేశ్వరరావు లకు పరిహారం అందేలా అది కారులు ఆదుకోవాలని కోరుతున్నారు.. మూడు ఎకరాల్లో జామయిల్ పంట నష్టం సుమారు మూడు లక్ష ల వరకు ఉంటం తో పేద రైతులకు ప్రభుత్వం నుండి సహాయం అందించాలని కోరుతున్నారు..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
23 ఫిబ్రవరి 2025
తెలంగాణ

గ్రామాల్లో కోతుల బెడద.. నగరాల్లో కుక్కల బాధ

పిల్లలు,మహిళలు, వృద్ధులు స్వేచ్ఛగా వెళ్లలేని పరిస్థితి

చర్యలు తీసుకోవడంలో అధికారుల విఫలం

గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. పంటలను నాశనం చేస్తున్నాయి. ప్రజలమీద పడి రక్కుతున్నాయి. గ్రామాల్లో ప్రజలు తమ ఇంటిని ఓ జైలులాగా గ్రిల్స్‌తో నిర్మించుకుంటున్నారు. స్థానిక ఎన్నికల మదావిడిలో ఇప్పుడు చాలామంది కోతుల సమస్యను తెరపైకి తెస్తున్నారు. కోతుల నిర్మూలనకు ఏం చేస్తారో చెప్పాలని అడుగుతున్నారు. అయితే అటవీ అధికారులు మాత్రం ఇన్నేళ్లయినా కోతులను తరలించే చర్యలు చేపట్టలేదు.

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి): గతంలో కెసిఆర్ సిఎంగా ఉన్న సమయంలో కోతులు వాపస్ పోవాలని నినాదం ఇచ్చారు. ఆయన పోయారు తప్ప, కోతులు మాత్రం అక్కడే ఉన్నాయి. పాలకుల్లో చిత్తశుద్ధి లేదనడానికి ఇదే నిదర్శనం. అలాగే రేవంత్ సర్కార్ కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ఏనాడూ ఈ సమస్యపై కనీస విచారణ కూడా చేయలేదు. ఏదైనా ఘటన జరిగినప్పుడు హడావిడి చేయడం..తరవాత మిన్న కుండడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారింది. అగ్రిప్రమాదాలు, బస్సుల ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, కాలువల్లో కొట్టుకు పోవడం, వీధికుక్కల బారిన పడడం వంటి అనకానేక ప్రమాదాల సందర్భంగా జరుగుతున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి. ప్రమాదాలు జరగ్గానే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పడం, మళ్లీ మరచి పోవడం..జరుగుతోంది. యథారాజా తథా ప్రజ అన్న చందంగా అధికారుల తీరు ఉంటోంది. అధికారులు అప్పటికప్పుడు హడావిడి చేయడం తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో గ్యాస్ లీక్ ప్రమాదాలు కూడా ఈ కోవలోకే వస్తాయి. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో కుక్కల గుంపులు అనేకమందిని బలి తీసుకున్నాయి. ఉదయం ఒంటరిగా వెళ్లలేని పరస్థితి ఉంది. నగరంలో దాదాపు 4 లక్షల 61 వేల కుక్కలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే వీటికి తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా మరో ఐదు లక్షలు ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉంటాయని తెలుస్తోంది. ఇందులో జర్మన్ షెఫర్డ్, డాబర్మెన్ లాంటిలాంటి భయంకరమైన కుక్కలు కూడా ఉన్నాయి. ఈ కుక్కలన్నీ వీధుల్లో తిరుగుతూ.. సామాన్య ప్రజలకు భయ భ్రాంతులను కలిగిస్తున్నాయి. అలాగే కుక్కల దాడితో ప్రమాదాలు జరుగతున్న ఘటనలు కూడా ఉన్నాయి. అధికారులు చేస్తున్న ఖర్చు వల్ల ప్రభుత్వ ఖాజానా గుల్ల అవుతోందే తప్ప లక్ష్యం నెరవేరడం లేదని హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కె. కాశీనాథ్ గతంలో అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చారు. కుక్కలు పరుగెత్తుకుని వస్తున్న సందర్భాల్లో టూవీలర్‌పై పోతూ కిందపడి దెబ్బలు తాకిన వారు, ప్రమాదాలకు గురయిన వారు అనేకులు ఉన్నారు. అలాగే నడకదారిలో ఇవి అడ్డగించి కరుస్తున్న కేసులు అనేకం ఉన్నాయన్నారు. పిల్లలు వీధుల్లో లేదా పార్కుల్లో స్వేచ్ఛగా ఆడుకునే పరిస్థితి నగరంలో లేదు. మహిళలు, వృద్ధులు ధైర్యంగా రోడ్డుపై అడుగు పెట్టకుండా కుక్కలు అడ్డుకుంటు న్నాయి. ఇకపోతే వీధికుక్కలకు తోడు పెంచుకుంటున్న కుక్కలు కూడా రోడ్లపైనే మలమూత్రాలు పోయడం వల్ల వీధులు ఖరాబు అవుతున్నాయని, వాటిని క్లీన్ చేయడం పారిశుద్ధ్య సిబ్బందికి కూడా సమస్యగా ఉంది. కుక్కల పెంపకందారులు నిబంధనలు పాటించకుండా రోడ్లపైనే వాటిని మలమూత్రాలకు వదిలేస్తున్నారు. పెట్ డాగ్స్‌కు లైసెన్స్ తప్పనిసరి చేసి,నిబంధనల మేరకు పెంచుతున్నారా లేదా అన్నది కూడా చూడాల్సి ఉంది. కుక్కల కోసం నగర శివార్లలో సషెల్టర్లు ఏర్పాటు చేసి, స్టెరిలైజ్ చేయడం వల్ల మంచి ఫలితాలతో పాటు డాగ్ లవర్స్‌కు కూడా వాటిని రక్షించుకునే అవకాశం ఉంటుంది. నగరంలో ఉన్న వీధికుక్కల్లో 75 శాతం కుక్కలు అంటే 3 లక్షల20 వేల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తి చేశామని బల్దియా వెటర్నరీ ఆఫీసర్లు చెబుతున్నారు. నగరంలో వీధి కుక్కలు, కోతుల సమస్యను పరిష్కరిం చేందుకు తోణ చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో కుక్క కరిచి ఓ బాలుడు చనిపోతే.. ఆ కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కేవలం సారీ చెప్పి చేతులు దులుపుకుందని పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి ఆనాడు ఆరోపించారు. కనీస సానుభూతి చూపని రాక్షస ప్రభుత్వం ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు కనీస చర్యలకు ఆయన కూడా ఉపక్రమించడం లేదు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్, బీసీ ఉద్యమ నాయకులు వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపకుల, గురుకులాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బీసీ ఉద్యమ నాయకులు వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీ సంఘాలు బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. భవిష్యత్ లో బీసీలకు రాజ్యాధికారం రావాలన్నా బీసీలు చైతన్యమై ఏకమవ్వాలని అన్నారు.శాసనమండలిలో బీసీ గొంతు వినపడాలంటే బీసీలకు ఓటు వేసి చట్టసభలకు పంపాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు తూము వెంకన్న, బయ్య మల్లికార్జున్, మన్నెం యాదగిరి, మాచనపల్లి లింగయ్య. వజ్జె వీరయ్య, బడుగుల శ్రీనివాసయాదవ్, మన్నెం మురళి, లింగస్వామి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు దారుణంగా మోసపోతున్నారు

నిజామాబాద్ పసుపు యార్డు సందర్శన ఎమ్మెల్సీ కవితకవిత

నిజామాబాద్, ఫిబ్రవరి22 (జనంసాక్షి): నిజామాబాద్ పసుపు యార్డు ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. నిజామాబాద్ పసుపు యార్డులో.. రైతులు దారుణంగా మోసపోతున్నారని, వారం రోజులు గా ధరలు పడిపోయాయన్నారు. కేంద్రం 15 వేలు మద్దతు ధర ఇస్తామని గొప్పలు చెప్పి రైతులను మోసం చేశారని, పసుపు బోర్డు కు చట్ట బద్ధత లేదన్నారు ఎమ్మెల్సీ కవిత. పార్లమెంట్ లో బిల్లు పెట్టి .. బిల్లు పాస్ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని, పసుపు మార్కెట్ లో రైతులను బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి అని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లే ఈ పరిస్థితి అని, పసుపు కు 12 వేలు ఇస్తామని గతంలో సీఎం రేవంత్ చెప్పారన్నారు. పసుపు రైతులకు బోనస్ ఇవ్వాలని, కేంద్రం పై పసుపు 15 వేలు ధర ఇవ్వా లని పోరాటం ఉంటుందన్నారు. పసుపు బోర్డుకు చట్ట బద్ధత కల్పించా లని బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామన్నారు ఎమ్మెల్సీ కవిత.

భక్తులు సమయపాలన పాటిస్తూ దర్శనం చేసుకోవాలి : అడ్మిన్ ఏఎస్పీ యుగంధర్ సూచన

శ్రీశైలం ఫిబ్రవరి22 (జనంసాక్షి): మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భద్రతా ఏర్పాట్లను సంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్ బాబు పరిశీలించారు. శ్రీశైల క్షేత్రంలోబ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన క్యూలైన్స్, ఆలయ పరిసరాలను పరి శీలించారు. అక్కడ విధుల్లో ఉన్న అధికారులు, పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్యూలైన్లలో ఉన్న భక్తులకు మంచినీరు, టాయి లెట్స్ ఇలా కనీస సదుపాయాలు కల్పించాల న్నారు. కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులు సమయమనం పాటిస్తూ ఎలాంటి తొక్కిసలాట కు తావు లేకుండా దర్శనం చేసుకోవాలని సూచించారు. భక్తులకు ఏదైనా ఆరోగ్య సమస్య లు ఏర్పడితే మందులు అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. క్యూలైన్‌లో ఎలాంటి తొక్కిసలాట జరుగకుండా అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి అప్రమతంగా ఉండాలన్నారు. ఆలయ పరిసరాల్లో బందో బస్తులో ఉన్న సిబ్బంది అధికారులు నిరంత రము అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లలో వేచివున్న భక్తులకు దర్శనానికి ఎంత సమయం

పడుతుందో.. సహేతుకమైన కారణాలను మైక్‌ల ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట ఆలయ ఏఈ వేణు, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ఉన్నారు.

ఫాల్కన్ ఇన్వాయిస్ కేసులో దర్యాప్తు

హైదరాబాద్,ఫిబ్రవరి22 (జనంసాక్షి): ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో వేల మందిని మోసం చేసిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయడంతో విచారణ మరింత వేగవంతమైంది. హైదరాబాద్ హైటెక్ సిటీ హుడా ఎస్క్లేవ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించిన ఈ సంస్థ, ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో అధిక లాభాలను వాగ్దానం చేసి, రూ.1,700 కోట్ల మేర నిధులను సమీకరించింది. సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ నివేదిక ప్రకారం, ఈ సంస్థ నిర్వాహకులు దుబాయ్, మలేషియా సహా 14 షెల్ కంపెనీలకు రూ.850 కోట్లను మళ్లించినట్లు నిర్ధారణ అయ్యింది.

అకాల వర్షాలు – రైతులకు అపార నష్టాలు

- కల్లాలలో మిర్చి - మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం

టేకులపల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి): రెండు రోజుల నుండి సాయంత్రం సమయాలలో పెద్ద ఈదురు గాలులతో టేకులపల్లి మండలంలో కురుస్తున్న భారీ వర్షానికి కల్లాలలో ఆరబోసిన మిర్చి రైతులకు, మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. కల్లాలలో మిర్చి తడిసి ముద్దకాగా, వందలాది ఎకరాలలో చేతి కందిన మొక్కజొన్న పంట ఈదురు గాలులకు నేల వాలింది. దీంతో రైతులు దుఃఖ సాగరంలో మిగిలారు. శుక్రవారం సాయంత్రం అకస్మాత్తుగా ఈదురు గాలులతో కురిసిన వర్షానికి మిర్చి కల్లాలలో నీరు చేరి తడిసి ముద్దవ్వగా, మొక్కజొన్న పంట నేలకొరిగింది. మండలంలో ఒక ప్రాంతమే అకాల వర్షం రావడంతో కొన్ని గ్రామాలలోనే రైతులకు నష్టం కలగగా, శనివారం అదే సాయంత్రం భారీ ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో టేకులపల్లి మండలం మొత్తం రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఈసారి టేకులపల్లి మండలంలో మొక్కజొన్న పంటను భారీగా సాగు చేశారు. మొన్నటి వరకు నిగనిగల ఆడుతూ కంకులు కూడా తయారవడంతో మరొక 15, 20 రోజులు గడిస్తే చేతికందే మొక్కజొన్న పంట వందలాది ఎకరాలలో నేలకొరకడంతో రైతులు దిగ్భ్రాంతికి గురయ్యారు. శుక్రవారం కురిసిన వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో వ్యవసాయ అధికారులు శనివారం క్షేత్ర పర్యటనలు చేసి, సుమారు 200 ఎకరాలు పైగా మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. శనివారం సాయంత్రం మండలం వ్యాప్తంగా అదే ఈదురుగాలులతో భారీ వర్షం కురయడంతో మరింత తీవ్ర నష్టం వాటిల్లింది. ఇదిలా ఉంటే రెండు రోజులు కురిసిన అకాల వర్షానికి కల్లాలలో ఆరబోసిన

మిర్చి రైతులు మిర్చి ముద్దవ్వడంతో ఆవేదన చెందుతున్నారు. అసలే పెట్టుబడులు పెరిగి, గత ఏడాది కంటే ధర తక్కువగా పలకడంతో నష్టాలు చవి చూస్తూ ఉండడంగా అకాల వర్షం మూలంగా మరింత నష్టం వాటిల్లుతుంది. రైతాంగానికి అకాల వర్షాల మూలంగా ఇంతటి అపార నష్టానికి ప్రభుత్వం పగడ్బందీగా నష్టాలను అంచనా వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతులు మానసికంగా కుంగిపోవడమే కాకుండా, అప్పులు చెల్లించలేక మనోవేదనకు గురవుతారని, వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వం గుర్తించాలి.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

చిట్యాల ఫిబ్రవరి 22 (జనంసాక్షి): నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిట్యాల పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరడం జరిగింది. బిజెపితోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ ఎమ్మెల్యే నకిరేకంటి మొగులయ్య, ఎమ్మెల్సీ బూత్ కన్వీనర్ చికిలం మెట్ల అశోక్, కోఆర్డినేటర్ మాస శ్రీనివాస్, కూరెళ్ల శ్రీను, నాయకులు వెంకన్న, బానుక ఉదయ్ ఖమ్మంపాటి సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ

- సెట్విన్ కో-ఆర్డినేటర్ ఎం.సరిత

నల్గొండ టౌన్,ఫిబ్రవరి 22, జనంసాక్షి నల్లగొండ పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్విన్ కో-ఆర్డినేటర్ ఎం.సరిత తెలిపారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న ఎడ్యుకేషన్ కోర్సులు, కంప్యూటర్ బేసిక్స్,పీజీ డిప్లమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్,డిటిపి అం తేవిధంగా విద్యార్థినీలకు, యువతులకు కంప్యూటర్, బ్యూటీషియన్, డిప్లమా ఇన్ ఫ్యాషన్ డిజైనింగ్, టెక్ టైల్స్ డిజైనింగ్,కుట్టు మిషన్ తదితర కోర్సులలోలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 50 శాతం ఫీజు రాయితీతో విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 24 నుంచి నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కనగల సెట్విన్ కేంద్రంలో ఆసక్తి ఉన్న విద్యార్థినీ,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సుమారు 26 రకాల కోర్సులు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్వయం ఉపాధి కోర్సులలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థినీ,విద్యార్థులు స్వయంగా ఉపాధి పొందవచ్చని, అదేవిధంగా జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవా లని కోరారు. పూర్తి వివరాల కోసం 9705041789 సెల్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

హుజూర్ నగర్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి): వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్య తలెత్తకుండా, విద్యుత్ సరఫరాలోఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఎంపీడీవోలు, ఎంపీపీలు, పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా, హుజూర్ నగర్ డివిజన్లోని మారుముల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారులు సమన్వయంతో కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న వేసవిలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కలెక్టర్ తేజస్ అన్నారు. హుజూర్ నగర్ డివిజన్లోని గ్రామాల వారిగా మంచినీటి సరఫరా పరిస్థితిని ఎంపీడీవోలు, మిషన్ భగీరథ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిపిల వారిగా అందుకు సంబంధించి అధికారులు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు, కరెంటు కోతలకు సంబంధించి గతంలో జరిగిన అనుభవాలను పరిగణంలోకి తీసుకొని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలోని ఆవాసాలలో అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. బోరు బావులను బాగు చేయాలన్నారు. వేసవి ప్రభావం ఇప్పటినుండే ప్రారంభమైందని నీటి ఎద్దడి ఎక్కువ ఉండే అవకాశం ఉందని, కావున పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. 15 రోజులలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆవాస ప్రాంతాలలో సరఫరా సమస్యలు ఉంటే పైపులైను వెంటనే మరమత్తులు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితులలో ప్రవేట్ సోర్సులను కూడా పరిశీలించి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులు రోడ్లు పనులు జరిగేటప్పుడు ముందుగా పంచాయతీ సెక్రటరీలకు, ఆర్ అండ్ బి అధికారులు సమాచారం ఇవ్వాలని తెలిపారు. హుజూర్ నగర్ డివిజన్లో 221 గ్రామాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో ఉన్న 345 ట్యాంకులను కంపల్సరిగా క్లోరినేషన్ చేయాలని ,శుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే నేరేడుచర్ల, హుజూర్ నగర్ మున్సిపల్ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య, కరెంటు సరఫరాలో అంతరాయం తలెత్తకుండా చూడాలన్నారు. ఉపాధి హామీ పనులకు కూలీలను గ్రామాల వారిగా సేకరించి పనులను చేపట్టాలన్నారు. పంచాయతీ సెక్రెటరీలు తమకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఎంపీడీవోల ద్వారా తన దృష్టికి తేవాలని తెలిపారు. అధికారులందరూ హెల్మెట్ ను తప్పనిసరిగా వాడాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పి డి వివి అప్పారావు, ఆర్డీవో శ్రీనివాసులు, డిపిఓ నారాయణరెడ్డి, తాసిల్దార్ కే నాగేందర్, ఈ ఈ ఇంట్రా వై శ్రీనివాస్, ఈ ఈ గ్రేడ్ అరుణాకర్ రెడ్డి, హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీలు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

టాటా సఫారీ స్టెల్త్..

హైదరాబాద్: టాటా సఫారీ వచ్చి 27 ఏళ్లు అయిన సందర్భంగా ప్రత్యేక ఎడిషన్ సఫారీ స్టెల్త్ ప్రీమియం ఎడిషన్‌ను టాటా మోటార్స్ తీసుకొచ్చింది.కేవలం 2,700 వాహనాలే ఈ ఎడిషన్‌లో విక్రయిస్తామని పేర్కొంది. ఈ ప్రీమియం ఎడిషన్ టాటా హారియర్, సఫారీ రెండింటిలోనూ లభిస్తుంది. తమ వాహనం ప్రత్యేకంగా ఉండాలని కోరుకునే వారిని లక్ష్యంగా చేసుకుని, దీన్ని తీసుకొచ్చినట్లు టాటా మోటార్స్ పేర్కొంది. హారియర్ స్టెల్త్ ధర రూ.25.09 లక్షలు, సఫారీ స్టెల్త్ ధర రూ.25.74 లక్షలు (ఎక్స్ షోరూం-దిల్లీ)గా ఉన్నట్లు తెలిపింది.

ఐఫోన్ 16ఈపై నగదు వెనక్కి ఆఫర్లు: రెడింగ్టన్

హైదరాబాద్: దేశ వ్యాప్తంగా 7,000కు పైగా విక్రయ కేంద్రాల్లో ఐఫోన్ 16ఈ ని అందుబాటులోకి తెస్తున్నట్లు యాపిల్ పంపిణీదారు రెడింగ్టన్ వెల్లడించింది.ఈ ఫోన్‌కు ప్రీ-ఆర్డరు బుకింగ్‌లను స్వీకరిస్తున్నామని, ఈనెల 28 నుంచి డెలివరీలు ప్రారంభమవుతాయని పేర్కొంది. ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్‌బీఐ బ్యాంక్‌లతో కుదిరిన ఒప్పందంలో భాగంగా ఈ బ్యాంకుల క్రెడిట్ కార్డుతో ఈ ఫోను కొనుగోలు చేస్తే వెంటనే రూ.4,000 నగదు వెనక్కి ఇస్తామని పేర్కొంది.

నాలుగోరోజూ నష్టాలే..

వాహన, ఔషధ, బ్యాంకింగ్ షేర్లకు అమ్మకాలు వెల్లువెత్తడంతో వరుసగా నాలుగో రోజూ దేశీయ సూచీలు నష్టాల్లో ముగిశాయి.విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. నిఫ్టీ కీలకమైన 22,800 పాయింట్ల దిగువకు చేరింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 7 పైసలు తగ్గి 86.71 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.59% నష్టంతో 76.05 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగియగా, ఐరోపా సూచీలు మెరగ్గా ట్రేడయ్యాయి.బీఎస్‌ఈలోని నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ రూ.2.65 కోట్లు తగ్గి రూ.402.20 లక్షల కోట్ల (4.64 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.సెన్సెక్స్ ఉదయం 77 పాయింట్ల (క్రితం ముగింపు 75,735.96) లాభంతో 75,612.61 వద్ద ప్రారంభమైంది. వెంటనే నష్టాల్లోకి జారుకున్న సూచీ, ఒకదశలో 623.55 పాయింట్లు తగ్గి 75,112.41 పాయింట్లకు పడిపోయింది. చివరకు 424.90 పాయింట్ల నష్టంతో 75,311.06 వద్ద ముగిసింది. నిఫ్టీ 117.25 పాయింట్లు కోల్పోయి 22,795.90 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 22,720.30-22,921 పాయింట్ల మధ్య కదలాడింది.సెన్సెక్స్ 30 షేర్లలో 22 నష్టపోయాయి. ఎం అండ్ ఎం 6.07%, అదానీ పోర్ట్స్ 2.57%, టాటా మోటార్స్ 2.46%, సన్‌ఫార్మా 1.60%, పవర్‌గ్రిడ్ 1.52%, జొమాటో 1.48%, ఐసీఐసీఐ బ్యాంక్ 1.41%, ఎస్‌బీఐ 1.11%, అల్ట్రాటెక్ 1.08% డీలాపడ్డాయి. టాటా స్టీల్ 1.88%, ఎల్ అండ్ టీ 1.20%, హెచ్‌సీఎల్ టెక్ 0.75% లాభపడ్డాయి.రెలిగేర్ ఎంటర్‌ప్రైజెస్‌లో నియంత్రిత వాటాను దక్కించుకున్నట్లు బర్మన్ కుటుంబం ప్రకటించడంతో రెలిగేర్ షేరు 18.97% దూసుకెళ్లి రూ.265.30 వద్ద ముగిసింది.బెంబేలెత్తిన

వాహన షేర్లు: విద్యుత్ వాహనాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించడానికి ప్రభుత్వం యోచిస్తోందన్న వార్తల నేపథ్యంలో వాహన కంపెనీల షేర్లు బెంబేలెత్తాయి. మహీంద్రా అండ్ మహీంద్రా అత్యధికంగా 6.07% క్షీణించింది. టీవీఎస్ 3.81%, ఎక్సైడ్ ఇండస్ట్రీస్ 2.64%, అపోలో టైర్స్ 2.49%, టాటా మోటార్స్ 2.46%, అశోక్ లేలాండ్ 2.05%, హీరో మోటోకార్ప్ 1.45%, బజాజ్ ఆటో 1.40%, మారుతీ 0.94%, ఎంఆర్ఎఫ్ 0.71% చొప్పున నష్టాలు నమోదుచేశాయి.

ఎన్ఎస్ఈ సూచీల్లో మార్పులు

ముంబయి: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీల్లోని కంపెనీల షేర్లలో మార్పు, చేర్పులు జరగనున్నాయి. నిఫ్టీ 50 సూచీలో నుంచి భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్), బ్రిటానియా ఇండస్ట్రీస్ కంపెనీల షేర్లను తొలగిస్తున్నారు. వీటి స్థానంలో జియో ఫైనాన్షియల్, జొమాటో షేర్లు చేరనున్నాయి.నిఫ్టీ 100 సూచీలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్, సీజీ పవర్, హ్యుందాయ్ మోటార్ ఇండియా షేర్లను జతచేయనున్నారు. అదానీ టోటల్‌గ్యాస్, భెల్, ఐఆర్‌సీటీసీ, ఎన్‌హెచ్‌పీసీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లను తొలగించనున్నారు.నిఫ్టీ 200 సూచీలో గ్లెన్‌మార్క్ ఫార్మా, మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్, నాల్కో, ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ, ఓలా ఎలక్ట్రిక్, ప్రీమియర్ ఎనర్జీస్, విశాల్ మెగామార్ట్, వారీ ఎనర్జీస్ షేర్లను జతచేయనున్నారు. ఈ సూచీ నుంచి బాల్‌క్రిష్ణ ఇండస్ట్రీస్, డెలివరీ, ఐడీబీఐ బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రా, ఎంఆర్‌పీఎల్, ఎన్ఎల్‌సీ ఇండియా, పూనావాలా ఫిన్‌కార్ప్, సుందరం ఫైనాన్స్, టాటా కెమికల్స్, ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావన్‌కోర్ షేర్లను తొలగిస్తారు. మార్చి 28 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి.దివీస్ లేబొరేటరీస్ జారీ మూలధనంలో 0.0529 శాతానికి సమానమైన 1,40,560 షేర్లను విక్రయించినట్లు ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ ప్రకటించింది. ఈ వార్తల నేపథ్యంలో దివీస్ షేరు బీఎస్‌ఈలో 3.81% కుదేలై రూ.5748.70 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో షేరు రూ.5,687.65 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఔషధాలపైనా సుంకాలు వేస్తామని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో బయోకాన్ 4.17%, లుపిన్ 3.61%, గ్రాన్యూల్స్ 3.48%, లారస్ ల్యాబ్స్ 2.87%, డాక్టర్ రెడ్డీస్ 1.62% చొప్పున నష్టపోయాయి.ఆల్కెమ్‌లో రూ.300 కోట్ల పెట్టుబడులు: దివీస్‌లో షేర్లు అమ్మిన ఎస్‌బీఐ ఎంఎఫ్, మరో ఫార్మా కంపెనీ ఆల్కెమ్ ల్యాబ్స్‌లో రూ.300 కోట్లతో 0.54 శాతానికి సమానమైన 6.41 లక్షల షేర్లను కొనుగోలు చేసింది. ఒక్కో షేరు రూ.4,680 చొప్పున కొనేందుకు రూ.300.32 కోట్లు వెచ్చించింది. ఫలితంగా ఆల్కెమ్‌లో ఎస్‌బీఐ ఎంఎఫ్ వాటా 2.16% నుంచి 2.7 శాతానికి పెరిగింది.

ఎఫ్‌పీఐ విక్రయాలు..లక్ష కోట్లపైనే

కొత్త ఏడాదిలో నష్టాల పరంపర

దేశీయ స్టాక్ మార్కెట్‌ను గత కొన్నాళ్లుగా వరుస నష్టాలు వెంటాడుతున్నాయి. మధ్యలో లాభాల్లోకి వచ్చినా.. మెజారిటీ సెషన్లలో నష్టాల పరంపర కొనసాగుతోంది.దీనికి కారణమేంటని అడిగితే రక్కున చెప్పే మాట.. విదేశీ సంస్థాగత మదుపర్లు విక్రయాలు. కొత్త ఏడాదిలో ఇప్పటికే రూ.1 లక్ష కోట్లపైనే నిధులను వీరు ఉపసంహరించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.గతేడాది డిసెంబర్‌లో దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో రూ.15,446 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసిన ఎఫ్‌పీఐలు.. ఈ ఏడాది జనవరిలో రూ.78,027 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఫిబ్రవరి నెలలో ఇప్పటి వరకు రూ.23,710 కోట్ల విలువైన షేర్ల విక్రయాలు జరిపారు. మొత్తంగా రూ.1.01 లక్షల కోట్ల విలువైన షేర్లను విక్రయించినట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ వెల్లడించింది. గత వారం ఈ అమ్మకాల (ఫిబ్రవరి 17 నుంచి 21 మధ్య) విలువ రూ.2437.04 కోట్లుగా ఉండగా.. అంతకు ముందు వారం ఈ మొత్తం రూ.13,930.48 కోట్లుగా ఉంది. గత వారం ఎఫ్‌పీఐల అమ్మకాలు తగ్గడం వెనుక ఎయిర్‌టెల్ బ్లాక్ డీల్ కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. భారత్‌లో టెస్లా కార్ల ధర ఎంత ఉండొచ్చు? దేశీయ కంపెనీలకు నిజంగా పోటీయేనా? విదేశీ మదుపర్లు తరలిపోవడానికి వివిధ కారణాలు ఉన్నాయి. భౌగోళిక అనిశ్చిత పరిస్థితులు, అమెరికాలో బాండ్ రాబడులు పెరగడం వంటివి కారణాలుగా మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధికార పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అక్కడి ఆర్థిక వ్యవస్థతను బలోపేతం చేయగలరన్న విశ్వాసం కూడా నెలకొనడం భారత్ వంటి అభివృద్ధి చెందిన మార్కెట్ల నుంచి ఎఫ్‌పీఐలు తరలిపోవడానికి ప్రధాన కారణమని అంచనా వేస్తున్నారు.

టెస్లాతో పోటీ తప్పదా?

- భారత్‌లో మస్క్ కార్ల ధర ఎంత ఉండొచ్చు?
- దేశీయ కంపెనీలకు నిజంగా పోటీయేనా?

అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సంస్థ ఇక్కడ నియామకాలు ప్రారంభించిన సంగతి తెలిసిందే.ఈనేపథ్యంలో టెస్లా కార్లు ఏ ధరలో దేశీయంగా తీసుకొస్తారనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ విషయంపై గ్లోబల్ క్యాపిటల్ మార్కెట్ కంపెనీ సీఎల్ఎస్ఏ ఓ నివేదికను విడుదల చేసింది. దిగుమతి సుంకాన్ని 20 శాతం కంటే దిగువకు తీసుకొచ్చినా టెస్లాలో చౌకైన కారు ధర రూ.35 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఉంటుందని అంచనా వేసింది.ప్రస్తుతం అమెరికాలో టెస్లా తన చౌకైన మోడల్ 3 కారు దాదాపు 35 వేల డాలర్లు (సుమారు రూ.30.4 లక్షలు)గా ఉందని సీఎల్ఎస్ఏ తన నివేదికలో తెలిపింది.



భారత్‌లో దిగుమతి సుంకాల్ని 15-20 శాతానికి తగ్గించడంతో పాటు, రోడ్ ట్యాక్స్, బీమా వంటి అదనపు ఖర్చులు కలిపితే ఈ మోడల్ ధర 40 వేల డాలర్లు (సుమారు రూ.35-40 లక్షలు)గా ఉండొచ్చని పేర్కొంది. దేశీయంగా మహీంద్రా ఎక్స్ఈవీ 9ఈ, హ్యుందాయ్ ఇ-క్రెటా, మారుతీ సుజుకీ ఇ-విటారా.. వంటి దేశీయ ఈవీ తయారీ సంస్థలు విక్రయించే మోడళ్లతో పోలిస్తే ధర 20-50 శాతం ఎక్కువే. కాబట్టి ప్రైస్ సెగ్మెంట్‌లో భారత్‌లోని ఈవీ సంస్థలకు ఇది పోటీగా నిలిచే అవకాశం లేదని నివేదిక అభిప్రాయపడింది. ఒకవేళ టెస్లా రూ.25 లక్షల ధరతో ప్రత్యేకంగా ఎంట్రీ-లెవల్ మోడల్‌ను భారత్‌లో తీసుకొస్తే.. అప్పుడు ఆ ధరలో కార్లను విక్రయిస్తున్న మహీంద్రా అండ్ మహీంద్రాతో టెస్లాకు పోటీ ఇచ్చే అవకాశం ఉంది. ఈ కారణంతోనే నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో ఎంఅండ్ఎం షేర్లు నష్టపోయాయి. అయితే భారత్‌లో ఈవీ వినియోగం.. చైనా, యూరప్, అమెరికా కంటే తక్కువ ఉండడం వల్ల టెస్లా ఎంట్రీ భారత వాహన సంస్థలపై గణనీయమైన ప్రభావం చూపబోదని నివేదిక తెలిపింది.అంతేకాదు.. భారత్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350 కంటే హార్లే డేవిడ్‌సన్ ఎక్స్440 ధర 20 శాతం అధికం. రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350 నెలకు 28 వేల యూనిట్లు విక్రయాలు జరుగుతుంటే.. హార్లే బైక్స్ కేవలం నెలకు 1500 యూనిట్లు మాత్రమే అమ్ముడవుతున్నాయి. ముఖ్యంగా భారత్ వంటి దేశాల్లో ధరను చాలా కీలకంగా పరిగణనలోకి తీసుకుంటారని నివేదిక అభిప్రాయపడింది.

భారత్‌లోకి 'ఏఐ ఏజెంట్'..

ఓపెన్ ఏఐ నుంచి మరో ఆవిష్కరణ

చాట్‌జీపీటీని ప్రపంచానికి పరిచయం చేసిన ఓపెన్‌ఏఐ సంస్థ చాట్ బాట్ సేవలతో సంచలనం సృష్టించింది. కృత్రిమ మేధ సేవల్ని మరింత మెరుగ్గా అందించేందుకు తాజాగా ఏఐ ఏజెంట్ సదుపాయాన్ని తీసుకొచ్చింది .మనుషులకు వర్చువల్ సహోద్యుగులుగా మారే ఏఐ ఏజెంట్ సేవల్ని కొన్ని దేశాల్లో అందుబాటులోకి తెచ్చింది. ఈ విషయాన్ని కంపెనీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది.యూజర్లు ఇచ్చే ప్రాంప్ట్ ఆధారంగా ఆన్‌లైన్‌లో ఆటోమెటిక్‌గా పనులు నిర్వహించే సామర్థ్యంతో ఈ ఏఐ ఏజెంట్ పనిచేస్తుంది. ఇప్పటికే అమెరికాలో చాట్‌జీపీటీ ప్రో యూజర్లకు మాత్రమే ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. తాజాగా భారత్ సహా ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, యూకేలోనూ సేవల్ని యాక్సెస్ చేసే సదుపాయం కల్పించింది. అయితే ప్రస్తుతం ఐరోపా దేశాల్లో ఈ సేవలు అందుబాటులోకి తీసుకురాలేదని త్వరలోనే తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఓపెన్‌ఏఐ తెలిపింది.సంక్లిష్టమైన ఆన్‌లైన్ టాస్కులు ఆటోమెటిక్‌గా నిర్వహించగలిగే సామర్థ్యంతో రూపొందించిన ప్రత్యేక ఏఐ మోడల్ ఇది. ఆపరేటర్ కంప్యూటర్- యూజింగ్ ఏజెంట్ ఆధారంగా ఈ ఏఐ ఏజెంట్ పనులు నిర్వర్తిస్తుంది. జీపీటీ- 4నీ, నీ3 మోడల్‌లోని అధునాతన నైపుణ్యాలు కలిగి ఉంటుంది. ఓ ప్రత్యేక బ్రౌజర్‌లో ఈ ఏఐ ఏజెంట్ పనిచేస్తుంది. యూజర్లు ఇతర కార్యకలాపాలపై దృష్టిసారించేటప్పుడు స్వతంత్రంగా పనులు నిర్వర్తించగల సామర్థ్యం ఉండటం విశేషం.

బుల్డోజర్ కాన్వాయ్‌తో పెళ్లి ఊరేగింపు..

జనంసాక్షి:నేటి సమాజంలో వివాహాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వినోద కార్యక్రమాలు నిర్వహిస్తూ..లగ్జరీ కార్లలో లేదా గుర్రాలపై పెద్దఎత్తున ఊరేగింపులు చేపడుతున్నారు.కొందరు ట్రెండ్‌ను ఫాలో అవుతుంటే, మరికొందరు కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం బుల్డోజర్లు ఎక్కువగా వినియోగిస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో యూపీలోని ఝాన్సీలో ఓ పెళ్లి ఊరేగింపు ప్రజల దృష్టిని ఆకర్షించింది. వధువు కుటుంబం పెళ్లి ఊరేగింపులో కార్లకు బదులుగా బుల్డోజర్ కాన్వాయ్‌ను ఏర్పాటుచేసింది. వధువు కరీష్మా కోసం వరుడు రాహుల్‌యాదవ్ కారులో వేచిఉండగా అతడి మామ బుల్డోజర్ కాన్వాయ్‌ను ఏర్పాటుచేశారు.తమ కుమార్తె పెళ్లి ఊరేగింపులో వినూత్నంగా ఏదైనా చేయాలని అనుకున్నామని వధువు తండ్రి రామ్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో బుల్డోజర్‌కు మంచి ఆదరణ ఉండడంతో.. తమవద్ద ఉన్న పన్నెండు బుల్డోజర్లను కాన్వాయ్‌గా వినియోగించాలని అనుకున్నామని తెలిపారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు ఈ 'బుల్డోజర్ వెడ్డింగ్' ఐడియాను మెచ్చుకుంటున్నారు.కొంతకాలంగా బుల్డోజర్ న్యాయం పేరుతో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారి ఇళ్లను కూల్చివేసే ప్రక్రియను పలు రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. యోగి ప్రభుత్వం విరివిగా చేపట్టిన ఈ 'బుల్డోజర్' చర్యలు హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన హరియాణా, మహారాష్ట్ర రాష్ట్రాల ఎన్నికల్లో ప్రచార రథాలుగానూ జేసీబీలే దర్శనమిచ్చాయి.

ముగింపు వేళ..

కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

జనంసాక్షి:ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దీంతో ఆఖరి వారంలో పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు.పవిత్ర త్రివేణి సంగమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య దాదాపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

ఉక్రెయిన్‌లో అరుదైన ఖనిజాలపై ట్రంప్ కన్ను

జెలెన్‌స్కీ నో చెప్పాడని.. బెత్తం తీసుకొచ్చిన అమెరికా..? ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధాన్ని ముగించడం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.అదే సమయంలో ఉక్రెయిన్‌లోని అరుదైన భూగర్భ ఖనిజాలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా అమెరికా నుంచి హెచ్చరికలు వచ్చినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి రష్యా దాడి మొదలైన దగ్గరి నుంచి ఉక్రెయిన్‌లో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. ఇది కీవ్ బలగాలకు ఎంతో ఉపయోగపడుతోంది. ఇటీవల ఉక్రెయిన్‌లో యూఎస్ దౌత్యవేత్త, జెలెన్‌స్కీ మధ్య జరిగిన సమావేశంలో ఈ అంశం గురించి ప్రస్తావన వచ్చినట్లు తెలుస్తోంది. ఖనిజాలకు సంబంధించి ఒక ఒప్పందం కుదుర్చుకోకుంటే.. ఆ సేవలు నిలిపివేస్తామని బెదిరించినట్లు సమాచారం. "స్టార్‌లింక్‌పై ఉక్రెయిన్ నడుస్తోంది. అది దూరమైతే జెలెన్‌స్కీకి పెద్ద ఎదురుదెబ్బే అవుతుంది" అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ఉక్రెయిన్‌లో ఉన్న అరుదైన భూగర్భ ఖనిజాలు వెలికితీసేందుకు గాను ఆ దేశంతో ట్రంప్ 500 బిలియన్ డాలర్ల మేరకు డీల్‌ను ప్రతిపాదించినట్లు బ్రిటన్‌కు చెందిన ఓ వార్తాపత్రిక పేర్కొంది. ఉక్రెయిన్‌లోని అరుదైన ఖనిజాలతోపాటు చమురు, గ్యాస్, పోర్టులు, మౌలిక సదుపాయాలు సహా ఆ దేశంలోని సగభాగం సహజ వనరులపై తమకు ఆధిపత్యం ఇవ్వాలని అమెరికా కోరింది. ఉక్రెయిన్ నుంచి కోరుతున్న మొత్తం రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ, జపాన్‌లపై విధించిన ఆంక్షల కంటే ఎక్కువని సదరు వార్తా సంస్థ పేర్కొంది.ఈ ఒప్పందం కుదిరితే.. ఉక్రెయిన్‌లో భవిష్యత్ పెట్టుబడి ప్రాజెక్టుల నిబంధనలను నిర్ణయించడంలో అమెరికన్ ఫండ్ నియంత్రణ సాధించే అవకాశం ఉందని తెలిపింది. ఏవిధంగా చూసినా, దీనివల్ల యూఎస్‌కే ఎక్కువ మేలు చేకూరే అవకాశం ఉండడంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ డీల్‌ను తిరస్కరించినట్లు వెల్లడించింది. ఖనిజ నిక్షేపాల్లో వాషింగ్టన్‌కు వాటా ఇచ్చేందుకు ఉక్రెయిన్ త్వరలోనే అంగీకారం తెలిపే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ కథనం వెలుగులోకి వచ్చింది.రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే దిశగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సౌదీ అరేబియా వేదికగా రష్యాతో చర్చలు జరిపిన విషయం తెలిసిందే.ఈనేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కీవ్, మాస్కో మధ్య యుద్ధం ఆగిపోవాలంటే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కలవాల్సిన అవసరం ఉందని అమెరికా అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. లక్షలాది మంది ప్రజల చావులు ఆగాలని కోరుకుంటున్నాం కాబట్టి వారు తప్పక కలిసి తీరాలని అన్నారు. తాము చేసుకున్న ఒప్పందం ప్రకారం ఖనిజ నిక్షేపాల్లో వాషింగ్టన్‌కు వాటా ఇచ్చేందుకు ఉక్రెయిన్ త్వరలోనే అంగీకారం తెలిపే అవకాశం ఉందని వెల్లడించారు.యుద్ధం మొదలైనప్పటినుంచి ఇప్పటివరకు అమెరికా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధ, ఆర్థికసాయం అందించిందని అన్నారు. బైడెన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఆ దేశానికి అగ్రరాజ్యం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. దానికి ప్రతిగా ఉక్రెయిన్ తన వద్ద ఉన్న విస్తారమైన సహజ వనరులను యూఎస్ కంపెనీలకు అందించాలని ట్రంప్ కోరారు. ఈ ఒప్పందానికి జెలెన్‌స్కీ సానుకూలంగా స్పందించారని అన్నారు. ఉక్రెయిన్‌లో ఉన్న అరుదైన భూగర్భ ఖనిజాలు వెలికితీసేందుకు గాను ఆ దేశంతో ట్రంప్ 500 బిలియన్ డాలర్ల మేరకు డీల్‌ను ప్రతిపాదించినట్లు బ్రిటన్‌కు చెందిన ఓ వార్తాపత్రిక ఇటీవల పేర్కొంది. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా-రష్యాల మధ్య చర్చలు మొదలైన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ భాగస్వామ్యం లేకుండా ఆ రెండు దేశాల విదేశాంగ మంత్రులు తొలివిడత సమాలోచనలు జరిపారు. చర్చల్లో ఉక్రెయిన్ అధికారులు మాత్రం పాల్గొనలేదు. ఇదే అంశంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల మాట్లాడుతూ.. కీవ్ భాగస్వామ్యం లేకుండా జరిగే ఈ చర్చల ద్వారా ఎటువంటి నిర్ణయం వెలువడినా దానిని అంగీకరించమని

జాతీయం అంతర్జాతీయం

మిస్టరీ మరణాలు

జీఎస్టీ అధికారి ఇంట్లో కలకలం

జనంసాక్షి:కేంద్ర ప్రభుత్వంలో ఉన్నతహోదాలో ఉన్న ఓ అధికారి ఇంట్లో మరణాలు మిస్టరీగా మారాయి. ఆయనతో పాటు తల్లి, సోదరి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.కేరళలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. మనీశ్ విజయ్ కొచ్చిలో సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆఫీసుకు నాలుగు రోజులు సెలవులు పెట్టారు. అవి పూర్తయిన తర్వాత కూడా ఆయన తిరిగి విధుల్లోకి రాలేదు. దాంతో మనీశ్‌ను కలిసేందుకు స్నేహితులు ఎర్నాకుళం జిల్లాలోని అతని క్వార్టర్స్‌కు వెళ్లి చూశారు. కానీ అక్కడికి వెళ్లగానే దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసులు వచ్చి తలుపులు తీయగా మనీశ్ ఒక గదిలో, ఆయన సోదరి షాలిని మరో గదిలో ఉరికి వేలాడుతూ కనిపించారు. వారి తల్లి వేరే గదిలో మంచంపై నిర్జీవంగా కనిపించింది. ఆ మృతదేహాన్ని తెల్లని వస్త్రంలో చుట్టి పూలు చల్లినట్లుగా ఉంది. పక్కనే వీరు ముగ్గురూ దిగిన ఫొటో ఉంది. దీంతో ఈ ఘటన అనుమానాలకు దారితీసింది. ఆమె ముందే చనిపోయి ఉండొచ్చని, లేకపోతే ముందే చంపేసి, వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.కొద్దిరోజుల క్రితమే వారు మృతి చెందినట్లు కొచ్చి పోలీస్ కమిషనర్ మీడియాకు వెల్లడించారు. ఫొరెన్సిక్ పరీక్ష తర్వాత ఈ మరణాలకు గల కారణాలు తెలుస్తాయన్నారు. అలాగే ఒక గదిలో డైరీని గుర్తించారు. విదేశాల్లో ఉన్న సోదరికి తమ మరణం గురించి సమాచారం ఇవ్వాలని, ఇంట్లో ఉన్న అన్ని పత్రాలను ఆమెకు అందించాలని కేరళ పోలీసులను ఉద్దేశించి అందులో పేర్కొన్నట్లు సమాచారం.మనీశ్ కుటుంబం స్వరాష్ట్రం ఝార్ఖండ్. ఆయన గతంలో కోళికోడ్ ఎయిర్‌పోర్ట్‌లో కస్టమ్స్ విభాగంలో పనిచేశారు. తర్వాత సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగానికి బదిలీ అయ్యారు. కొద్దినెలల నుంచి ఆయనతో పాటు తల్లి, సోదరి కూడా ఉంటున్నారు. ఇక షాలిని ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో తొలిర్యాంకు సాధించారు. ఆ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు సంబంధించిన కేసును సీబీఐ విచారిస్తోంది. ఈ కేసులో ఆమె నిందితురాలిగా ఉన్నారు. దీంతో మనస్తాపానికి గురై వీరి కుటుంబం ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

విరిగిన సీటులోనే కేంద్రమంత్రి ప్రయాణం

ఎయిర్ ఇండియాపై శివరాజ్ సింగ్ చౌహాన్ ఫైర్

జనంసాక్షి:ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి మ

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
23 ఫిబ్రవరి 2025

విద్యార్థులపై ఆర్టీసీ అధికారుల చిన్నచూపు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : ఆర్టీసీ అధికారులు విద్యార్థులపై చిన్న చూపు చూస్తున్నారని, చదువులకు దూరమైతున్న విద్యార్థులను ఆదుకోవాలని శనివారం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ లింగంపేట్ నుండి గాంధారికి మూడు ఇప్పుడు రావలసిన ప్రస్తుతం రెండు ట్రిప్పులు మాత్రమే వస్తుందని దీనివలన విద్యార్థులకు అనేక తిప్పలు ఏర్పడుతున్నాయని జాయింట్ కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సు. కామారెడ్డి ఆర్టీసీ డిఎం పై చర్యలు తీసుకోవాలని, జాయింట్ కలెక్టర్ కలిసిన విద్యార్థులు విన్నవించారు.కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల నుండి గాంధారి వరకు ఆర్టీసీ బస్సులు మూడు ట్రిప్పులు ఆర్టీసీ బస్సు నడపాల్సి ఉంది కానీ ఆర్టీసీ డిఎం లింగంపేట్ నుండి గాంధారి వరకు ఉదయం, సాయంత్రం ఒకో ట్రిప్పు వస్తుందని అదికూడా సమయానికి ఆర్టిసి బస్సు రావడంలేదని ఆర్టీసీ బస్సు కోసం సాయంత్రం నాలుగు పది నుండి రాత్రి 7

గంటల వరకు వేచి చూస్తున్నామని. ఆర్టీసీ డిఎంకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించడం లేదని, విద్యార్థులు తెలిపారు. రామలక్ష్మణ పల్లె, విద్యార్థులు, గ్రామస్తులు, కామారెడ్డి డిఎంకు ఎన్నిసార్లు వినతి పత్రం అందజేసిన ఏమాత్రం స్పందించడం లేదని రామలక్ష్మణ పల్లె వాళ్ళు నల్లమడుగు పాఠశాలకు 150 మంది పిల్లల్ని నిత్యం చదువుకోవడానికి వెళుతుంటారని పాఠశాల పిల్లలకు సమయానికి బస్సు పంపండి అని కామారెడ్డి ఆర్టీసీ డిఎం కు మొరపెట్టుకుంటే మేడం మాటలు నేను వెయ్యను మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అవసరమైతే నన్ను ట్రాన్స్ఫర్ చేయండి కానీ నేను బస్సు పంపే పరిస్థితి లేదని కరాకండిగా తన మొండి వైఖరిని వెల్లడించడంతో కలెక్టర్కి విన్నవించడానికి గ్రామం నుండి 100 మందితో గ్రామ పెద్దలు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కామారెడ్డి ఆర్టీసీ డిఎం కు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఫోన్ ద్వారా లింగంపేట్ నుండి గాంధారి కి మూడు ట్రిప్పులు ఆర్టీసీ బస్సు నడపాలని ఫోన్ ద్వారా ఆర్టీసీ డిఎంకు సమాచారం ఇవ్వగా వేస్తానని చెప్పి ఇప్పుడు ఆర్టీసీ బస్సు మూడు ట్రిప్పులు కాదు ఒక్క ట్రిప్పు కూడా ఆర్టీసీ బస్సు సమయానికి రావడం లేదని విద్యార్థులు వాపోతున్నారు కామారెడ్డి ఆర్టీసీ డిఎం ఇకనైనా స్పందించి ఆర్టీసీ బస్సు నల్లమడుగు గాంధారి రోడ్ గుండా ఒక్క రోజుకు ఐదు ట్రిప్పులు తగ్గకుండా వేస్తే బాగుంటుందని గ్రామస్తులు విద్యార్థులు డిమాండ్ చేశారు బస్సు వెయ్యకుంటే కామారెడ్డి బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో ధర్నాలను నిర్వహిస్తామని విద్యార్థులు హెచ్చరించారు. వారి వెంట గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముమ్మరంగా మల్క కొమరయ్య ప్రచారం

పెద్దపల్లి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గరపడడంతో కరీంనగర్-మెదక్-నిజమాబాద్-ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ కాలేజీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొంత జిల్లాలో ప్రచారం చేయడం సంతోషంగా ఉందన్నారు. చిన్నప్పుడు ఈ ప్రాంతంలోనే చదవుకున్నట్లు తెలిపారు. చిన్నప్పుడు చదువు చెప్పిన టీచర్ల వల్లే ఇవాళ గొప్పస్థాయిలో ఉన్నట్లు చెప్పారు. టీచర్ల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని.. తనన ఎమ్మెల్సీగా గెలిపిస్తే వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. గతంలో ఎమ్మెల్సీలుగా గెలిచినవారంతా టీచర్ల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. సిద్ధాంతాలు కలిగిన బీజేపీ నుంచి పోటీ చేస్తున్న తాను పార్టీలు, జెండాలు మార్చే ప్రసక్తే లేదన్నారు. టీచర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాడతానని హామీ ఇచ్చారు. అనంతరం తపస్(టీపీయూఎస్) జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. టీచర్స్

ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య పెద్దపల్లి జిల్లాకు చెందిన వ్యక్తి కావడం సంతోషంగా ఉందన్నారు. తన మూలాలు మర్చిపోకుండా పుట్టిన గడ్డ కోసం ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. గత 40ఏళ్లుగా విద్యారంగంలో ఉన్న కొమరయ్యకు టీచర్ల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని.. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన్ని గెలిపించాలని కోరారు.

కృష్ణవేణి విద్యార్థులను అభినందించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు ఎండి సిరాజ్ హుస్సేన్, శక్తి స్వరూప్ సాత్విక్ లను శనివారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అభినందించారు. 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్ 17 విభాగంలో కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్న సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అభినందించి, జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ జాఫర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అవగాహన ఉన్న వారికి అవకాశం ఇవ్వండి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : సమాజంపై పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలిని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మేల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. శనివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఉదయం ఓల్డ్ కలెక్టరేట్ గ్రౌండ్‌లో, పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో వాకర్స్‌తో ములాకత్ అయ్యారు. పట్టణంలోని పలు విద్యాసంస్థలను సందర్శించారు. భోదన్ పట్టణంలో పలు విద్యాసంస్థలను సందర్శించి పట్టభద్రులను కలిసి ఓట్లును అభ్యర్థించారు. నిజమాబాద్‌లోని హోటల్‌లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రసన్న హరికృష్ణ మీ అందరి కుటుంబ సభ్యుడు, సమాజం పట్ల, పట్టభద్రుల సమస్యలపై ఎవరికి అవగాహన ఉన్నదని ఎవరికి స్పష్టత ఉన్నది అన్న విషయాన్ని గుర్తించి వారికి ఓటు వేయండి అన్నారు. ఈ సందర్భంగా పలు సంఘాలు, వాకర్స్ అసోసియేషన్స్, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, పట్టభద్రులు హరికృష్ణకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమం లో నిజామాబాద్, బోధన్ స్థానిక పట్టభద్రులు, విద్యార్థులు, ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

గెలిచిన వెంటనే ప్రభుత్వంపై యుద్ధం స్టార్ట్ చేస్తాం..

- బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీకు ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్
- నేను గెలిస్తే నా వేతనమంతా స్కూల్స్ అభివృద్ధికే ఇచ్చేస్తానని ప్రకటించిన అంజిరెడ్డి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : నమ్మక ద్రోహం నయవంచనకు పోరాటాలకు, ధర్మ రక్షణకు మధ్య ఎమ్మెల్సి ఎన్నికలు జరగబోతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. 6 గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నయవంచన, నమ్మక ద్రోహానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రాడ్యుయేట్, టీచర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు గెలిచిన వారం రోజుల్లోనే దీక్షలు, ఉద్యమాలతో కాంగ్రెస్ సర్కార్‌పై యుద్ధం ఆరంభిస్తామని ప్రకటించారు. తనకు కేంద్ర మంత్రి పదవి ముఖ్యం కానేకాదని, ప్రజలే తనకు ముఖ్యమని చెప్పారు. మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన హైదరాబాద్ లో ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ, ఇయాళ బీసీ జపం చేయడం సిగ్గు చేటన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పచ్చీస్ ప్రభారీల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో పాటు ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, గోపి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్,

వాసాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఏ అభ్యర్థిని నిలబెట్టినా గెలిపించే బాధ్యత మాదేనని నిరూపిస్తూ ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసిన కార్యకర్తలకు అభినందనలు , ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు రావడం తథ్యం అని ప్రజలు బీజేపీకి ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారని టీచర్, గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేసేలా కష్టపడాలని ఎందుకంటే ఓటు అడిగే అర్హత బీజేపీకి మాత్రమే ఉందని బీజేపీ గెలుపును కూడా ఎవ్వరూ ఆపలేరని అన్ని సర్వేల్లోనూ అంజిరెడ్డి ముందస్తులో ఉన్నారని రెండో స్థానం కోసమే కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ఉపవాస దీక్షలు నేపథ్యంలో ముందస్తు సౌకర్యాల ఏర్పాట్లు చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో ప్రభుత్వ పరంగా చేపట్టే సౌకర్యాలను ముందస్తు ఏర్పాట్లతో సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎస్పీ తో కలిసి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ప్రారంభం సందర్భంగా త్రాగునీరు, శానిటేషన్, నిరంతర విద్యుత్ సరఫరా, వీధి లైట్లు, తదితర ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, త్రాగు నీటి సమస్య తలెత్తకుండా నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బోర్లు, పైప్‌లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. ప్రతీ సంవత్సరం చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అదనపు నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు తెలిపారు. నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈకి

సూచించారు. సహృత్ భావంతో పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. మత పెద్దలు మాట్లాడుతూ, తెల్లవారు జామున ప్రార్థన సమయానికి ముందే నీటి సరఫరా చేయాలనీ కోరారు. మసీదుల వద్ద షేడ్ నెట్ లను, వీడిలైట్ లను ఏర్పాటుచేయాలని కోరారు. పండుగ సామానులు కొనుగోలుకు రాత్రి వేళల్లో దుకాణాలు ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు ఎస్పి చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దేవేందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కామన్ మెనూ డైట్‌ను కట్టుదిట్టంగా అమలు చేయాలి

మంథని, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ బాలికల మంథని మండలం కూచి రాజు పల్లి గ్రామంలోని

మైనారిటీ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ అధికారి బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి , భాగ్య లక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లిలోని నిర్మలా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ డే వేడుకలలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు.ఆనాడు చదువుకుందాం అంటే సౌకర్యాలు లేని సందర్భంలో ఇప్పుడు సకల సౌకర్యాలు ఉన్నాయని చక్కగా చదువులో రాణించి తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు.విద్యా వలన జీవితంలో మంచిని స్వీకరించి చెడును వదిలేయన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలోని సృజనాత్మను వెలికి తీసి వారిని ఆయా రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాలలో పేద విద్యార్థులకు ప్రాధన్యత ఇవ్వలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో విద్యావ్యవస్థల పెను మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు రాణించాలన్నారు.ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

కష్టపడి కాదు.. ఇష్టపడి చదవాలి..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : రానున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులందరు చక్కటి ప్రణాళికతో, ఎటువంటి భయం,ఒత్తిడి లేకుండా ఇష్టపడి చదివితే.. 10 జీపీఏ సాధ్యం అవుతుంది అని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు,రిటైర్డ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,కవి, రచయిత డా మధుసూదన్ రెడ్డి అన్నారు.శనివారం వేములవాడలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని పదవతరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ లు నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ఇపుడు కష్టపడి చదివితేనే భవిష్యత్లో మంచి స్థానం సంపాదించుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా బన్నాజీ,లయన్ మానువాడ శంకర్, ఉపాధ్యాయులు కృష్ణ, యాదగిరి, హరికృష్ణ, జయంత్, సత్యనారాయణ, బాబురాజ్, మాధవి, సరిత, రాధిక, సరళ, స్వాతి, అరుంధతి, సవిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు

మంథని, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని మైదుపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవం, రచ్చపల్లి గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ధ్వజ శిఖర యంత్ర స్థిర ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమములో , పోచమ్మ వాడ లో శివనాగేంద్ర దేవాలయ ప్రాంగణంలో ఉత్తర బోయలింగం జీర్ణోధారణ, పునః ప్రతిష్టాపన కార్యక్రమములో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ

- కరీంనగర్ స్ట్రాంగ్ రూమ్ కు 15 జిల్లాల బ్యాలెట్ బాక్సులు
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న 15 జిల్లాల్లోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.15 జిల్లాల పరిధిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్స్‌లో రిసెప్షన్ కేంద్రం కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఉంటుందని అన్నారు. అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కరీంనగర్ కి పంపించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, భారీ పోలీసు బందోబస్తు మధ్య ఈ ప్రక్రియ జరగాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా పోలైన ఓట్ల బ్యాలెట్ బాక్సులను జిల్లా ఖజానా కార్యాలయంలో ఉంచాలని, కౌంటింగ్ రోజు ఉదయంలోగా ఆ బాక్సులను కరీంనగర్ లోని కౌంటింగ్ కేంద్రానికి తరలించాలని తెలిపారు. కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో రిసెప్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాల వారీగా, గ్రాడ్యుయేట్, టీచర్స్ వారీగా కౌంటర్లు ఉంటాయని బ్యాలెట్ బాక్సులు సంబంధిత కౌంటర్లలో సమర్పించాలని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కి సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటుకు ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ విధానంలో ఏవైనా సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ లోని ప్రత్యేక అధికారిని సంప్రదించాలని సూచించారు. పోలింగ్ కు అవసరమైన మెటీరియల్ కరీంనగర్ నుండి పంపిస్తున్నామని, వాటిని వివిధ జిల్లాలోని ఎన్నికల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా అనుమతులు కావాలంటే వాటిని జారీ చేసే లేదా తిరస్కరించే అధికారం

ఏఆర్ఓలకు ఉందని అన్నారు. పోలింగ్ సమయానికి 48 గంటల ముందు వరకు మాత్రమే ప్రచారాలకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ మొదలు ఫలితాలు వెల్లడి వరకు ఏఆర్వోలు అందుబాటులో ఉంటూ ఎన్నికలను పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫోల్ దేశాయ్, వీఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

ఎండకు వన్యప్రాణుల విల విల

- దాహానికి బలవుతున్న జంతువులు
- ఆకురాలుతున్న అడవులు
- వేసవి వచ్చిందంటే వన్యప్రాణులకు పెను సవాలే..

అదిలాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : వేసవికాలం వచ్చిందంటే అడవుల్లో జీవించే పక్షులు వన్యప్రాణులకు పెను సవాలుగా మారుతుంది. ఎందుకంటే ప్రధానంగా వాటికి తాగేందుకు నీరు దొరక్క తీవ్ర నీటి సమస్య ఏర్పడుతుంది. దీంతో దాహం కోసం అడవిని వీడుతున్నాయి. ఎండాకాలం ఆరంభ దశలోనే ఎండలు మండి పోతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆడవులన్ని ఆకురాలిపోయి మోడు వారి పోయి కనిపిస్తున్నాయి. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే వచ్చే మూడు నెలల్లో ఎండలు ముదిరితే ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా జిల్లా అడవుల్లో వివిధ రకాల వన్యప్రాణులు తల దాచుకుంటున్నాయి. ఇంకా అనేకమైన పక్షి జాతులు సందడి చేస్తుంటాయి. అందులో కొన్ని అరుదైన పక్షులు ఎవరి కంట పడకుండా అడవి లోపల్నే ఉంటూ జీవిస్తున్నాయి.. ప్రస్తుతం అడవులన్నీ ఎండిపోతుండడంతో అందులో జీవించే వన్యప్రాణులకు పక్షులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకపోలేదు. అడవుల్లో ఉన్న చెరువులు, వాగులు, కుంటలు అడుగంటడంతో వాటికి మంచి నీటి సమస్య ఏర్పడుతుంది. దీంతో మూగ జీవాలు దాహం కోసం విల విల లాడుతున్నాయి. అడవిలో ఎక్కడ కూడ నీరు దొరకకపోవడంతో నీటి కోసం సమీప గ్రామాలకు పోతున్న తరచూ చోటు చేసుకుంటున్న సందర్భాలు నెలకొంటున్నాయి. దీంతో కొన్ని రోడ్డు దాటుతూ, మరికొన్ని ఊరుకుక్కల దాడిలో,మరికొన్ని వేట గాళ్ళ బారిన పడి మృత్యువాత పడుతున్నాయి. ఫలితంగా వన్య ప్రాణులు మెల్ల మెల్లగా అంతరించి పోతున్నాయి. ఎండాకాలం వచ్చిందంటే అడవుల్లో జీవించే వన్యప్రాణులకు నీరు దొరక్క ప్రాణ సంకటంగా మారుతుంది. అప్పుడప్పుడు మంచి నీటి కోసం చుక్కల దుప్పులు, నీలుగాయిలు, ఎలుగు బంటులు, దగ్గరలో ఉన్న పల్లెల్లో వస్తూ వెళు ్తంటాయి. పక్కనే ఉన్న మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ పులుల అభయారణ్యంలో ఉన్న పులులు సైతం దాహం తీర్చు కోవడం కోసం కూత వేటు దూరం బోర్డర్ లో ఉన్న గొల్ల ఘడ్ తాంసి గ్రామ శివారులో ఉన్న పెన్‌గంగా నది ప్రాంతంలో అప్పుడప్పుడు జిల్లాకు వస్తూ పోతుంటాయి. ఇలా వన్య ప్రాణులు నివసిస్తున్న ఇలాకాలో తరచూ తాగేందుకు నీరు దొరకక పోవడంతో వన్యప్రాణులకు పెద్ద సమస్యగా మారింది. అడవుల్లో వాటికోసం ప్రత్యేకంగా సాసర్ పిట్ లు ఏర్పాటు చేసి వాటిలో నీరు ఎప్పుడూ అందుబాటులో ఉంచితే వన్యప్రాణులు బయటకు రాకుండా ఉంటాయి. లేదంటే నీరు లభించక ప్రమాదం బారిన పడే అవకాశం లేకపోలేదు. ముఖ్యంగా వివిధ రకాల పక్షులు మంచి నీరు దొరకక పోవడం వల్లే మనకు తెలియకుండా కనుమరుగు అవుతున్నాయి. వేసవిలో రాత్రి వేళల్లో వన్య ప్రాణులు అడవుల్లో కుంటల వద్ద దాహాన్ని తీర్చు కోవడం కోసం వస్తూ పోతుంటాయి. కావున ప్రభుత్వం యుద్ధ ప్రాతి పాదికన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా తగిన చర్యలు చేపట్టి సత్వరమే అడవుల్లో ఎక్కడ నీటి సమస్యతో వన్యప్రాణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయో అటువంటి స్థలాలను గుర్తించి వన్య ప్రాణుల దాహార్తిని తీర్చాల్సిన అవసరం ఉంది. లేదంటే వన్యప్రాణులు, పక్షి జాతులు త్రాగెందుకు మంచి నీరు దొరక్క మృత్యువాత పడే అవకాశం ఉంది.

పొంచి ఉన్న వేటగాళ్ల ముప్పు

ఎండాకాలం అడవుల్లో చుక్క నీరు దొరకక పోవడంతో కొన్ని సందర్భాల్లో కొన్ని రకాల వన్యప్రాణులు ముఖ్యంగా జింకలు దాహం తీర్చుకోవడం కోసం ఆడవిని దాటి బయటకు వస్తుంటాయి. అటువంటి సమయంలో కొంత మంది వన్య ప్రాణులను వేటాడే వేటగాళ్లు మాటు వేసి సమయం చూసి వాటిని వేటాడే అవకాశం లేకపోలేదు. వన్యప్రాణులు వేటగాళ్ల బారిన పడకుండా వాటిని కాపాడేందుకు సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రైతులకు బోనస్ చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ ధర్నా

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ వడ్లకు క్వింటాలుకు 5 వందల రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించి రైతులను మోసం చేసారని మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు పేర్కొన్నారు. శనివారం నాడు మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక మంచిర్యాల నియోజకవర్గంలోనే రైతులకు బోనస్ కింద రావల్సిన 98% శాతం డబ్బులు చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచిర్యాల నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలను మోసం చేసే క్రమంలో సన్నవడ్లు, దొడ్డు వడ్లు అని చెప్పకుండా కేవలం వడ్లకు 500 రూపాయల బోనస్ అని చెప్పి గెలిచిన తర్వాత కేవలం సన్నా వడ్లకు మాత్రమే పరిమితం చేసి రైతులను మోసం చేసారని ఆరోపించారు. ఒక మంచిర్యాల నియోజకవర్గములోనే 20 కోట్ల బోనస్ రూపాయలు రైతులకు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. బోనస్ ఏదైతే ఉందో దాని ప్రకారం, సన్న వడ్లకే బోనస్ ఇస్తే 7 కోట్ల 49 లక్షల రూపాయలు మంచిర్యాల నియోజకవర్గంలోని 2291 మంది రైతులకు ఇవ్వాలి కానీ 75 రోజుల క్రితం కేవలం 39 మందికి, కేవలం 18 లక్షల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు . ఇంకా ఏడున్నర కోట్ల రూపాయలు మంచిర్యాల నియోజకవర్గ రైతులకు బోనస్ డబ్బులు చెల్లించవలసి ఉందని పేర్కొన్నారు. 500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరోజు 2,252 మంది రైతులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు పెద్దలు మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు గారు, యువ నాయకులు నడిపెల్లి విజిట్ కుమార్, అదేవిధంగా మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, అదేవిధంగా సీనియర్ నాయకులు కాసనగుట్ల లింగన్న, గొల్ల రాయమల్లు, పసర్తి అనిల్, పొండేటి శ్రీనివాస్ గౌడ్, పాదం శ్రీనివాస్, మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు అందరి ఆధ్వర్యంలో ఈరోజు రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై పాత్రికేయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల 107 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందులో 17 వేల 141 మంది పట్టభద్రులు, 1966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 149 పోస్టల్ బ్యాలెట్ లు వచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎన్నికల సామాగ్రిని ఈనెల 26వ తేదీన ఎన్నికల అధికారులకు అప్పగిస్తామన్నారు. రేపటి నుంచి 26వ తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. అనంతరం పౌరసరఫరాల శాఖ పై కలెక్టర్ మట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేకంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై యాప్ ను తయారు చేసినట్లు తెలిపారు. సమయానికి సీఎంఆర్ బియ్యాన్ని అందివ్వని 8 మంది రైస్ మిల్లర్లను గుర్తించి, రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పరిహారం చెల్లించని మిల్లర్ల నుంచి దాదాపు 30 ఎకరాల భూమిని, ఇతర ఆస్తులపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించి బ్లాక్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో బియ్యం అక్రమ రవాణా జరగకుండా అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలుపరుస్తున్న బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 20వేల మంది విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య కార్డులను రూపొందించినట్లు తెలిపారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతంలో కీలక పాత్ర పోషించిన పౌర సంబంధాల అధికారిని, ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈడిఎం నదీం, పలువురు తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తా..

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే
- రిజర్వాయర్ వద్దే స్థానిక రైతులతో ముఖాముఖీ

స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : దేవాదుల రిజర్వాయర్ ద్వారా రైతులు పండించే ప్రతీ ఎకరానికి 100శాతం సాగు నీరు అందించే బాధ్యత తనదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు రైతులకు హామీ ఇచ్చారు. చిల్పూర్ మండలం ఫతేపూర్, గార్లగడ్డ, కృష్ణాజి గూడెం గ్రామాల పరిధిలోని పంట పొలాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పొలాల వద్దకు వెళ్లి పంట ఏవిధంగా ఉంది,సాగు నీరు అందుతుందా అనే విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మల్లన్నగండి రిజర్వాయ ర్ వద్దకు వెళ్లి రిజర్వాయర్ లోని నీటి పంపింగ్ ను పరిశీలించారు. నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి వచ్చే 15రోజులు రిజర్వాయర్ లోకి నీటి పంపింగ్ కొనసాగాలని ఆదేశించారు. రిజర్వాయర్ వద్దే స్థానికరైతులతో ముఖాముఖీ నిర్వహించగాసాగు నీటి సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మల్ల న్న గండి ఎడమ కాలువ నిర్మాణానికి సర్వే పూర్తిఅయి భూ సేకరణ కూడా జరిగిందని త్వరలోనే ఎడమ కాలువ నిర్మాణం పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తామ ని వెల్లడించారు. వారం రోజులలో నీటి పారుదల శాఖ అధికారులు, ఆర్డివో, ఇతర అధికారులతో ఇక్కడే సమీక్షా నిర్వహిస్తానని అన్నారు. సాగునీరు విషయం లో అధికారులతో సంబంధం లేదని ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత తనదని తెలిపారు. సాంకేతిక సమస్యల వల్ల నెలరోజులు మోటార్లునడవక పోవడం వల్ల రిజర్వాయార్లలో నీటి నిలువలు పడిపోయాయని మళ్ళీ వారం రోజుల నుండి మోటార్లు నడుస్తున్నాయని వివరించారు. ఏదీ ఏమైనా రైతుల పంటలకు నష్టం కలగకుండా నీటిని అందిస్తానని అది తన బాధ్యత అని హామీ ఇచ్చారు. రానున్న 45 రోజులు ఎట్టిపరిస్థి తుల్లో నీటి పంపింగ్ ఆగడానికి విలులేదని నీటి పారు దల శాఖ అధికారులను ఆదేశించారు.ఏదైనా సమస్య ఉంటే వెంటనే తనదృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే బోడబండ తండాకు 6నెలల్లో సాగు నీరు అందిస్తానని తండా రైతులకు హామీ

ఇచ్చారు. వచ్చే వర్షాకాలంలోపు పైపులైన్ సామర్థ్యం పెంచి చెరువు నింపి రెండుపంటలకు సాగు నీరు అందే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు. ఎమ్మెల్యే కడియం స్వయంగా వచ్చి తమ సమస్యలు తెలుసుకొని పంట పొలాలకు సాగు నీరు అందించడంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,నాయకులు రాపోలు మధుసూదన్ రెడ్డి, మామి డాల లింగారెడ్డి,బొమ్మిశెట్టి బాలరాజు, చిర్ర నాగరాజు తదిత రులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

మల్హార్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని తాడిచెర్ల, కొయ్యూరు సెక్షన్ అధికారి లక్ష్మన్ హెచ్చరించారు. శనివారం మండలంలోని శాత్రాజ్ పల్లి బీట్ పరిధిలో కొందరు వన్యప్రాణుల వేటగాల్లు వన్యమృగాలకు ఉచ్చులు బిగిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు సెక్షన్ అధికారి లక్ష్మన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. అటవీ శాఖ అధికారుల రాకను పసిగట్టి వేటగాల్లు పారిపోగ సంఘటన స్థలంలో వన్యప్రాణులకు బిగించే ఉచ్చులతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు మహేందర్, శ్రీకాంత్, నరేష్ పాల్గొన్నారు.

నవజాత శిశువును కాపాడిన 108

- ఉమ్మనీరు మింగిన కడుపులో బిడ్డ...
- సుఖ ప్రసవం చేసిన అంబులెన్స్ టెక్నిషియన్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : ములుగు జిల్లా మారుమూల ప్రాంతం వెంకటాపురం మండల కేంద్రంలోని రాచపల్లి గ్రామానికి చెందిన ఎగ్గం సునీత 26 సంవత్సరాల గర్భిణీ స్త్రీకి మూడవ కానుపు పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అంబులెన్స్ సిబ్బంది వెంకటాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి తీసుకొచ్చారు, అక్కడ పరీక్షించిన వైద్యులు కడుపులో బిడ్డ ఆరోగ్యం సరిగా లేదని ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి రిఫర్ చేశారు. అక్కడ స్త్రీ ప్రసూతి ప్రత్యేక నిపునురాల సమక్షంలో ప్రాథమిక పరీక్షలు చెయ్యగా కడుపులో బిడ్డ ఉమ్మనీరు మింగిందని ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది పడుతుందని ములుగు జిల్లా ఆసుపత్రికి రిఫర్ చెయ్యగా 108 అంబులెన్స్ లో తీసుకెళ్తున్న క్రమంలో టెక్నిషియన్ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో గోవిందారావుపేట మండల కేంద్రం చివర్లో పురిటినొప్పులు అధికం అవడాన్ని,రక్త స్రావం అవుతున్న పరిస్థితిని గమనించిన టెక్నిషియన్ శివలింగంప్రసాద్ తక్షణమే తేరుకొని ఎంతో చాక చక్యంగా మెడకు బొడ్డు చుట్టుకొని ఉన్న శిశువును ఎంతో జాగ్రత్తగా సుఖ ప్రసవం చెయ్యగా తెల్లవారుజామున 3 గంటల 10 నిమిషాలకు పండంటి ఆడ నవజాత శిశువు జన్మించింది. వెంటనే ఆ నవజాత శిశువుకి ప్రాథమిక పరీక్ష సక్సస్ చేసి ఊపిరి పోశారు. అనంతరం తల్లికి బిడ్డకు కావాల్సిన వైద్యం అందిస్తూ మెరుగైన వైద్య సేవలకై ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాణాపాయం నుండి సుఖ ప్రసవం చేసి పసి పాప ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది ని, అంబులెన్స్ సంస్థకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి, శివలింగంప్రసాద్, పైలట్ దశరథ్, గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు, స్థానిక ఆశ వర్కర్ ఉన్నారు.

పోలీసులకు సవాల్‌గా మారిన మర్డర్ కేసు

- ముమ్మరంగా సాగుతున్న దర్యాప్తు
- ఇప్పటికే అదుపులో ఎనిమిది మంది అనుమానితులు
- కాల్ డేటా ఆధారంగా కూపీ లాగుతున్న పోలీసులు
- తెరపైకి మాజీ ఎమ్మెల్యే అనుచరుడి పేరు

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి మర్డర్ కేసు పోలీసులకు సవాల్ గా మారింది. భూ కబ్జాలను అడ్డుకుంటున్నాడని, భూ తగాదాల్లో తలదూరుస్తున్నాడని కొంతమంది పక్కా ప్లాన్‌తో హత్య చేయించినట్లుగా ప్రచారం కొనసాగుతున్నాయి.. ఈ నేపథ్యంలో హత్య కేసును ఛేదించేందుకు రంగంలోకి దిగిన పోలీసులు సవాల్ గా తీసుకుని ముందుకుసాగుతున్నారు.. కాల్ డేటా ఆధారంగా కూపీ లాగుతూ దర్యాప్తు చేపడుతున్నారు..

– భూ వివాదమే హత్యకు దారితీసిందా..?

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ముందుగల కోట్లాది రూపాయల విలువచేసే 319 సర్వేనెంబర్ లో గల భూమికోసం గత కొద్ది రోజులుగా ఘర్షణలు జరిగాయి. ఈ భూ వివాదమే హత్యకు దారితీసిందా.. అనే అనుమానాలు జిల్లా కేంద్రంలో వ్యక్తం అవుతున్నాయి. ఈ హత్య వెనుక ఓ కుటుంబం ఉందని భావిస్తున్న పోలీసులు ఆ కోణంలోనే దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే ఆ కుటుంబానికి చెందిన ఐదుగురిని అదుపులోకి కూడా తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనితో పాటు హత్య కేసులో అనుమానితులుగా ఉన్న వారి కాల్ డేటా ఆధారంగా పోలీసులు మరింత కూపీ లాగుతున్నట్లు సమాచారం. ఈ భూవివాదంతో పరస్పరం ఘర్షణ పడడం, కొట్టుకోవడం, కేసులు పెట్టుకున్న సంఘటనలు జరిగాయి. అయితే ఈ భూవివాదం కారణంగానే కక్ష గట్టి హత్య చేసినట్లుగా తెలుస్తోంది.

హత్యపై కూపీ లాగుతున్న పోలీసులు..

రాజలింగమూర్తి హత్యపై పోలీసులు కూపీ లాగుతున్నారు. ఈ కేసులో ఇప్పటికే కొంత పురోగతి సాధించినప్పటికీ, ఈ హత్యకు గల కారణాలు ఏంటి, హంతకులకు రాజకీయ నేతలతో ఉన్న సంబంధాలు ఏంటి, కాల్ డేటా..? ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు. నిందితులు వెల్లడిస్తున్న వివరాలకు, వాస్తవ పరిస్థితులను పోల్చి చూస్తున్నారు. ఈ కేసులో అనుమానితులుగా ఉన్న ఐదుగురితో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 8మంది పోలీసుల అదుపులో ఉండగా, మరికొంతమందిని అదుపులోకి తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

తెరపైకి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడి పేరు..

భూపాలపల్లి రెడ్డికాలనీకి చెందిన నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసులో ఓ బిఆర్ఎస్ ముఖ్య నేత పేరు తెరపైకి వస్తుంది. పోలీసులు చేపట్టిన దర్యాప్తులో భాగంగా కాల్ డేటా ఆధారంగా వివరాలు సేకరిస్తుండగా, అందులో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అనుచరుడు అయిన మున్సిపల్ మాజీ

వైస్ చైర్మన్ కొత్త హరిబాబు ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల విచారణలో ఆయన పేరు కూడా తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అనేక కోణాల్లో విచారణ చేపట్టిన పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగానే హత్య జరిగిన తెల్లవారి ఇద్దరు నిందితులు లొంగిపోగా, బీఆర్ఎస్ నేత సహా మరో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఇందులో బీఆర్ఎస్ ముఖ్య నేత పేరు కూడా ఉండడంతో మాజీ ఎమ్మెల్యే హస్తం కూడా ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ హత్య కేసులో ఇంకా ఎవరి ప్రమేయం ఉంది, అనే కోణంలో పోలీసులు ఇంకా పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే పూర్తి వివరాలు సేకరించి, నేడో, రేపో మీడియా ముందు కేసు వివరాలు వెల్లడించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
23 ఫిబ్రవరి 2025

మంచినూనె కొరతను అధిగమించాలి

ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి పామాయిల్ సాగును పెంచాలి

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : దేశంలో ఉన్న మంచి నూనె కొరతను అధిగమించి ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్తాయికి ఎదిగేందుకు అత్యధికంగా పామాయిల్ సాగుని పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి దేవరకద్ర నియోజకవర్గంలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో ప్రీయునిక్ సంస్థ ద్వారా నిర్మించనున్న పాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పామాయిల్ రైతులతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు వంట నూనె ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర దేశం నుండి దిగుమతి చేసుకుంటున్నామని తద్వారా మన ఫారెన్ నిల్వలు ఇతర దేశాలకు చెల్లించడం జరుగుతుందన్నారు. దేశంలో వంట నూనె లోటు భర్తీ చేయాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ పెట్టుబడి తో అత్యధిక లాభం పొందే పంట పామాయిల్ పంట మాత్రమే అని అన్నారు.పామాయిల్ సాగుకు ప్రభుత్వం ద్వారా ఎకరాకు 51 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు. మొక్కల పంపిణితో మొదలుకొని డ్రిప్, 4 సంవత్సరాల వరకు అంతర్ పంట సబ్సిడీ కింది ఎకరాకు 4200 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ కంపెనీ వారు రైతులతో ఒప్పందం చేసుకుని పంట చేతికి వచ్చాక నేరుగా కంపెనీ వారే కొనుగోలు చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం పామాయిల్ గెలలు మార్కెట్ లో టన్నుకు 20,487 రూపాయల ధర పలుకుతుందనీ త్వరలోనే 25 వేలకు చేరుకుంటుందని తెలియజేశారు. ఇప్పుడు భూమి పూజ చేస్తున్న పామాయిల్ కంపెనీ. ఆగష్టు 15 నాటికి ప్రారంభోత్సవం చేస్తామని అదేవిధంగా బీచ్ పల్లి వద్ద ఉన్న వేరు సెనగ ఆయిల్ కంపెనీని మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీగా ఇదే సంవత్సరంలో ప్రారంభించుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పామాయిల్ కంపెనీ ఎట్టకేలకు ఈరోజు భూమి పూజ చేసుకోవడం జరిగిందని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రీయునిక్ సంస్థను కోరారు. జిల్లాలో ఇది వరకే సాగు చేసిన పంటకు గెలలు కోతకు వస్తున్నాయని, వాటిని కోసిన 24 గంటల్లో అయిల్ గా మార్చాల్సి ఉంటుందని లేనియెడల అది పనికిరాకుండా పోతుందన్నారు. భారత దేశం వంటనూనెలు, పప్పు దినుసుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వేరుశెనగ హెక్టారులో తీసిన వేరుశెనగ నుండి వంట నూనె 0.4 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అయితే పామాయిల్ గెల నుంచి హెక్టారుకు 4 మెట్రిక్ టన్నుల వంట నూనె ఉత్పత్తి అవుతుందన్నారు. పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు 1.5 లక్షల ఆదాయం వస్తుందని తెలియజేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అని, బడుగు బలహీన వర్గాలు, రైతుల సమస్యలు తన సమస్యలు గా భావించి పరిష్కరిస్తున్నారని అన్నారు. ఇంటింటి సర్వే, కులగణన విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సంకిరెడ్డి పల్లిలో పామాయిల్ కంపెనీ ఏర్పాటు వల్ల పర్యావరణ హానికర వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. సహకార సంఘాల అధ్యక్షులు పదవీకాలం మరో 6 నెలలు పొడిగించినందున ధన్యవాదాలు తెలిపారు. భుత్పూర్ అడ్డాకుల మధ్య మరో మార్కెట్ యార్డు మంజూరు చేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 1680 మంది రైతులు 5500 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారని, త్వరలో 10 వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యానవన శాఖలో సిబ్బంది కొరత ఉందని వాటిని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన వన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం మాట్లాడారు.

అంతకు ముందు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఉప వైద్య కేంద్ర భవనం, మోజర్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 8.38 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వ్యవసాయ గోదాముల సముదాయానికి శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా పెబ్బరులో రూ. 5.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మరో వ్యవసాయ గోదాము 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగినది, రూ. 44 లక్షల వ్యయంతో వ్యవసాయ కార్యాలయ అదనపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం గోపాల్ పేట మండలం బుద్దారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామిని దర్శనం చేసుకున్నారు. అక్కడే గోపాల్ పేట మండలం పోల్కేపాడ్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డు, ఘనపూర్ మార్కెట్ యార్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అదనపు కలక్టర్ రెవెన్యూ జి . వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం , వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, పి. ఏ.సి.ఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సొరంగ ప్రమాదంపై ఆరా

● సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు

అచ్చంపేట ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : దోమలపెంట సమీపంలో సొరంగం వద్ద జరిగిన మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఫారెస్టు గెస్ట్ హౌజ్‌లో సమీక్ష నిర్వహించారు. నీటిపారుదల శాఖా సలహాదారు ఆదిత్య దాస్ నాథ్, ఐజి సత్యనారాయణ, అగ్నిమాపక డిజిజి వి నారాయణ రావు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్ ఎల్ బి సి పనులు నిర్వహిస్తున్న ఏజెన్సీ ప్రతినిధులు జరిగిన సంఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రుల వివరాలు, వారి ఆరోగ్య పరిస్థితిపై మంత్రులు ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలంటూ అధికారులకు ఆదేశించారు. సొరంగం లోపల చిక్కుకున్నారని భావిస్తున్న వారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు అధికారులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఆక్సిజన్ ను అందుబాటులో ఉంచారు. అగ్నిమాపక సిబ్బంది, రిస్క్యూ టీం లు ఇప్పటికే రంగంలోకి దిగాయి. సంఘటనా స్థలిలో ఉంటూ ఎప్పటికప్పుడు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,జూపల్లి కృష్ణారావు. ఉదయం 8:30 నుండి ఇప్పటివరకు ఆచూకీ లభించని ఎనిమిది మంది గుర్బిత్ సింగ్, సన్నిత్ సింగ్, శ్రీనివాస్ మనోజ్ రుబ్బెన,జగితక్సస్, సందీప్, సంతోష్, జట్కా హీరాన్ ఉదయం నుండి ఇప్పటి వరకు గాలిస్తున్న వీరి ఆచూకీ లభించలేదు.

బీఓటీ సభ్యుల గైర్హాజరు మతలబేమీ?

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి): రాంచీలో శుక్రవారం జరిగిన మూడు ముఖ్యమైన సీఎంపీఎఫ్ సమావేశాలకు బిఎమ్ఎస్‌కు చెందిన ఇద్దరు బిఓటి సభ్యులు కె.లక్ష్మా రెడ్డి, ఆశిష్ మూర్తి గైర్హాజరయ్యారు. మతలబు ఏమిటని సర్వత్రా చర్చ జరుగుతోంది. వారి గైర్హాజరుపై వారే సమాధానం చెప్పాలి! సమాచారం ప్రకారం, సీఎంపిఎఫ్ డ్రాఫ్ట్ కమిటీ తన డ్రాఫ్ట్‌ను బిఓటి సభ్యులకు అందజేస్తుంది. వారి అభిప్రాయాలను ముసాయిదాలో పొందుపరుస్తుంది. రెండో సమావేశం సీఎంపిఎఫ్‌లో ఆన్‌లైన్ సేవలను అందించే సంస్థ అయిన సి-డెక్ ప్రతినిధులతో జరుగుతుంది. ఈ సమావేశంలో బిఓటి సభ్యులు, సీఎంపిఎఫ్‌అధికారులు ఆన్‌లైన్‌లో సంభవించే సమస్యల గురించి సి-డెక్ ప్రతినిధు లకు తెలియజేస్తారు. మూడవ సమావేశం సీఎంపిఎఫ్ ఆర్గనైజేషన్ కమిషనర్‌తో బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సభ్యుల సమావేశం, ఇది ప్రతి రెండు నెలలకు ఒకసారి జరుగుతుంది. దీనిలో కార్మికుల సమస్యలను చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. రెడ్డి గతంలో కూడా బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సమావేశాలకు గైర్హాజరయ్యారు. నేటి సమావేశానికి ఆయన గైర్హాజరు కావడంపై చాలా చర్చ జరుగుతోంది. ఆయన తల పండిన సీనియర్ నాయకుడు, అయితే ఇటీవల అయన మాటలకు, చర్యలకు మధ్య తేడా ఉందని కొందరు అంటున్నారు. ఆయన సీఎంపీఎఫ్ పై నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతారు కానీ తగిన వేదికపై మాట్లాడాల్సిన వంతు వచ్చినప్పుడు, ఆయన గైర్హాజరవుతారు. ఆల్ ఇండియా మైన్ వర్కర్స్ యూనియన్ నాయకుడు (పేరు వెల్లడించకూడదనే షరతుతో) మాట్లాడుతూ రెడ్డి నంబర్ వన్ స్థానంలో కూర్చోవాలని పట్టుబట్టకూడదు. కార్మికుల ప్రయోజ నాలే ఆయనకు ముఖ్యమా లేక అధ్యక్ష పదవి ముఖ్యమా? అని అన్నారు. అదేవిధంగా, పెన్షన్ స్థిర త్వం కోసం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి ఆయన హాజరు కాలేదు. ఈ నిర్ణయం కారణంగా, కార్మికుల దృష్టిలో భారతీయ మజ్దూర్ సంఘ్ యొక్క ఇమేజ్ కార్మిక వ్యతిరేకిగా మారింది. మరో నాయకుడు మాట్లాడుతూ, రెడ్డి, మూర్తి సమావేశానికి హాజరు కాకపోతే వారు బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సభ్యులు ఎందుకు అని అడుగుతున్నారు? వారిద్దరూ వారి స్థానంలో మరొకరిని నామినేట్ చేయాలి. ఏదేమైనా మూర్తి అసోసియేషన్ జాయింట్ జనరల్ సెక్రటరీ, వెస్ట్రన్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్ స్టీరింగ్ కమిటీ, బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ సభ్యుడు, మూర్తి మొత్తం సంస్థలో ఏకైక సమర్థుడైన వ్యక్తి, మిగతా వారందరూ పనికిరానివారా?? అనే ప్రశ్న తలెత్తుంది.

యూట్యూబ్ ఛానల్ ముసుగులో వ్యభిచారం

విజయవాడ, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : విజయవాడలో యూట్యూబ్ ఛానల్ ముసుగులో స్పా సెంటర్ నిర్వహిస్తున్న బిల్డింగ్‌పై మాచవరం పోలీసులు దాడి చేశారు. వెటర్నరీ కాలనీ సర్వీస్ రోడ్డులో స్టూడియో 9 (స్పా) సెంటర్‌పై సహచర సిబ్బందితో కలిసి మాచవరం సీఐ ప్రకాష్ దాడులు చేశారు. ఏపీ 23 యూట్యూబ్ ఛానల్ న్యూస్ బిల్డింగ్ నందు స్పా సెంటర్ నడుపుతున్నారని సమాచారం అందడంతో పోలీసులు రైడ్ చేశారు. 10 మంది మహిళలు, 13 మంది విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన మహిళలంతా ఇతర రాష్ట్రాలకు చెందినవారుగా గుర్తించారు. చలసాని ప్రసన్న భార్గవ్.. యూట్యూబ్ ఛానల్‌ను అడ్డం పెట్టుకుని స్పా సెంటర్‌ను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం భార్గవ్ పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడి కోసం గాలిస్తున్నారు.

కవలల ఊపిరి తీసిన కల్తీ పాలు

● పాలు పట్టిన కొద్ది సేపటికే పాప, బాబు మృతి..

● గణపురం మండలంలో విషాద ఘటన..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): కల్తీ పాలు కవలల ఊపిరి తీశాయి.. పాలు పట్టిన కొద్ది సేపటికే పాప, బాబు మృతి చెందారు.. ఈ విషాద ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో చోటుచేసుకుంది.. కుటుంబసభ్యుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గొల్లపల్లి కి చెందిన మర్రి అశోక్, లాస్య దంపతులకు నాలుగు నెలల క్రితం రెండో సంతానంలో కవలు (పాప, బాబు) జన్మనించారు. లాస్య తన అమ్మనాన్నల ఊరైన నగరంపల్లికి వెళ్లింది. పాలు పిల్లలకు సరిగా అందకపోవడంతో భర్తకు విషయం చెప్పగా, గణపురం మండల కేంద్రంలోని ఓ మెడికల్ షాపులో పాల పౌడర్ డబ్బా తీసుకొచ్చాడు. దీంతో శనివారం ఉదయం 8 గంటలకు ఒకసారి, 10 గంటలకు మరోసారి తాగించి పిల్లలను పడుకోబెట్టింది. అయితే 12 గంటల సమయంలో పిల్లల్లో కదిలికపోవడంతో అనుమానం వచ్చి దగ్గరకు వెళ్లి చూడగా, ముక్కుల్లోంచి పాలు కారుతూ కనిపించాయి. దీంతో హుటాహుటినా స్థానిక ఆర్ఎంపీ వద్దకు వెళ్లగా, పరిస్థితి విషమంగా ఉందని, ఆస్పత్రికి వెళ్లాలని సూచించగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతి చెందిన కవల పిల్లల తల్లిదండ్రుల కన్నీరు మున్నీరుగా విలపించసాగారు. పౌడర్ పాలు తాగడం వల్లే పిల్లలు మృతి చెందినట్లు తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తమ పిల్లలు కనుల ముందే విగతజీవులగా మారడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు దర్యాప్తు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విచ్చలవిడిగా పాల ప్యాకెట్ల వ్యాపారం..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కల్తీ పాల విక్రయాల హవా కొనసాగుతోంది. గత కొంతకాలంగా మెడికల్ షాపులతోపాటు కిరాణాలు, వివిధ డబ్బా దుకాణాల్లో పాల డబ్బాలు, ప్యాకెట్లు విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. రకరకాల పాల ప్యాకెట్లు మార్కెట్లోకి విచ్చలవిడిగా రావడంతో వినియోగదారులు ఏ పాలు తీసుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. హనుమకొండ, వరంగల్ పట్టణాల నుండి వివిధ రకాల పాల ప్యాకెట్లు నిత్యం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు సరఫరా చేస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో విచ్చలవిడిగా పాల ప్యాకెట్ల వ్యాపారం కొనసాగుతోంది. దీనిపై సంబంధిత అధికారుల నిఘా కొరవడంతో జిల్లాలో పాల ప్యాకెట్ల వ్యాపారం విచ్చలవిడిగా నడుస్తుంది. కల్తీ పాల కారణంగా అనేకమంది అనారోగ్యం బారిన పడుతున్నారు. తాజాగా గణపురం మండలంలో ముక్కుపచ్చలారని పసి కవల పిల్లలు మృతి చెందారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కల్తీ పాల ప్యాకెట్లను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాలోని ప్రజలు కోరుతున్నారు.

యాదగిరి శేఖర్‌రావుకు తృటిలో తప్పిన పెనుప్రమాదం

● పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి గాయాలు...

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న యాదగిరి శేఖర్ రావు తృటిలో ప్రమాదాన్ని తప్పించుకున్నారు. నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమం ముగించుకుని కరీంనగర్‌కు వెళ్లే మార్గంలో కోరుట్ల వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఆయన కాలుకు తీవ్ర గాయమైంది. అయితే, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. మద్దతుదారులు, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ఎన్ని సమస్యలు ఎదురైనా ప్రజాసేవపై తనకున్న నిబద్ధతను కొనసాగిస్తానని, మీ అందరి ఆశీస్సులు నా పై బలంగా ఉండడం వలన నాకు ఏమి కాలేదు అని యాదగిరి శేఖర్ రావు తెలిపారు.

మారని ఎయిర్ ఇండియా తీరు

● విరిగిన సీట్లో గంటన్నర ప్రయాణించా

● కేంద్రమంత్రి చౌహాన్ అసహనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి22 (జనంసాక్షి) : ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తీరుపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మండిపడ్డారు. టాటాల చేతికి వచ్చినా పనితీరులో మార్పు రాలేదని అన్నారు. ఇంత అద్వానంగా ఉంటుందని ఊహించలేక పోతున్నానని అన్నారు. ఇటీవల భోపాల్ నుంచి దిల్లీకి ప్రయాణించిన సందర్భం లో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని.. కానీ అది తన అపోహేనని అర్థమయ్యిందని మంత్రి అసహనం వ్యక్తంచేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా.. ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించిందని..ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని కేంద్రమంత్రి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టంలేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నర పాటు కూర్చొని ప్రయాణించానని తెలిపారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ స్పందిస్తూ.. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. 1932లో టాటా గ్రూప్ టాటా ఎయిర్ సర్వీసెస్ పేరుతో ఎయిర్ ఇండియాను స్థాపించగా.. స్వాతంత్యం వచ్చాక 1953లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థను జాతీయం చేశారు. సుమారు 69 ఏళ్ల తర్వాత 2022లో ప్రభుత్వం విమానయాన సంస్థ ఎయిరిండియాను టాటా గ్రూప్‌నకు అధికారికంగా అప్పగించింది.

గ్రేటర్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు

● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : గ్రేటర్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం సాయంత్రం బంజారాహిల్స్ రోడ్డు నంబర్12 వార్డు నంబర్ 93లో గల మజీద్ ఖైప్ నుండి మదీనా హోటల్ వరకు రూ. 25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించడం జరుగుతుందన్నారు. అందుకు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో మౌలిక సదుపాల కల్పన కోసం ప్రతి జోన్ కు రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో సిసి రోడ్లు, డ్రెయినేజీ, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణాలకు, క్రీడా మైదానాలలో వసతులు కల్పనతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. ప్రాధాన్యత పనులను చేపట్టేందుకు అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు వివరించారు. ఈ నిధులు పనులు పూర్తయిన తర్వాత మరో రూ.25 కోట్లు ప్రతి జోన్ కు కేటాయింపు చేసేందుకు కమిషనర్ తో నిర్ణయం తీసుకున్నట్లు మేయర్ పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిహెచ్ఎంసి అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గార్లకు మేయర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసి ప్రశాంతి, ఈఈ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370